అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మంగళవారం 19-12-2023

సంపుటి : 9 | సంచిక : 348 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50



28 నుంచి గ్రామసభలు

రేషన్ కార్డులు, పింఛన్లు, ఇండ్ల లబ్దిదారుల ఎంపిక

- తెలంగాణ నుంచి సోనియాగాంధీ పోటీ చేయాలి
- కాంగ్రెస్‌ను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు
- పార్టీ విజయానికి కృషి చేసిన, కార్యకర్తలు, నాయకులు, అగ్రనేతలకు ధన్యవాదాలు : టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో తీర్మానం
- అసెంబ్లీ సమావేశాలు, లోక్‌సభ ఎన్నికలపై చర్చ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఈ నెల 28 నుంచి గ్రామసభలు నిర్వహించనున్నారు. రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇండ్ల కోసం లబ్దిదారులను ఆయా సభల ద్వారానే ఎంపిక చేయనున్నారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో ఏఐసీసీ ఇంచార్జ్ మానిక్ రావ్ ఠాక్రే అధ్యక్షతన నిర్వహించిన టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ)సమావేశంలో తీర్మానించారు. సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కమిటీ కన్వీనర్ షబ్బీర్ అలీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చేందుకు సంపూర్ణ మద్దతు పలికిన ప్రజలకు కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. పార్టీ విజయానికి కృషి చేసిన కార్యకర్తలు, నాయకులకు, ప్రచారంలో పాల్గొన్న ఏఐసీసీ అగ్రనాయకులకు సమావేశం ధన్యవాదాలు తెలిపింది. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలనీ, రాబోయే పార్లమెంటు ఎన్నికల్లోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని మానిక్ రావు ఠాక్రే సూచించారు.

అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో షబ్బీర్ అలీ వివరాలను వెల్లడించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి సోనియాగాంధీ పోటీ చేయాలని కోరుతూ పీఏసీ సమావేశం ఏకగ్రీవంగా

...13లో

కాంగ్రెస్ ఇన్‌చార్జీలు వీరే

వచ్చే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ అధిష్టానం వేగంగా పావులు కదుపుతోంది. అందులో భాగంగానే తెలంగాణలోని 17 లోక్‌సభ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జిలను ఆ పార్టీ నియమించింది. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించిన వారికి ఈ బాధ్యతలు అప్పగించింది. ఇన్‌ఛార్జిలుగా నియమితులైన వారిలో ముఖ్యమంత్రితోపాటు దాదాపు అందరూ మంత్రులే ఉన్నారు.

చేవెళ్ల, మహబూబ్‌నగర్ - రేవంత్ రెడ్డి	ఆదిలాబాద్ - సీతక్క
సికింద్రాబాద్, హైదరాబాద్ - భట్టి	పెద్దపల్లి - దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
నాగర్‌కర్నూల్ - జూపల్లి కృష్ణారావు	కరీంనగర్ - పొన్నం ప్రభాకర్
నల్లగొండ - ఉత్తమ్ కుమార్ రెడ్డి	నిజామాబాద్ - జీవన్ రెడ్డి
భువనగిరి - కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి	జహీరాబాద్ - పి.సుదర్శన్‌రెడ్డి
వరంగల్ - కొండా సురేఖ	మెదక్ - దామోదర రాజనర్సింహ
మహబూబాబాద్, ఖమ్మం - పొంగులేటి	మల్కాజిగిరి - తుమ్మల నాగేశ్వరరావు

78 మంది ఎంపీల సస్పెన్షన్

పార్లమెంట్ చరిత్రలోనే తొలిసారి

- రాజ్యసభలో 45 మంది
- లోక్‌సభలో 33 మంది
- ప్రతిపక్షాల ఆందోళనల మధ్యే మూడు బిల్లుల ఆమోదం





పార్లమెంట్ ప్రవేశ ద్వారం వద్ద ఆందోళన చేస్తున్న ఎంపీలు...


నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్‌లో గతవారం చోటుచేసుకున్న భద్రతా వైఫల్య ఘటనపై ఉభయసభలు దద్దరిల్లుతున్నాయి. ఈ వైఫల్యంపై చర్చ జరపాలనీ, ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేసినందుకు ఉభయ సభల్లో 78 మంది ఎంపీలను సస్పెండ్ చేశారు. పార్లమెంట్ చరిత్రలో ఇంత మందిని సస్పెండ్ చేయటం ఇదే తొలిసారి. ఈ శీతాకాల సమావేశాలు ముగిసే వరకూ వీరిని సస్పెండ్ చేస్తున్నట్టు లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్‌ఖర్ ప్రకటించారు. గత వారం 14 మందిని సస్పెండ్ చేయగా, సోమవారం 78 మందిపై వేటు వేశారు. దీంతో ఇప్పటివరకు మొత్తం 92 మందిపై వేటు పడింది.

ప్రతిపక్షాల ఆందోళనతో సోమవారం సభా కార్యకలాపాలు స్తంభించాయి. సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించారని పేర్కొంటూ

...13లో

పార్లమెంట్, ప్రజాస్వామ్యంపై దాడి : ఖర్గే



రాజ్యసభలో రాజ్యసభ సభ్యుడు మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ 'మొదట, చొరబాటుదారులు పార్లమెంటుపై దాడి చేశారు. ఇప్పుడు మోడీ ప్రభుత్వం పార్లమెంట్, ప్రజాస్వామ్యంపై దాడి చేసింది. మూకుమ్మడిగా ఎంపీలను సస్పెండ్ చేయడం ద్వారా నిరంకుశ మోడీ ప్రభుత్వం అన్ని ప్రజాస్వామ్య నిబంధనలను చెత్తబుట్టలో పడవేస్తోంది' అని విమర్శించారు. పార్లమెంట్ భద్రతలో క్షమించరాని ఉల్లంఘనపై కేంద్ర హోంమంత్రి పార్లమెంటు ఉభయ సభల్లో ప్రకటన చేయాలి. దీనిపై సవివరమైన చర్చ జరగాలి. ప్రధాని మోడీ వార్తాపత్రికలకు ఇంటర్వ్యూ ఇవ్వవచ్చు. హోంమంత్రి టీవీ ఛానెళ్లకు ఇంటర్వ్యూలు ఇవ్వొచ్చు. కానీ, భారత ప్రజలకు ప్రాతినిధ్యం వహించే పార్లమెంటుకు మాత్రం సమాధానం చెప్పరు. 'ప్రతిపక్షాలు లేని పార్లమెంటుతో, మోడీ ప్రభుత్వం ఇప్పుడు పెండింగ్‌లో ఉన్న ముఖ్యమైన చట్టాలను బుల్డోజ్ చేయగలదు. అసమ్మతిని ఎలాంటి చర్చ లేకుండానే అణిచివేయగలదు' అని విమర్శించారు.

ప్రజాస్వామ్యానికి మంచి సంకేతం కాదు : హర్‌సిమ్రత్ కౌర్ బాదల్



ఎంపీల సస్పెన్షన్ ప్రజాస్వామ్యానికి మంచి సంకేతం కాదని ఎస్ఏడీ ఎంపీ హర్‌సిమ్రత్ కౌర్ బాదల్ అన్నారు. 'ఇది పెద్ద భద్రతా లోపం, ఇంటెలిజెన్స్ వైఫల్యం.. ఇది ఎలా జరిగిందో ప్రజలు తెలుసుకోవాలనుకుంటున్నారు. దేశ ప్రజలు చూస్తున్నారు. ప్రశ్నలు అడిగిన వారిని సస్పెండ్ చేశారు. ఇది ప్రజాస్వామ్యానికి మంచి సంకేతం కాదు' అని ఆమె అన్నారు.

మోడీని గద్దె దించడమే లక్ష్యం

ప్రతిపక్ష పార్టీలు కలిసే ఉంటాయి : లాలూ



- ఎన్డీయేను ఐక్యంగా ఎదుర్కొంటాం : నితీశ్
- నేడు ఢిల్లీలో 'ఇండియా' కూటమి నాలుగో సమావేశం
- హాజరుకానున్న లాలూ, నితీశ్

పాట్నా: ఢిల్లీలో ప్రతిపక్ష కూటమి 'ఇండియా' నాలుగో సమావేశం నేడు జరగనున్నది. ఈ సమావేశానికి ముందు అందరి దృష్టి బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఆర్జేడీ అధినేత, మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్‌పై ఉన్నది. ఈ ఇద్దరూ ఈ సమావేశానికి హాజరవుతున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికలలో బీజేపీని ఎదుర్కోవటానికి సీట్ల షేరింగ్, అజెండాను ఖరారు చేయటంలో వీరు నిర్ణయాత్మక పాత్ర పోషించనున్నారు.

కాగా, ఈ సమావేశంలో పాల్గొనటానికి వెళ్లే ముందు లాలూ ప్రసాద్

...13లో

విద్యుత్‌రంగ కార్పొరేటీకరణ వద్దు

ఆ నిబంధనలు తొలగించండి

- వినియోగదారుల హక్కులు పరిరక్షించండి
- మీ నిర్లక్ష్య ఆర్థిక భారాన్ని మేం ఎందుకు భరించాలి? : టీఎస్ఈఆర్సీ బహిరంగ విచారణలో విద్యుత్‌రంగ నిపుణులు



బహిరంగ విచారణ నిర్వహిస్తున్న టీఎస్ఈఆర్సీ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విద్యుత్‌రంగ కార్పొరేటీకరణ విధానాలను 2024-2029 మల్టీ ఇయర్ టారిఫ్ (ఎమ్‌వైటీ) ప్రతిపాదిత నిబంధనల నుంచి తొలగించాలని పలువురు విద్యుత్‌రంగ నిపుణులు డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు తీసుకొనే అనాలోచిత నిర్ణయాలు, విద్యుత్ సంస్థలు చేసే నిర్లక్ష్య పూరిత తప్పిదాలకు వినియోగదారులు ఎందుకు మూల్యం చెల్లించాలని ప్రశ్నించారు. తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీఎస్ఈఆర్సీ) ఆధ్వర్యంలో సోమవారంనాడిక్కడి కోర్టు హాల్‌లో చైర్మెన్ తన్నీరు శ్రీరంగారావు అధ్యక్షతన సభ్యులు ఎమ్‌డీ మనోహరరాజు (టెక్నికల్), బండారు కృష్ణయ్య (ఫైనాన్స్) నేతృత్వంలో ఎమ్‌వైటీపై బహిరంగ విచారణ జరిగింది. విద్యుత్‌రంగ నిపుణులు, సెంటర్ ఫర్ పవర్ స్టడీస్ కన్వీనర్ ఎమ్ వేణుగోపాలరావు మాట్లాడుతూ కార్పొరేటీకరణకు అనుగుణంగా ఉన్న నిబంధనల్ని తొలగించాలని డిమాండ్ చేశారు. ఎమ్‌వైటీ నిబంధనలు విద్యుత్ వినియోగదారుల హక్కుల్ని కాపాడేలా ఉండాలే తప్ప, వారిపై

...6లో

వ్యూహ ప్రతివ్యూహాలు

రేపటి అసెంబ్లీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ సన్నాహాలు

- లెక్కలతో పక్కాగా రండి.. గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదాం : అంతర్గత భేటీల్లో రేవంత్
- కాంగ్రెస్‌కు ధీటుగా సమాధానమిద్దాం : బీఆర్ఎస్
- అధ్యయనంలో మునిగిపోయిన కేటీఆర్, హరీశ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శనివారం నాటి శాసనసభ సమావేశం అనుభవంతో ప్రత్యర్థికి ఎంతమాత్రమూ అవకాశమివ్వకుండా, మరింత ధీటుగా ఎదుర్కోవాలని అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ భావిస్తున్నాయి. మొన్నటితో పోలిస్తే మరింత ఘాటుగా బదులిచ్చేందుకు ఆ రెండు పార్టీలూ సన్నద్ధమవుతున్నాయి. ఐఏఎస్, ఐపీఎస్ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థుల్లాగానే ఆ రెండు పార్టీల అగ్రనేతలు అధ్యయనాల్లో మునిగి తేలుతున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, సాగునీటి పారుదల, వ్యవసాయం తదితర కీలకాంశాలపై పట్టు సంపాదించేందుకు వీలుగా సీఎం రేవంత్ ఇప్పటికే ఆర్బీఐ మాజీ గవర్నర్

...13లో



హైదరాబాద్‌కు విచ్చేసిన రాష్ట్రపతి

- స్వాగతం పలికిన గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం, తదితరులు 13లో..
- 23 వరకు రాష్ట్రపతి నిలయంలోనే బస

ఇలా ఎలా చేశారు?

నాణ్యత లేదు..అంతా నాసిరకమే..

- ఎల్అండ్‌టీ ప్రతినిధులపై మంత్రి ఉత్తమ్ ఆగ్రహం
- మేడిగడ్డపై సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశం

తప్పు చేసి ఎవరూ తప్పించుకోలేరు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'అంత పెద్ద ప్రాజెక్టులో నాసిరకంగా, నాణ్యత లేకుండా పనులు ఎలా చేశారు' అంటూ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎల్అండ్‌టీ కంపెనీ ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ పనులకు సంబంధించిన అంశాలపై చర్చించేదుకు సోమవారం సచివాలయంలో ఆ కంపెనీ ప్రతినిధులతో మంత్రి సమావేశమయ్యారు. ఏదో ఒక లెటర్ అధికారికిచ్చి మా ప్రమేయం

...6లో

నూతన పారిశ్రామిక వాడలకు భూమిని గుర్తించండి

- ఓఆర్ఆర్, త్రిపుల్‌ఆర్‌కు మధ్య 500 నుంచి వెయ్యి ఎకరాలుండాలి
- బంజరు భూములతోపాటు సాగుకు యోగ్యం కానివై ఉండాలి
- గతంలో పరిశ్రమలకు కేటాయించిన భూముల వివరాలివ్వాలి
- అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

వివరాలు 6లో..

నేడు ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి

- త్వరలో మంత్రివర్గ విస్తరణ ..

వివరాలు 5లో



మేం కదలం

వేసుకున్న గుడిసెల స్థలాలకు పట్టాలివ్వాల్సిందే!

- పోయిన సర్కారు ఇయ్యలే.. కొత్త సర్కారైనా జాగాలియ్యాలే!
- ఇచ్చిన మాటను వెంటనే అమలు చేయాలని డిమాండ్
- జగిత్యాలకు తరలొచ్చిన వేలాది మంది పేదలు
- కలెక్టరేట్ నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ
- ఇల్లులేని ప్రతి ఒక్కరికీ 120గజాల స్థలం, రూ.15లక్షలు ఇవ్వాలి

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాల పోరుయాత్ర

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / జగిత్యాల టౌన్

'ఇండ్ల జాగలు, వాటికి పట్టాలిచ్చే వరకూ గుడిసెలు వేసుకున్న స్థలం నుంచి ఇంచు కూడా కదలం. ఇంకెన్నాళ్లు మమ్మల్ని మోసం చేస్తారు.. పోయిన సర్కారు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇయ్యలే. గుడిసెలు వేసుకున్న జాగలకూ పట్టాలియ్యలే. కొత్తగా వచ్చిన సర్కారైనా పట్టాలిచ్చి, మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లూ కట్టి ఇవ్వాలే..” అని పేదలు నినదించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇంటిస్థలాల కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన పోరుయాత్రకు సోమవారం వేలాదిగా ప్రజలు తరలొచ్చారు. ఎర్రజెండా చేతబూనిన పేదలు కలెక్టరేట్ నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకూ రెండు కిలోమీటర్ల పొడవునా భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్డీఓకు దరఖాస్తులతోపాటు వినతిపత్రం అందించారు.

జగిత్యాల జిల్లా కేంద్ర శివారులోని నర్సింగాపూర్‌లో 437/112/2 సర్వే నెంబర్‌లోని దాదాపు 250 ఎకరాల ప్రభుత్వ భూమిలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వేలాది మంది పేదలు గుడిసెలు వేసుకున్నారు. ఇప్పటికే కోరుట్ల పట్టణంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో సాగుతున్న భూపోరాట స్ఫూర్తిగా జగిత్యాలలోనూ పేదలు తరలివచ్చారు. ప్రతి పేద కుటుంబం నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ఆ మొత్తం దరఖాస్తులతో సోమవారం పెద్దఎత్తున ర్యాలీ, బహిరంగసభకు పిలుపునిచ్చారు. నిరుపేదలు వేలాదిగా జగిత్యాల జిల్లా కేంద్రానికి తరలివచ్చారు. కలెక్టరేట్ ఎదుట

...13లో

ఏఐసీసీ గుణపాఠం నేర్చుకోవాలి

ఇండియా' కూటమి పార్టీలను కలుపుకుపోవాలి

- ఢిల్లీలో ఐక్యత...రాష్ట్రాల్లో మాదారి మాదే అంటే బీజేపీకే లాభం
- రాజస్థాన్‌లో సీపీఐ(ఎం), ఛత్తీస్‌గఢ్‌లో సీపీఐని కలుపుకుని పోతే కాంగ్రెస్సే గెలిచేది : సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో విజయం సాధించి రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ఓడిపోవడం కాంగ్రెస్ స్వయం కృపరాధమేననీ, దీన్ని ఏఐసీసీ గుణపాఠంగా తీసుకుని ముందుకెళ్లాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ సూచించారు. ఓవైపు ఢిల్లీలో ఐక్యతంటూనే మరోవైపు రాష్ట్రాల్లో ఇండియా కూటమిలోని 26 పార్టీలను కలుపుకుని పోకపోవడం వల్ల బీజేపీకే లబ్ది చేకూరుతుందని కాంగ్రెస్‌ని హెచ్చరించారు. తెలంగాణలో సీపీఐని, మేధావులు, అభ్యుదయవాదులను కలుపుకుని ముందుకెళ్లడం వల్లనే కాంగ్రెస్ విజయం సాధించిందని తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్‌లో సీపీఐకి ఒక సీటు, రాజస్థాన్‌లో సీపీఐ(ఎం)కున్న రెండు సిట్టింగ్ స్థానాలిస్తే ఆ రెండు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ తిరిగి అధికారాన్ని దక్కించుకునేదన్నారు. అధికారదర్పం, అహంభావంతో ముందుకెళ్లి కాంగ్రెస్ బొక్కబోర్లా పడిందని విమర్శించారు. ఈ అంశాన్ని ఇండియా కూటమిలోనూ చర్చకు పెట్టాలని తమ పార్టీ నిర్ణయించిందన్నారు. కుట్రపూరితంగానే ఈసీ సీపీఐకి జాతీయ పార్టీ హోదాను తొలగించిందని ఆరోపించారు. ఛత్తీస్‌గఢ్‌లో కొంట నియోజకవర్గంలో సీపీఐ అభ్యర్థికి పార్టీ గుర్తు ఇవ్వలేదనీ, చివరకు అభ్యర్థి అడిగిన కుండ గుర్తు కూడా ఇవ్వలేదని చెప్పారు. అక్కడ గిరిజన ప్రజలకు తెలియని ఏసీ గుర్తు కేటాయించడం వల్ల తమ అభ్యర్థి కేవలం 3 వేల ఓట్లతో ఓడియారన్నారు. సాంకేతిక కారణాలతో జాతీయ పార్టీ హోదా తొలగించడం సరిగాదన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ కేవలం రెండు, మూడు రాష్ట్రాలు మినహా దేశంలో ఎక్కడా లేదని, అయినా ఆ పార్టీకి జాతీయ గుర్తింపు ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్‌తో పొత్తున్నా, లేకపోయినా వామపక్ష, డీఎంకే, ఎస్పీ పార్టీలతో కలిసి లోక్‌సభ ఎన్నికల్లో కేరళలో నాలుగు, పశ్చిమబెంగాల్‌లో మూడు, తమిళనాడులో రెండు, ఛత్తీస్‌గఢ్, ఏపీ, యూపీ, తెలంగాణలో ఒకటి చొప్పున స్థానాల్లో పోటీచేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ సలహాదారుల బాధ్యతల నుంచి రిటైర్డ్ ఐఏఎస్‌లను తప్పించినట్టుగానే ఇతర రిటైర్డ్ ఉద్యోగులను కూడా తొలగించాలని సీఎం రేవంత్‌రెడ్డికి సూచించారు. పర్యాటక శాఖ కార్యాలయంలో ఉద్దేశపూర్వకంగా ఫైల్స్‌ను తగులబెట్టారనీ, దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌కే రక్షణ కల్పించలేని కేంద్ర హోంశాఖ మంత్రి దేశానికి ఎలా రక్షణ కల్పించగలుగుతారని ప్రశ్నించారు. ఆ ఘటనకు హోంమంత్రి బాధ్యత వహించాలన్నారు. దాడికి పాల్పడిన వారికి బీజేపీ ఎంపీనే పాసులిచ్చారనీ, ఆ పార్టీ సహకారం లేనిదే నాలుగంచెల వ్యవస్థను దాటుకుని పార్లమెంట్ లోపలికి వెళ్లడం సాధ్యమయ్యే పని కాదని తేల్చిచెప్పారు. నిందితులకు పొరపాటున ఎవరైనా ముస్లిం ఎంపీ పాసు ఇప్పించి ఉంటే దేశంలో బీజేపీ వాళ్లు రచ్చరచ్చ చేసేవారన్నారు. ఏపీలో జగన్ తన ఒంటెత్తు పోకడలతో తన ఓటమిని తానే కొని తెచ్చుకుంటున్నాడని విమర్శించారు. ఆయన కేసీఆర్ కంటే ఎక్కువ తప్పులు చేసుకుంటూ పోతున్నారన్నారు. ఏపీలో బీజేపీతో పోరాడుతున్నట్టు నటిస్తున్న జగన్..ఢిల్లీలో మాత్రం ప్రతి అంశంపైనా కేంద్ర ప్రభుత్వానికి మద్దతిస్తున్నారని విమర్శించారు. సీపీఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా మాట్లాడుతూ.. శాసనసభ, లోక్‌ఎన్నికల ఫలితాలు ఒకే తరహాలో ఉండబోవన్నారు. బీజేపీ మూడు రాష్ట్రాల్లోనూ అతి తక్కువ ఓట్ల శాతం తేడాతో అధికారంలోకి వచ్చిందని తెలిపారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ..భూ సమస్య పరిష్కారానికి రెవెన్యూ నిపుణులతో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డికి సూచించారు. రాష్ట్రంలో ఆటో డ్రైవర్లతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

బాధితులకు అండగా ఉంటాం



- హెచ్చార్సీ వర్కింగ్ ప్రెసిడెంట్ థామస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎలాంటి బాధితులనైనా ఆదుకుంటున్నామని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (హెచ్ఆర్సీ) జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.ఎస్.జే.థామస్ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో కుటీర పరిశ్రమలతో స్వచ్ఛంద సంస్థల అనుసంధానం, పరస్పర అవగాహన కార్యక్రమంలో పరిశ్రమలశాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకయ్యతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా థామస్ మాట్లాడుతూ కుటీర పరిశ్రమలు మార్కెటింగ్ సమస్యను ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఈ సమస్యను అధిగమించేందుకు అవసరమైన మానవవనరులను సమకూరుస్తూ పలువురికి ఉపాధి కల్పించేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. సమావేశంలో హెల్పింగ్ హ్యాండ్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు తస్లీం బేగం, హెచ్ఆర్సీ మహిళా ఫ్రంట్ జాతీయ అధ్యక్షురాలు జి.షీబా తదితరులు పాల్గొన్నారు.

20న దేశవ్యాప్త మెడికల్ రిప్స్ సమ్మెకు రైతుసంఘం మద్దతు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మందులు, వైద్య పరికరాలపై జీఎస్టీని పూర్తిగా తొలగించాలని సేల్స్, ప్రమోషన్స్ ఎంప్లాయిస్ యాక్ట్‌ను పటిష్ఠంగా అమలు చేయాలనే డిమాండ్లతో ఈనెల 20న దేశవ్యాప్తంగా మెడికల్ రిప్స్ తలపెట్టిన సమ్మెకు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు, ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం యజమానులకు అనుకూలంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి డిమాండ్ చేశారు. సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ చట్టం-1976 పటిష్ఠంగా అమలు చేయాలని మెడికల్ రిప్స్ నిర్దిష్టమైన పని విధానాలను రూపొందించాలని కోరారు. అత్యవసర మందులు, వైద్య పరికరాలపై జీఎస్టీని పూర్తిగా తొలగించాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో జరుగుతున్న మందుల అమ్మకాలను ఆపాలని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ మందులను పునరుద్ధరించి వైద్య ఆరోగ్య రంగానికి జీడీపీలో ఐదు శాతం నిధులు కేటాయించాలని సూచించారు. మెడికల్ రిప్స్‌కు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలనీ, ఎనిమిది గంటల పనివిధానం అమలు చేయాలని కోరారు. పెరిగిన ధరలకు అనుకూలంగా టీఏ, డీఏలను పెంచాలని తెలిపారు. మెడికల్ రిప్స్‌పై జరుగుతున్న వేధింపులను ఆపాలని పేర్కొన్నారు.

జీవన్ రెడ్డి తన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

- బోయినపల్లి వినోద్ కుమార్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్ లో కలిపినప్పుడు బీఆర్ఎస్ నాయకులు పార్లమెంటులో ఏమీ మాట్లాడలేదంటూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యాఖ్యానించడం సరికాదని రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ విమర్శించారు. జీవన్ రెడ్డి తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ఏడు మండలాలను ఏపీలో కలిపినప్పుడు బీఆర్ఎస్ సభ్యులు లోక్ సభ, రాజ్యసభలో కేంద్రంతో కొట్లాడారని గుర్తుచేశారు. ఆనాడు రాజ్యసభలో మెజార్టీ ఉన్నప్పటికీ కాంగ్రెస్ నాయకులు ఆయా మండలాల విలీనాన్ని అడ్డుకోలేకపోయారని విమర్శించారు. ఇలాంటి వాస్తవాలను తెలుసుకోవాలంటూ ఆయన జీవన్ రెడ్డికి హితవు పలికారు. తక్షణమే ఆయన చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని కోరారు.

మీ-సేవ ఉద్యోగుల వేతనాలు పెంచాలి

- జయేశ్‌రంజన్‌కు మీసేవ ఎంప్లాయిస్ యూనియన్ వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మీ-సేవ ఉద్యోగులకు వేతనాలు పెంచాలనీ, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని మీ-సేవ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు జె.వెంకటేశ్ డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లో ఐటీ ముఖ్య కార్యదర్శి, మీ-సేవ ఈఎస్‌డీ డైరెక్టర్ జయేశ్‌రంజన్‌కు ఆ యూనియన్ ప్రతినిధులు వినతిపత్రాన్ని అందజేశారు. పెరిగిన నిత్యావసర ధరలు, ఇంటి అద్దెల నేపథ్యంలో మీసేవ సెంటర్ మేనేజర్‌కు రూ.31,040, ఆపరేటర్‌కు రూ.22,900, అన్‌స్కిల్డ్ (హౌస్ కీపింగ్)కు రూ.19,500 అందించాలనీ, వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరారు. పీఎఫ్ బకాయిలు వెంటనే చెల్లించేలా చూడాలని విన్నవించారు. మీసేవ ఉద్యోగులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో సెంటర్ల వద్ద సెక్యూరిటీ గార్డులను నియమించాలని కోరారు. మీసేవ ఉద్యోగులకు



హెల్త్‌కార్డులిచ్చి రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఎంఆర్‌ఓ కొరియర్ రూ.3 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. సిబ్బంది కొరతను తీర్చాలనీ, ఇన్సెంటీవ్‌లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేనకు పదోన్నతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పాఠశాల విద్యాశాఖ సంచాలకులుగా పనిచేస్తున్న శ్రీదేవసేనకు కమిషనర్‌గా పదోన్నతి లభించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీదేవసేనకు కమిషనర్‌గా పదోన్నతి రావడం పట్ల ఉపాధ్యాయ సంఘాల నేతలు, పలువురు అభినందనలు తెలిపారు.

రేపు డీసెట్ ధ్రువపత్రాల పరిశీలన

30న సీట్ల కేటాయింపు

- మొదటి విడత కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఐఈడీ), డిప్లొమా ఇన్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ (డీపీఎస్ఈ) కోర్సుల్లో 2023-25 బ్యాచ్ ప్రవేశాల కోసం నిర్వహించిన డీసెట్-2023 కౌన్సెలింగ్ ప్రక్రియ బుధవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు డీసెట్ కన్వీనర్ ఎస్ శ్రీనివాసాచారి మొదటి విడత కౌన్సెలింగ్ షెడ్యూ ల్‌ను సోమవారం విడుదల చేశారు. గతంలో హాజరు కాని వారికి బుధవారం ధ్రువపత్రాల పరిశీలన నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల 22 నుంచి 27 వరకు వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశముందని వివరించారు. 30న సీట్లు కేటాయి స్తామని పేర్కొన్నారు. వచ్చేనెల ఒకటి నుంచి మూడు వరకు ఫీజు చెల్లించి అడ్మిషన్ లెటర్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అదేనెల ఐదున కాలేజీల్లో రిపోర్టు చేయాలని కోరారు. ఎనిమిదిన కాలేజీల్లో విద్యార్థులకు అవగాహన తరగతులుంటాయని తెలిపారు. డీసెట్‌కు మొత్తం 6,485 మంది దరఖాస్తు చేస్తే, 5,150 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరైన విషయం తెలిసిందే. వారిలో 3,975 (77.18 శాతం) మంది ఉత్తీర్ణత పొందారు.

వణుకుతున్న తెలంగాణ

- రోజంతా చల్లటి గాలులు
- రానున్నరోజుల్లో మరింత తగ్గనున్న ఉష్ణోగ్రతలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

చలితో తెలంగాణం వణికిపోతున్నది. రాష్ట్రం మీదుగా ఈశాన్య, తూర్పు దిశలో గాలులు వీస్తున్నాయి. సోమవారం రోజంతా వీచిన చల్లటి గాలులతో ప్రజలు అల్లాడిపోతున్నారు. వచ్చే రెండు, మూడు రోజులు కూడా పరిస్థితి ఇలాగే ఉండనున్నది. ఈ నెల 21 నాటికి కనిష్ట ఉష్ణోగ్రతలు పలు జిల్లాల్లో 10 డిగ్రీల లోపే నమోదయ్యే అవకాశముంది. ఆ జాబితాలో కొమ్రంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, పెద్దపల్లి జిల్లాలున్నాయి. ఈ నేపథ్యంలో ఆ జిల్లాలకు తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్, ప్లానింగ్ సొసైటీ ఆరెంజ్ హెచ్చరికలను జారీ చేసింది. సోమవారం చాలా జిల్లాలో



15 డిగ్రీల లోపే కనిష్ట ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. కొమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో అత్యల్పంగా 10.9 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రాబోయే 48 గంటల్లో ఉదయం పూట పొగమంచు ఏర్పడునున్నది. ఈశాన్య, తూర్పు దిశల నుంచి గాలులు వీచే అవకాశముంది.

మహిళలతో బస్సులు కిటకిట

'మహాలక్ష్మి' ఎఫెక్ట్‌తో 40 శాతం పెరిగిన ప్రయాణికులు



రోజువారీ సగటు సంఖ్య 28 లక్షల నుంచి 43 లక్షలకు పెంపు

పాత బస్సులు కావటంతో.. అదుపు తప్పే ప్రమాదం ఉందనే ఆందోళన

నవతెలంగాణ - బోనకల్

మహాలక్ష్మి పథకం ఆర్టీసీ బస్సులపై పెద్ద ప్రభావమే చూపుతోంది. నిత్యం 13 లక్షల మేర ప్రయాణికుల సంఖ్య పెరిగింది. అదనంగా ప్రయాణిస్తున్న వారిలో 90 శాతం మంది మహిళలే అన్నది సుస్పష్టం. ఈ రూపంలో ఆర్టీసీకి రోజువారీ ఆదాయం దాదాపు రూ.4.50 కోట్లు పెరిగినట్టు లెక్కలు చెబుతున్నాయి. మహిళా ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో (ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్) ఉచితంగా ప్రయాణిస్తున్నందున టికెట్ రూపంలో నేరుగా ఆర్టీసీకి ఆదాయం తగ్గుతుంది తప్ప పెరగదు. కాని ఈ పథకంతో ఆర్టీసీ కోల్పోయే ఆదాయాన్ని ప్రభుత్వం రీయింబర్స్ రూపంలో ఆదాయం సమకూరుతుంది. గతంలో సాధారణ రోజుల్లో ఆర్టీసీకి నిత్యం రూ.13-14 కోట్ల వరకు ఆదాయం వస్తుండగా, ఇప్పుడది రూ.18.25 కోట్లకు చేరుతోంది. గతంలో సాధారణ రోజుల్లో (సోమవారం కాకుండా) నిత్యం బస్సుల్లో 25-30 లక్షల మధ్య ప్రయాణించేవారు. ఇప్పుడది 43 లక్షలు దాటుతోంది. వెరసి ఈ పథకం ప్రారంభమయ్యాక 40 శాతం ప్రయాణికులు పెరిగనట్టు ఆర్టీసీ అధికారులు గుర్తించారు.

ఖమ్మం జిల్లాలో కూడా మహిళలు పెద్ద సంఖ్యలో ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం చేస్తున్నారు. మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టకముందు కనీసం 30 నుంచి 40 శాతం మహిళలు కూడా బస్సుల్లో ఎక్కేవారు కాదు. కానీ ప్రస్తుతం 80శాతం మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లోనే వెళుతున్నారు. బోనకల్ నుంచి ఖమ్మం వెళ్లే రూట్‌లో పల్లె బస్సులే ఎక్కువగా ఉన్నాయి. ఈ రూట్‌లోనే ఆర్టీసీకి అత్యధిక ఆదాయం వస్తుంది. మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టడంతో ఆదాయం మూడు రెట్ల వరకు పెరిగినట్టు ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. ఖమ్మం నుంచి విజయవాడ వెళ్లే ఎక్స్‌ప్రెస్ సర్వీసులు కొన్ని మాత్రమే ఉన్నాయి.

నాలుగు వేల బస్సులు పాతవే..

మహిళల సంఖ్య భారీగా పెరిగినందున బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. చాలా బస్సుల్లో మూడొంతుల స్థలంలో మహిళలే ఉంటున్నారు. దాంతో పురుషులు కొందరు స్థలం లేక ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రస్తుత పరిస్థితి అదుపు తప్పకుండా ఉండాలంటే కనీసం 2,500 కొత్త బస్సులు సమకూర్చుకోవాల్సి ఉంటుందని అధికారులు లెక్కలేశారు. ప్రస్తుతం 40 శాతం రద్దీ పెరిగినా, ఈ పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఉన్న బస్సులతోనే నెట్టుకొస్తున్నారు. అయితే, ఆర్టీసీలో దాదాపు 4 వేల బస్సులు బాగా పాతబడి ఉన్నాయి. ఈ బస్సుల్లో రద్దీ పెరిగితే అదుపుతప్పే ప్రమాదం ఉంటుంది. ప్రమాదాలు చోటుచేసుకునే వరకు ఎదురుచూడకుండా కొత్త బస్సులు సమకూర్చుకోవాలని ఆర్టీసీ భావిస్తోంది. గతంలో ఆర్డర్ ఇచ్చిన బస్సులు కొన్ని త్వరలో సమకూరే అవకాశం ఉంది. కానీ అవి సరిపోవని, ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకుని కొత్త బస్సులు కొనేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని నిర్ణయించింది.

జీరో టికెట్ జారీతో తేలిన లెక్క...

సాధారణంగా ఆర్టీసీ బస్సుల్లో సోమవారం రద్దీ అధికంగా ఉంటుంది. సాధారణ రోజుల్లో సగటున 28 లక్షల మంది ప్రయాణిస్తే, సోమవారాల్లో ఆ సంఖ్య 34 లక్షల వరకు ఉంటుంది. మహిళలకు ఉచిత ప్రయాణ వసతి ప్రారంభమయ్యాక, గత సోమవారం 51 లక్షల మంది ప్రయాణించినట్టు ఆర్టీసీ అధికారులు లెక్కలేశారు. అయితే, ఆరోజు వరకు మహిళలకు టికెట్ల జారీ ప్రక్రియ ప్రారంభం కాలేదు. టికెట్లు జారీ చేస్తే ఎంతమంది మహిళలు బస్సులు ఎక్కారనేది ఖచ్చితంగా తెలుస్తుంది. మూడు రోజుల క్రితం జీరో టికెట్ల జారీ ప్రక్రియ మొదలుపెట్టారు.

మహిళలు ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయాణించారో ఆ టికెట్ల జారీతో తేలుతుంది. దానికి ఎంత చార్జీ చెల్లించాల్సి ఉంటుందో కూడా అందులో స్పష్టమవుతుంది. ఆర్టీసీ ఆ లెక్కలను ప్రతినెలా ప్రభుత్వానికి అందిస్తుంది. దాని ఆధారంగానే ఆ మొత్తాన్ని ప్రభుత్వం రీయింబర్స్ చేస్తుంది. ఇప్పుడు జీరో టికెట్ల జారీ ప్రకారం 16న రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో 43,12,033 మంది ప్రయాణించినట్టు తేలింది. వీరి ద్వారా రూ.1,826.49 కోట్ల ఆదాయం సమకూరింది. (ప్రభుత్వం రీయింబర్స్ చేసే మొత్తంతో కలిపి)



మంత్రి పొన్నం ప్రభాకర్ బాధ్యతల స్వీకరణ

ఆర్టీసీ, రవాణాశాఖకు చెందిన మూడు ఫైళ్లపై సంతకం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఆ తర్వాత ఆయన టీఎస్‌ఆర్టీసీ, రవాణా శాఖకు సంబంధించిన మూడు ఫైళ్లపై సంతకం చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికి బస్‌పాస్‌లకు రాయితీల ఖర్చు కింద రీయింబర్స్‌మెంట్ కోసం రూ.212.50 కోట్లను విడుదల చేస్తూ ఒక ఫైలు, 2023-24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికి రూ.162.50 కోట్లను విడుదల చేస్తూ మరో ఫైలు, హెడ్ ట్రాన్స్ పోర్ట్ కానిస్టేబుల్ ఎల్ పాండుబాబు భార్య ఎల్ రాజ్యలక్ష్మికి రూ.లక్ష మెడికల్ క్లెయిమ్‌ను మంజూరు చేస్తూ మూడో ఫైల్‌పై ఆయన సంతకం చేశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్‌ను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు వివేక్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి, ముఖ్య కార్యదర్శులు బుర్రా వెంకటేశం, వాణీప్రసాద్, టీఎస్‌ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తదితరులు కలిసి అభినందించారు.

పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తా..

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

హెలికాప్టర్‌పై నుంచి పూల వర్షం

- గజమాలతో ఘనంగా సన్మానం



నవతెలంగాణ- నల్లగొండ టౌన్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి నల్లగొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తానని రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టాక మొదటిసారి సోమవారం నల్లగొండ నియోజకవర్గానికి వచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. భారీ కాన్వాయ్‌తో మర్రిగూడ బైపాస్ చేరుకున్న మంత్రి డాక్టర్ బీఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రావ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

అనంతరం వేలాది మంది అభిమానులతో భారీ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు చల్లూరి మురళీధర్ రెడ్డి వినూత్నంగా స్వాగతం పలికారు. మర్రిగూడ బైపాస్ వద్ద ప్రత్యేక హెలికాప్టర్‌తో కోమటిరెడ్డిపై పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమైన శాఖలు జిల్లా మంత్రుల దగ్గరే ఉన్నాయని చెప్పారు. ఉమ్మడి జిల్లాలో 11 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకొని మరోసారి నల్లగొండ జిల్లా పార్టీ కంచుకోటగా నిరూపితమైందని సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు పథకాలను వంద రోజుల్లో అమలు చేస్తామన్నారు. డిసెంబర్ 3న నిజమైన తెలంగాణ సిద్ధించిందని తెలిపారు. నల్లగొండ అభివృద్ధి తమ లక్ష్యం, ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయబోమని చెప్పారు. నల్లగొండలో గూండాయిజం, రౌడీయిజం లేకుండా చేసి 24 గంటలు ప్రజలకి అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి నిరుపేదకీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. గత పదేండ్లలో గజ్వేల్, సిద్దిపేట్, సిరిసిల్ల తప్ప.. ఎక్కడా అభివృద్ధి జరగలేదని, కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకూ న్యాయం చేస్తామని చెప్పారు. 10ఎండ్ల నియంతృత్వ పాలన పోయి.. నిజమైన ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ఇక నుంచి ప్రతి ఒక్కరే సంతోషంగా బతికేలా కాంగ్రెస్ పాలన ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి, నల్లగొండ, తిప్పర్తి, జెడ్పీటీసీలు వంగూరు లక్ష్మయ్య, పాశం రామ్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్, మున్సిపల్ ఫోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చైతన్యపురిలో కారు బీభత్సం

- యువకుడు మృతి
- పలువురికి గాయాలు
- కారులో చౌటుప్పల్ తహసీల్దార్ కుమారుడు
- మద్యం మత్తే కారణమా?





(ఫైల్)

నవతెలంగాణ - చైతన్యపురి

హైదరాబాద్ చైతన్యపురిలో అర్ధరాత్రి ఓ కారు బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో యువకుడు మృతిచెందాడు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. చైతన్యపురి ఇన్‌స్పెక్టర్ బోయ నాగార్జున, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..

శాలివాహన నగర్‌లో నివసించే చౌటుప్పల్ తహసీల్దార్ హరికృష్ణ కుమారుడు సాయి కార్తీక్, అతని స్నేహితులు శరత్ చంద్ర, మహేష్, సురేష్, నవీన్, నవీన్ రెడ్డి, రజినీకాంత్ కారులో ఆదివారం రాత్రి మీర్‌పేట్‌లోని స్నేహితుని పుట్టినరోజు వేడుకలకు వెళ్లారు. అనంతరం అర్ధరాత్రి సుమారు 1:30 గంటల సమయంలో మీర్‌పేట్ నుంచి ఉప్పల్ వైపు వెళ్తున్నారు. కారు అతివేగం వల్ల అదుపుతప్పి ప్రధాన రహదారి నుంచి పక్కకు వెళ్లి రాజీవ్‌గాంధీ నగర్ కాలనీ కమాన్ వైపు దూసుకుపోయి జెండా దిమ్మెను ఢీకొట్టింది. అదే సమయంలో ఆ జెండా దిమ్మెపై కూర్చున్న రాజీవ్ గాంధీనగర్‌కు చెందిన చైతేష్ అలియాస్ విశాల్(27) అక్కడికక్కడే మృతిచెందాడు. కారులో ఉన్న ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మద్యం మత్తులో కారు డ్రైవింగ్ చేసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. కుటుంబ సభ్యులు నిద్రించిన తర్వాత సాయి కార్తీక్ కారు తీసుకొని పార్టీకి వెళ్లినట్టు తెలుస్తోంది. కారు తహసీల్దార్ హరికృష్ణ భార్య పేరిట రిజిస్ట్రేషన్ ఉన్నట్టు పోలీసులు వెల్లడించారు. ఇదిలా ఉండగా, చైతేష్ డ్రైవింగ్ చేస్తూ జీవనం సాగించేవాడు.

విషమంగా ఇద్దరి పరిస్థితి..

కారులో ఉన్న ఏడుగురు తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలో ఉండటంతో కారు డ్రైవింగ్ ఎవరు చేశారన్నది ఇంకా నిర్ధారణ కాలేదని పోలీసులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారిలో ఇద్దరు కొత్తపేటలోని ఓమ్ని ఆస్పత్రిలో, ఒకరు యశోద ఆస్పత్రిలో, నలుగురు ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఉస్మానియాలో చికిత్స పొందుతున్న సురేష్ పరిస్థితి విషమంగా ఉండటంతో గాంధీ ఆస్పత్రికి తరలించారు. యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నవీన్ రెడ్డి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్టు ఇన్‌స్పెక్టర్ నాగార్జున వెల్లడించారు. ప్రమాదానికి కారణమైన వారిపై మోటార్ వెహికల్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలి

- అభివృద్ధికి ఇద్దరు మంత్రులూ కృషి చేయాలి : విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని, దీనికి జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో అనేక అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రధానంగా ప్రాజెక్టులు అసంపూర్తిగా నిలిచిపోయాయని, ఎస్ఎల్బీసీ టెన్నల్ పనులు, ఎడమ కాలు పరిధిలోని లిఫ్టుల నిర్వహణ, మరమ్మతులు, వరద కాలువ రిపేర్లు వెంటనే పూర్తి చేయాలని కోరారు. దీనికోసం ప్రభుత్వం నిధులు విడుదల చేయాలన్నారు. పట్టణాల్లో నిలిచిపోయిన అంతర్గత డ్రెయినేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ వెంటనే చేపట్టాలని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్య, వైద్యం, రోడ్లు, ఉద్యోగ అవకాశాలు, కరెంట్ సమస్యలను పరిష్కరించాలన్నారు. గత ప్రభుత్వం గొర్రెల పంపిణీ కోసం లబ్దిదారుల నుంచి డీడీల రూపంలో నగదు స్వీకరించిందని, ఆ లబ్దిదారులకు న్యాయం చేయాలని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అందుకు అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేసి అభిప్రాయాలు సేకరించాలని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, నాయకులు నూకల జగదీష్ చంద్ర, మూడవత్ రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, తిరుపతి రామ్మూర్తి, శశిధర్ రెడ్డి, వరలక్ష్మి, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) కార్యాలయాలు ప్రజా పోరాట కేంద్రాలు

సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

- బీఆర్ఎస్ ఆక్రమించిన పార్టీ కార్యాలయం తిరిగి స్వాధీనం



నవతెలంగాణ-మోతె

సీపీఐ(ఎం) కార్యాలయాలు ప్రజా పోరాట కేంద్రాలని, నిర్బంధాలతో ప్రజల కార్యాలయాలను ఆక్రమించుకోలేరని పార్టీ సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. మోతె మండలం రావిపహాడ్ గ్రామంలో ఏడేండ్ల కింద బీఆర్ఎస్ నాయకులు అక్రమంగా ఆక్రమించుకున్న సీపీఐ(ఎం) కార్యాలయాన్ని తిరిగి సోమవారం నాయకులు స్వాధీనం చేసుకుని, ఎర్రరంగు వేశారు. ఈ సందర్భంగా నాగార్జున్‌రెడ్డి మాట్లాడుతూ.. 12 ఏండ్ల కింద రావిపహాడ్ గ్రామంలో ప్రజల సహకారంతో నిర్మించుకున్న తమ పార్టీ కార్యాలయాన్ని ఏడేండ్ల కింద కొంతమంది నాయకులు బీఆర్ఎస్‌లో చేరడంతోపాటు కార్యాలయాన్ని ఆక్రమించుకున్నారని చెప్పారు.

తిరిగి ఏడేండ్ల తర్వాత ప్రజాచైతన్యంతో తమ పార్టీ నాయకులు కార్యాలయంలోకి ప్రవేశించారన్నారు. అనేక పోరాటాలకు, ఉద్యమాలకు పురిటి గడ్డ అయిన రావిపహాడ్ గ్రామంలో పార్టీ కార్యాలయాన్ని ప్రజల సహకారంతో తిరిగి స్వాధీనం చేసుకోవడం అభినందనీయమన్నారు. ప్రజల సహకారంతో నిర్మించిన పార్టీ కార్యాలయాన్ని అక్రమంగా ఆక్రమించిన విషయమై.. అనేకసార్లు గత అధికార పార్టీ నాయకులకు విన్నవించినా పట్టించు కోలేదన్నారు.

పార్టీ కార్యాలయాన్ని స్వాధీనం చేసుకునేందుకు గతంలో వచ్చిన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మితో పాటు అనేక మందిని అక్రమంగా అధికారపార్టీ వారు అరెస్టు చేయించారని విమర్శించారు. ఇప్పుడు తమ కార్యాలయం తమ చేతుల్లోకి వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పార్టీ జిల్లా కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో రావిపహాడ్ గ్రామంలో ఎర్రజెండా ఎగరవేయడం ఖాయమన్నారు.

ఎన్ని నిర్బంధాలు వచ్చినా భయపడకుండా పార్టీ వైపు నిలిచిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జెండాను ఎగరవేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, నాయకులు కందాల శంకర్‌రెడ్డి, దండ వెంకటరెడ్డి, జె.నర్సింహారావు, ములుకూరి గోపాల్‌రెడ్డి, కాంపాటి శ్రీను, గుంటగాని ఏసు, సోమగాని మల్లయ్య, వెలుగుమధు, చేగువేరా, జంపాల స్వరాజ్యం, రేపాల వెంకన్న, ఎర్రబోయిన మల్సూర్, శీలం సతీష్, అర్వపల్లి లింగయ్య, సంగయ్య, రాములు, గోపయ్య ముత్తయ్య, హుస్సేన్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్

- మన్నెగూడలో స్పీకర్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-పూడూర్

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలోని మన్నెగూడలో స్పీకర్‌కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు.. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చెప్పిన మాటలు విని పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. తన ప్రాంత ప్రజలు తనను ఆహ్వానించి గొప్పగా సన్మానించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పరిగి, తాండూర్ ఎమ్మెల్యేలు టి.రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి, సొసైటీ చైర్మెన్ పట్లోళ్ల సతీష్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సురేందర్‌ముదిరాజ్, సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

మిర్చికి సాగునీరు విడుదల చేయాలి

- డి19 కెనాల్ రైతుల ధర్నా



నవ తెలంగాణ- పెబ్బేరు

డి19 కెనాల్ కింద సాగునీటిని విడుదల చేయాలని రైతులు, బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని ఇరిగేషన్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డి19 కెనాల్ కింద 1500 నుంచి 2000 వేల ఎకరాల్లో రైతులు మిర్చి సాగు చేశారన్నారు. పెంచికలపాడు, మునగమనన్ దిన్నే, జనుంపల్లి, పాత సుగూరు, కొత్త సుగురు గ్రామాల రైతులు సాగు చేశామన్నారు. వారం నుంచి నీళ్ల రాక మిర్చి పంట ఎండిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాగైనా పంటను కాపాడుకోవాలని ఆరు గ్రామాల రైతులు పెబ్బేరు ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ఎస్సీ ఆఫీస్ ముందర ధర్నా నిర్వహించి ఎస్సీని కలిశారు. వారబంది కింద ఫిబ్రవరి 15 తేదీ వరకు సాగినీటిని వదిలి పంటలు కాపాడాలని రైతులు డిమాండ్ చేశారు. వారబంది కింద నీళ్లు వదులుతామని ఎస్సీ హామీ ఇవ్వడంతో శాంతించారు. అనంతరం రైతులు ఎస్సీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండలం బీఆర్ఎస్ నాయకులు పెద్దింటి పద్మ వెంకటేష్, వనం రాములు,పెంచకలపాడు సర్పంచ్ గోవిందు నాయుడు, జనుంపల్లి సర్పంచ్ రాజవర్ధన్ రెడ్డి, తిప్పాయపల్లి సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఇబ్బందులు లేకుండా చూడాలి

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్/జనగామ

నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం జనగామ కలెక్టరేట్‌లో కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ శాఖల అధికారులతో ఆయా శాఖలపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సాగు, తాగునీరు, రోడ్ల మరమ్మత్తులు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, జిల్లా ప్రజా పరిషత్, పురపాలక సంఘం, ధాన్యం కొనుగోళ్లు, పరిశ్రమలు, ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖలు, పౌర సరఫరాలు తదితర శాఖలపై అధికారులతో సమీక్షించారు. వెంటనే సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. సమస్యలను పరిష్కరించడంలో ఎలాంటి జాప్యం చేయొద్దని అధికారులను ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యేగా మొదటి సారి సమీక్షా సమావేశానికి వచ్చిన పల్లా రాజేశ్వర్‌రెడ్డికి.. కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ పర్మర్ పింకేస్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో ఎంపీపీ కళింగరాజు, పీఏసీఎస్ జనగామ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ అనిల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళి, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్, సీపీఓ ఇస్మాయిల్, డీఎస్ఓ రోజారాణి, టీడబ్ల్యూఓ జయంతి, జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మిడ్ మానేరు బాధితుల సమస్యలు పరిష్కరించండి

- ఎంపీ సంతోశ్‌రావు, మాజీ సీఎం బంధువులపై చర్యలు తీసుకోండి : సీఎం రేవంత్‌రెడ్డికి ఎంపీ బండి సంజయ్ లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న మిడ్‌మానేరు బాధితుల సమస్యలను పరిష్కరించాలనీ, వారికి సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కోరారు. అర్హత లేకున్నా ఆ ప్రాజెక్టు కింద పరిహారం పొందిన ఎంపీ సంతోశ్‌రావుతో పాటు మాజీ సీఎం కేసీఆర్ బంధులపైనా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. ప్రజాస్వామ్యయుతంగా పనిచేయాలని సూచించారు. సోమవారం ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన లేఖ రాశారు. సంబంధిత మంత్రి, స్థానిక శాసనసభ్యుడు, ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి 12 గ్రామాలకు చెందిన 12,500 ముంపు బాధితుల సమస్యల పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరారు. మిడ్ మానేరు బాధితులకు ఐఏవై ఇండ్లకు బదులుగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మిస్తామనీ, అందులో భాగంగా ఒక్కో బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల 4 వేలు చెల్లిస్తానని గత సీఎం కేసీఆర్ హామీ ఇచ్చి మాటతప్పారని విమర్శించారు. 2015 నాటికి 18 ఏండ్లు నిండిన యువతీ యువకులకు ముంపు పరిహారం, పట్టా ఇస్తానన్న హామీనీ నిలబెట్టుకోలేదని తెలిపారు.

రెండేండ్ల కింద మిడ్‌మానేరు ముంపు బాధితుల పక్షాన కొదురుపాకలో నిర్వహించిన అఖిలపక్ష మహాధర్నాలో తమ పార్టీ అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తామని రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని గుర్తుచేశారు. తక్షణమే ఇండ్ల నిర్మాణ పరిహారాన్ని చెల్లించాలని కోరారు. 2015 నాటికి 18 ఏండ్లు నిండిన యువతీ యువకులకు సైతం ప్యాకేజీని వర్తింపజేయాలని విన్నవించారు. ఇచ్చిన హామీ మేరకు నీలోజిపల్లి నుంచి అగ్రహారం వరకు పారిశ్రామిక కారిడార్‌ను, స్కిల్ డెవలప్‌మెంట్ కాలేజీని ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని కోరారు.

ఎల్‌బీస్టేడియంలో 22న క్రిస్మస్ వేడుకలు

- ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహణ
- పాల్గొననున్న సీఎం ఎ.రేవంత్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ఈ నెల 22న ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించనున్నారు. ఈ వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పాల్గొంటారని రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ.కాంతి వెస్లీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రతి ఏడాది ఆనవాయితీగా ఈ వేడుకలను నిర్వహిస్తున్న సంగతి విధితమే. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు.

ఫార్మసీ విద్యార్థిని బలవన్మరణం

నవతెలంగాణ హైదరాబాద్: తోటి విద్యార్థినుల వేధింపులు తట్టుకోలేక ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలంలో చోటు చేసుకుంది. సీఐ సోమ నర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం.. చారకొండ మండల కేంద్రానికి చెందిన అనూష (23) హైదరాబాద్ షేర్‌గూడలోని ఓ ప్రయివేట్ కళాశాలలో బీఫార్మసీ మూడో సంవత్సరం చదువుతోంది. రంగారెడ్డి జిల్లా మంగలపల్లిలోని ఓ వసతి గృహంలో ఉంటోంది. ఈ క్రమంలో కళాశాల, వసతిగృహాల్లో తోటి విద్యార్థినులు వేధిస్తున్నారంటూ సోదరుడు విజేందర్‌గౌడ్‌కు చెప్పడంతో ఆదివారం రాత్రి అనూషను ఇంటికి తీసుకొచ్చారు. విజేందర్ సోమవారం ఉదయం తల్లిదండ్రులను పొలం వద్ద వదిలిపెట్టేందుకు వెళ్లాడు. ఆయన తిరిగి వచ్చేసరికి అనూష ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని మృతి చెందింది. తండ్రి యాదయ్యగౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ పేర్కొన్నారు.



'బిగ్ బాస్' ఫ్యాన్స్ రచ్చ..

- ఆరు ఆర్టీసీ బస్సులు, పోలీసు వాహనం, రెండు ప్రయివేటు వాహనాలు ధ్వంసం
- అభిమానులపై జూబ్లీహిల్స్‌లో కేసు నమోదు
- బిగ్‌బాస్ షో ఫైనల్ తర్వాత ఘటన



నవతెలంగాణ – బంజారాహిల్స్

ప్రముఖ టీవీ ఛానెల్‌లో ప్రసారమైన బిగ్‌బాస్ షో ఏడో సీజన్ ఆదివారం గ్రాండ్ ఫినాలేతో ముగిసింది. అయితే, ఫైనల్ అనంతరం కృష్ణానగర్ అన్నపూర్ణ స్టూడియో వద్ద బిగ్‌బాస్ షో ఫ్యాన్స్ బీభత్సం సృష్టించారు. బిగ్‌బాస్ షో విన్నర్ పల్లవి ప్రశాంత్, రన్నరప్ అమర్‌దీప్ అభిమానులు కొట్టుకున్నారు. ఈ క్రమంలో అన్నపూర్ణ స్టూడియో నుంచి బయటకు వస్తున్న బిగ్‌బాస్ కంటెస్టెంట్స్, ఇతర సెలబ్రిటీల కార్లపై రాళ్లు విసిరి అద్దాలను పగలగొట్టారు. అటుగా వెళ్తున్న ఆర్టీసీ బస్సుల అద్దాలను ధ్వంసం చేశారు. మొత్తం ఆరు ఆర్టీసీ బస్సులు, పోలీసు వాహనం, రెండు ప్రయివేటు వాహనాలను ధ్వంసం చేశారు. ఒక్కసారిగా జరిగిన విధ్వంసంతో భయభ్రాంతులకు గురైన కొందరు అభిమానులు పరుగులు తీశారు. రంగంలోకి దిగిన పోలీసులు లాఠీచార్జీ చేసి వారిని చెదరగొట్టారు. ఈ ఘటనపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఆర్టీసీ అధికారులు ఫిర్యాదు చేశారు. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. సీసీటీవీ, వీడియో ఆధారాలతో నిందితులను గుర్తించినట్టు పోలీసులు తెలిపారు. వారిపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు.

బిగ్‌బాస్ విజేత పల్లవి ప్రశాంత్‌పైనా కేసు

బిగ్‌బాస్ 7 విజేతగా నిలిచిన పల్లవి ప్రశాంత్‌పైనా జూబ్లీహిల్స్ పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేశారు. 147, 148, 290, 353, 427 రెడ్ విత్, 149 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు వెల్లడించారు. పోలీసుల హెచ్చరికలను పట్టించుకోకుండా ర్యాలీ నిర్వహించినందుకు, అందుకు కారణమైనందుకు పల్లవి ప్రశాంత్‌పై కేసు నమోదు చేశారు.

అవుట్‌సోర్స్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- నిలోఫర్ సూపరింటెండెంట్‌కు వినతి పత్రం



నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

పొరుగుసేవల ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని అవుట్‌సోర్స్ ఉద్యోగుల సంఘం నేత శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు నిలోఫర్ సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణికి వినతిపత్రం సమర్పించారు. పేషెంట్ కేర్ ఎంప్లాయిస్ అండ్ సెక్యూరిటీ శానిటేషన్ జీవో 60 ప్రకారం వారికి రూ.15,600 రూపాయలు చెల్లించాలనీ, 12 లీవులు, మహిళలకు అదనంగా ఐదు క్యాజువల్ లీవులను కూడా ఇవ్వాలని కోరారు. 30 శాతం ఇంక్రిమెంట్‌ను ఆరోగ్యశ్రీ కింద డాటా ఎంట్రీ ఉద్యోగులకు కూడా వర్తింప జేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి నెల మొదటి తేదీనే జీతాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. నక్షత్ర, సాయి కార్తికేయ ,సహస్ర ఏజెన్సీల గడువు ఈనెల చివరి తో ముగుస్తున్నదనీ, ఈఎస్ఐ, పీఎఫ్ క్లియర్ చేసిన తర్వాతే వారిని టెర్మినేట్ చేయాలని కోరారు. తమ సమస్యలపై సూపరింటెండెంట్ ఉషారాణి సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

సైబర్ సెక్యూరిటీపై అవగాహన



నవతెలంగాణ–హైదరాబాద్

కర్నాటక బ్యాంకు శతాబ్ది సంవత్సరం సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రాంతీయ కార్యాలయం వారు ఆదివారం వాక్‌థాన్ నిర్వహించారు. బ్యాంకు ప్రాంతీయ కార్యాలయం బంజారాహిల్స్ నుండి కేబీఆర్ పార్కు శ్రీనగర్ కాలనీ వరకు వివిధ శాఖల సిబ్బందితో కలిసి వాక్ చేస్తూ సైబర్ సెక్యూరిటీపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ప్రాంతీయ ప్రధాన కార్యనిర్వాహక అధికారి కేవెల్. శేషాద్రి, బజాజ్ అలియాన్స్ ప్రాంతీయ అధికారి అనిల్ సంయుక్తంగా ప్రారంభించారు. కేబీఆర్ పార్కు వద్ద సైబర్ సెక్యూరిటీ , బ్యాంకు సేవలు, వివిధ రకాల సైబర్ ఫ్రాడ్స్ అరికట్టడంపై సందర్శకులకు వివరించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల నిపుణులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం శేషాద్రి బ్యాంకు సిబ్బందికి, ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి, మున్సిపల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

ఒకే ప్రాంగణం.. రెండు పాఠశాలలు..

- 279 మందికి 10 మరుగు దొడ్లు
- అసౌకర్యాలు నడుమ ఆశ్రమ విద్యార్థులు





నవతెలంగాణ–అశ్వారావుపేట

విద్యకు అత్యధిక నిధులు కేటాయిస్తున్నాం, విద్యార్థుల సమగ్ర విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామంటూ ప్రభుత్వాధినేతలు ఊకదంపుడు ఉపన్యాసాలిస్తున్నా.. క్షేత్ర స్థాయిలో మాత్రం ఇందుకు విరుద్ధంగా ఉంటుంది. నలుగురు ఉండే ఇంట్లోనే అదనంగా ఒక్కరు బస చేయాలన్నా ఎంత ఇబ్బందికరంగా ఉంటుందో అందరికీ తెలిసింది. అయితే 250 మంది విద్యార్థులు కోసం నిర్మించిన వసతి గృహంలో రెండు వసతి గృహాలకు చెందిన విద్యార్థులకు వసతి అంటే ఎలా ఉంటుందో ఊహించండి. ఇది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని సున్నం బట్టి గ్రామంలోని గిరిజన సంక్షేమ శాఖకు చెందిన ఆశ్రమ పాఠశాలల పరిస్థితి.

గ్రామంలోని గిరిజన సంక్షేమ విద్యా విభాగం ఆధ్వర్యంలో 250 మంది విద్యార్థులకు సరిపడా సౌకర్యాలతో కూడిన ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉంది. ఈ పాఠశాలలో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 118 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇందులో 103 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. మిగతా 15 మంది ప్రైమరీ పాఠశాల విద్యార్థులు. కాగా, ఈ పాఠశాల ప్రాంగణంలోకి గతేడాది పెద్దవాగు ప్రాజెక్ట్ ఆశ్రమ పాఠశాలను తరలించారు. ఈ పాఠశాల నిర్వహణ కోసం సున్నం బట్టి పాఠశాలకు చెందిన భవన సముదాయాన్ని విభజించారు. ఈ పాఠశాల విద్యార్థుల కోసం ఆరు గదులు కేటాయించారు. ఈ పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 172 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. వీరందరికీ సరిపడా నివాస గదులు, స్నానాల గదులు, మరుగు దొడ్లు లేకపోవడంతో నానా అవస్థలు పడుతున్నారు. విద్యార్థులకు వంట గది సైతం లేకపోవడంతో ఆరుబయటే వంట నిర్వహిస్తున్నారు. ఈ రెండు పాఠశాలలకు కలిపి 279 మంది విద్యార్థులకు 10 మరుగు దొడ్లు మాత్రమే ఉన్నాయి. మౌలిక సదుపాయాలు సరిగ్గా లేకపోవడంతో విద్యార్థులు పడుతున్న అవస్థలపై ఇరు పాఠశాలల ఉపాధ్యాయులు కాంతయ్య, బాలును నవతెలంగాణ వివరణ కోరగా.. సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలుపుతూనే ఉన్నామని చెప్పారు. వారం కిందట ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ ఈ పాఠశాలను సందర్శించినప్పుడు సైతం ఈ విషయాన్ని వివరించామన్నారు. అశ్వారావుపేట ప్రస్తుత ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సున్నంబట్టి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేశారు. కాబట్టి ఇప్పటికైనా ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యను పరిష్కరిస్తారని స్థానికులు, ఉపాధ్యాయులు ఆశిస్తున్నారు.

నేడు ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి

త్వరలో మంత్రివర్గ విస్తరణ ..



నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

త్వరలో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశముందని ప్రచారం జరుగుతోంది. మలి విస్తరణలో తమకు అవకాశం వస్తుందని పలువురు నేతలు ఎదురుచూస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల19న దిల్లీ వెళ్లి పార్టీ అగ్ర నేతలతో సమావేశం కానున్నారు. మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల భర్తీపైన హైకమాండ్‌తో చర్చించనున్నారని సమాచారం. త్వరలో లోక్‌సభ ఎన్నికలు జరగనుండటంతో ముందుగా పదవుల పంపిణీ ద్వారా పార్టీలో జోష్ తేవాలని భావిస్తున్నారు. లోక్‌సభ అభ్యర్థుల విషయంలోనూ ఇప్పటికే ఒక జాబితా సిద్ధం చేసినట్లు తెలుస్తున్నది. మంత్రివర్గ విస్తరణలో గ్రేటర్ హైదరాబాద్‌కే తొలి ప్రాధాన్యం ఇస్తారని సమాచారం. హైదరాబాద్ నగరంలోని నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ అభ్యర్థులు ఎవరూ ఎన్నికల్లో గెలవలేదు. అయినప్పటికీ నాంపల్లిలో పరాజయం పొందిన ఫిరోజ్‌ఖాన్ మైనార్టీ కోటాలో మంత్రి పదవి కోసం పోటీలో ఉన్నారు. నిజామాబాద్ అర్బన్ స్థానంలో ఓటమి చెందిన షబ్బీర్ అలీకి మంత్రి పదవి ఓకే అయితే ఫిరోజ్‌ఖాన్‌కు అవకాశాలు ఉండకపోవచ్చని సమాచారం. మల్కాజిగిరి నుంచి ఓడిపోయిన మైనంపల్లి హన్మంతరావు కూడా మంత్రి పదవి ఆశిస్తున్నారు. అయితే ఆయన్ను మల్కాజిగిరి లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి దింపాలనే ఆలోచన ఉన్నట్లు పార్టీలో ప్రచారం సాగుతోంది. అంజన్‌కుమార్ యాదవ్(ముషీరాబాద్), మధుయాస్కీ(ఎల్బీనగర్)లు కూడా ఎన్నికల్లో ఓడిపోయినా వారి పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. షబ్బీర్‌అలీ, అంజన్‌కుమార్‌లకు మంత్రులుగా అవకాశం ఇచ్చి ఎమ్మెల్సీలుగా ఎంపిక చేస్తారని వారి అనుచరులు చెబుతున్నారు. ఆదిలాబాద్ నుంచి గడ్డం వినోద్, వివేక్ సోదరుల మధ్యే మంత్రి పదవి కోసం పోటీ ఉంది. ఇద్దరూ ఢిల్లీలో అగ్రనేతలను కలిసినట్లు తెలుస్తోంది. తనకు అవకాశం ఇస్తారని వివేక్ ధీమాతో ఉన్నారు.

బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు కూడా ప్రయత్నిస్తున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పేరు పరిశీలనలో ఉంది. అదే సమయంలో కీలకమైన హోం శాఖ ఎవరికైనా అప్పగిస్తారా లేక సీఎం వద్దనే ఉంచుకుంటారా అనే చర్చ కూడా సాగుతోంది. ఇటీవల ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థులకు ఏడాది పాటు ఏ పదవీ ఇవ్వకూడదని పార్టీ యోచిస్తున్నట్టు కూడా మరోపక్క ప్రచారం జరుగుతోంది. దాన్నే అమలు చేస్తే మాత్రం ఓటమి చెందిన వారికి మంత్రిపదవులు దక్కే అవకాశం లేదని పార్టీ నేతలు చెబుతున్నారు.



మా భూములు కాపాడాలంటూ..

- పాదయాత్రగా ప్రజా భవన్‌కు బయలుదేరిన కొండపోచమ్మ సాగర్ భూనిర్వాసితులు

నవతెలంగాణ –నర్సాపూర్

కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టు కాలువ నిర్మాణంలో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులు తమ భూములను కాపాడాలని కోరుతూ సోమవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌కు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. పాదయాత్రను మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం పెద్ద చింతకుంట శివారులోని జల హనుమాన్ ఆలయం నుంచి ప్రారంభించారు. కొండపోచమ్మ సాగర్ నుంచి సంగారెడ్డికి వెళ్లే కాల్వను తమ గ్రామాల మీదుగా నిర్మించొద్దని డిమాండ్ చేశారు. ప్రజాభవన్ వరకు పాదయాత్ర చేసి తమ సమస్యలను ప్రభుత్వానికి విన్నవిస్తామని భూ నిర్వాసితులు తెలిపారు. పాదయాత్రలో తిమ్మాపూర్, పిల్లుట్ల, బ్రాహ్మణపల్లి, గొల్లపల్లి, లింగాపూర్, పెద్ద చింతకుంట, చిన్నచింతకుంట, గ్రామాల రైతులు ప్యాటా మహేష్ గౌడ్, నరసింహారెడ్డి, కష్ణగౌడ్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీశైలం, కిషన్, శ్రీనివాస్, కిషన్ నాయక్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు సీఐటీయూ వినతి



నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలనీ, వారి దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించేలా చొరవ చూపాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కను సీఐటీయూ నాయకులు కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల యూనియన్ (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు, సీఐటీయూ రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్, తదితర నాయకులు డిప్యూటీ సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. సింగరేణి మొదటి సమీక్షలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను ప్రస్తావించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెరుగుదల, కోలిండియా వేతనాల అమలు, జీఓ నెం.22పై సింగరేణి యాజమాన్యం గత రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖ, కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా చెల్లింపు, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రమైన వివరాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. వేతనాల పెరుగుదల, ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని డిప్యూటీ సీఎం హామీనిచ్చారని మధు తెలిపారు.

నీట మునిగి కర్నాటక వాసి మృతి

నవతెలంగాణ –పాపన్నపేట

ఏడుపాయల వనదుర్గా భవానీ మాత సన్నిధిలోని చెక్ డ్యామ్‌లో పడి యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో జరిగింది. సబ్ ఇన్‌స్పెక్టర్ మహిపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కర్నాటకలోని బీదర్ జిల్లా కర్కనల్లి గ్రామానికి చెందిన సంకు బసవరాజు(37) కుటుంబ సమేతంగా ఏడుపాయలకు దర్శనం కోసం ఈ నెల 17న రాత్రి వచ్చారు. మరుసటి రోజు ఉదయం స్నానం చేయడానికి కోసం అతను చెక్‌డ్యామ్‌లో దిగాడు. ప్రమాదవశాత్తు నీట మునిగి బసవరాజు మృతి చెందాడు. మృతుని భార్య సంకు సిద్ధమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. వీరికి ఒక కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ఆస్తి కోసం ఆరు హత్యలు

లోన్ ఇప్పిస్తానని నమ్మబలికి ఘాతుకం

- స్నేహితుడితో పాటు అతడి కుటుంబాన్ని హతమార్చిన వైనం
- నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో కలకలం రేపిన ఘటన
- నిందితుడు మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అనుచరుడు



నవతెలంగాణ–మాక్లూర్

స్నేహితుని ఆస్తికోసం ఆశపడి అతని కుటుంబంలో ఆరుగురిని నిందితుడు పొట్టనపెట్టుకున్నాడు. స్నేహితుడితో పాటు తన కుటుంబాన్ని ఒక్కొక్కరిని ఒక్కోచోట హతమార్చాడు. అలా వారం వ్యవధిలోనే ఆరు హత్యలు చేశాడు. ఈ ఘటన నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో తీవ్ర కలకలం రేపింది. కాగా నిందితుడు ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అనుచరుడు కావడం గమనార్హం. సంబంధీకులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండల కేంద్రానికి చెందిన రాచర్ల పూనప్రసాద్ (35) కుటుంబం ఏడాది క్రితం స్వగ్రామాన్ని వదిలి.. కామారెడ్డి జిల్లాలోని మాచారెడ్డికి వెళ్లి స్థిరపడ్డారు. ఆయనకు భార్య రమణి (32) గర్భిణి, కొడుకు చైతు (6), కూతురు చైత్రి (6) కవలలు, ముగ్గురు చెల్లెండ్లు స్వప్న (32), శ్రావణి, స్రవంతి (25) ఉన్నారు. అయితే ప్రసాద్‌కు మాక్లూర్‌లో ఓ ఇల్లు ఉంది. ప్రసాద్ స్నేహితుడైన మాక్లూర్ మండల కేంద్రానికి చెందిన మెడిద ప్రశాంత్ ఆ ఇంటిపైన కన్నేశాడు. ప్రసాద్ అప్పుల ఊబిలో కూరుకుపోవడంతో లోన్ ఇప్పిస్తానని ఆ డబ్బుతో అప్పులు తీర్చుకోవచ్చని ప్రసాద్‌ను ప్రశాంత్ నమ్మించాడు. సులువుగా రుణం వస్తుందని చెప్పి.. ప్రశాంత్ పేర ఆ ఇంటిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. బ్యాంకుల చుట్టూ తిరిగినా లోన్ రాకపోవడంతో.. ఇల్లును తిరిగి తన పేరున రిజిస్ట్రేషన్ చేయాలని ప్రశాంత్‌పై ప్రసాద్ ఒత్తిడి తీసుకొచ్చాడు.

ఎలాగైనా ఆ ఇంటిని తన సొంతం చేసుకోవాలనుకున్న ప్రశాంత్.. పతకం ప్రకారం ప్రసాద్‌ను ఈ నెల 9న బయటకు తీసుకెళ్లాడు. నిజామాబాద్–కామారెడ్డి జాతీయ రహదారికి సమీపంలోని అటవీ ప్రాంతంలో ప్రసాద్‌ను హత్య చేశాడు. మరుసటి రోజే ప్రసాద్ ఇంటికి వెళ్లి.. తన భర్తను పోలీసులు అరెస్టు చేశారని ప్రసాద్ భార్య రమణిని నమ్మించి బయటకు తీసుకెళ్ళాడు. ఆమెను సైతం హతమార్చి బాసర నదిలో పడేశాడు. ఆ తర్వాత ప్రసాద్ పెద్ద సోదరి స్వప్నను హత్య చేశాడు. ఇద్దరు పిల్లలు చైతు, చైత్రి కవల పిల్లలను సోన్ బ్రిడ్జి సమీపంలో హత్యచేశాడు. ప్రసాద్ చిన్న సోదరి స్రవంతిని మాచారెడ్డి సమీపంలో హత్య చేశాడు. మొదటి మూడు హత్యలు ఒక్కడే చేశాడని.. మిగిలిన మూడు హత్యల్లో మరో ముగ్గురి ప్రమేయం ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. హత్యకు గురైన వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో ఎక్కడా కూడా అదృశ్యం కేసు నమోదు కాలేదు. నమ్మిన స్నేహితుడే హంతకుడిగా మారి కుటుంబాన్ని అంతమొందించటం కలకలం రేపుతోంది. ఈ ఘటనకు సంబంధించి స్థానిక పోలీసులు తమకు ఎలాంటి సమాచారం లేదని చెబుతున్నారు. కాగా.. నిందితుడు ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి ప్రధాన అనుచరుడు. బీఆర్ఎస్ యూత్ అధ్యక్షునిగా ఉన్నాడు. ఈ హత్యల్లోని ఓ శవం ఆధారంగా పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం పూర్తిస్థాయిలో విచారణ చేపడుతున్నారు. కాగా.. ఈ హత్యలపై పోలీసులు ఎలాంటి సమాచారం ఇవ్వడంలేదు. అంతా గోప్యంగా ఉంచడం గమనార్హం.

ఆదిలాబాద్ రిమ్స్‌లో విషాదం

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వైద్య విద్యార్థుల మృతి

- ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన బైక్
- మహారాష్ట్రలో డిన్నర్ చేసి వస్తుండగా ఘటన
- స్వస్థలాలకు మృతదేహాల తరలింపు



నవతెలంగాణ–ఆదిలాబాద్ టౌన్

ఆదిలాబాద్ రిమ్స్‌లో ఎంబీబీఎస్ ఫైనల్ ఇయర్ చదువుతున్న ఇద్దరు విద్యార్థులు రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. ఎంబీబీఎస్ 2020 బ్యాచ్‌కు చెందిన యశ్వంత్ రెడ్డి, అమృతరాజ్, సాయి కిరణ్, చరణ్‌దీప్, బాలసాయి, డేవిడ్ రాజ్ మూడు ద్విచక్రవాహనాలపై ఆదివారం రాత్రి 7 నుంచి 8 గంటల మధ్యలో క్యాంపస్ నుంచి బయటకు వెళ్లారు. మహారాష్ట్రలోని యవత్మల్ జిల్లాలో ఓ దాబాలో డిన్నర్ చేశారు.

తిరుగు ప్రయాణమై ఆదిలాబాద్‌కు వస్తుండగా మహారాష్ట్రలోని పాండ్రకవడ సమీపంలో టోల్ ప్లాజా వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొట్టారు. ఈ ఘటనలో ఒకే వాహనంపై ఉన్న ఇద్దరి తలలకు తీవ్ర గాయాలయ్యాయి. డేవిడ్ రాజ్(21), బాలసాయి(23) అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ఘటన రాత్రి 12 గంటల సమయంలో జరిగింది.

పాండ్రకవడలో పోస్టుమార్టం.. రిమ్స్‌లో సంతాప సభ


విషయం తెలుసుకున్న రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, తోటి విద్యార్థులు సోమవారం ఉదయం ఘటన స్థలానికి చేరుకున్నారు. అక్కడి అధికారులతో మాట్లాడి పాండ్రకవడలోని ఆస్పత్రిలో మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం అంబులెన్స్ రిమ్స్‌కు తీసుకొచ్చారు. రిమ్స్‌లో వారి చిత్రపటాలు ఏర్పాటు చేసి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇద్దరి మృతదేహాలకు రిమ్స్ డైరెక్టర్, వైద్యులు పుష్పాంజలి ఘటించారు. అలాగే తోటి విద్యార్థులు, రిమ్స్ సిబ్బంది నివాళులర్పించారు.

మిన్నంటిన రోదనలు

డేవిడ్ రాజ్ తల్లిదండ్రులు కొడుకు మృతదేహంపై పడి గుండెలవిసేలా రోదించడం అందరినీ కంటతడి పెట్టించింది. చేతికి అందిన కొడుకు దూరమయ్యాడంటూ కన్నీటిపర్యంతమయ్యారు. తోటి స్నేహితులు సైతం తమ మిత్రులు దూరం అయ్యారన్న బాధను తట్టుకోలేకపోతున్నారు. అనంతరం మృతదేహాలను బంధువులకు అప్పగించి వారి స్వస్థలాలకు పంపించారు. డేవిడ్ రాజ్ వరంగల్ జిల్లా పరకాలకు చెందినవాడు కాగా, బాలసాయి విజయవాడ జిల్లా అవనిగడ్డకు చెందినవారు. ఇద్దరివీ పేద కుటుంబాలే. విజయవాడ నుంచి బాలసాయి కుటుంబీకులు సోమవారం రాత్రి రిమ్స్‌కు వచ్చి మృతదేహాన్ని తీసుకెళ్లారు. అప్పటి వరకు మార్చురీలో ఉంచారు.

హద్దులు దాటారు

- ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌పై సీపీఐ(ఎం) ఆగ్రహం
- కేరళ గవర్నర్ పదవికి ఆయన అనర్హులని వెల్లడి



తిరువనంతపురం : కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ తీరుపై సీపీఐ(ఎం) ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్నుకోబడిన రాష్ట్ర ప్రభుత్వంపై ఆయన తన నిరంతర రాజకీయ దాడులు, అస్థిర ప్రవర్తనతో అన్ని హద్దులనూ దాటారని ఆరోపించింది. "రాష్ట్రంలో రాజ్యాంగ యంత్రాంగం పతనానికి నాంది" అని ఆయన చేసిన ప్రకటన తాజా ఉదాహరణ అని వివరించింది. ఈ మేరకు సీపీఐ(ఎం) ఒక ప్రకటనను విడుదల చేసింది. దీని ప్రకారం.. రాష్ట్ర ప్రభుత్వంపై వచ్చే ఇలాంటి బెదిరింపులను రాష్ట్ర ప్రజలు పూర్తిగా తిరస్కరిస్తారు.

కేరళ, కాలికట్ విశ్వవిద్యాలయాల సెనేట్‌లలో నామినేట్ చేయబడిన సీట్లను ఆరెస్సెస్ నామినీలతో భర్తీ చేసి, ఈ విశ్వవిద్యాలయాల ఛాన్సలర్‌గా తన పదవిని దుర్వినియోగం చేసినందుకు గవర్నర్ విద్యార్థుల నుంచి నిరసనలను ఎదుర్కొంటున్నారు. శాంతియుతంగా నిరసన తెలిపే ప్రజాస్వామిక హక్కు విద్యార్థులకు ఉన్నది. ఈ నిరసనలకు గవర్నర్.. ముఖ్యమంత్రిపై నిందలు వేయాలని ఆయనపై అవమానకర వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగబద్ధమైన గవర్నర్ పదవిని కలిగి ఉన్న వ్యక్తి ప్రవర్తించడానికి ఇది మార్గం కాదు. అతను ఆ పదవిలో కొనసాగడానికి అనర్హుడని నిరూపించుకున్నాడు.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణమండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.



బుర్రా వెంకటేశంకు శుభాకాంక్షలు

- మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా నియమితులైన బుర్రా వెంకటేశంకు చేనేత కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు సోమవారం ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ అధ్యక్షులు ఎంవీ రమణ, చేనేత కార్మిక సంఘం గౌరవ సలహాదారు కూరపాటి రమేశ్ పాల్గొన్నారు.

నూతన పారిశ్రామిక వాడలకు భూమిని గుర్తించండి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నూతన పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేసేందుకు ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్)కు బయట, రీజినల్ రింగ్ రోడ్ (త్రిపుల్ఆర్)కు లోపల 500 నుంచి వెయ్యి ఎకరాల మేరకు భూములను గుర్తించాలని అధికారులను ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఆయా భూములు విమానాశ్రయాలు, జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులకు 50 నుంచి 100 కిలోమీటర్ల దూరంలోపే ఉండాలని కోరారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిపై సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి సీఎం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ పరిశ్రమల కోసం సేకరించేవి బంజరు భూములుగా ఉండడంతోపాటు సాగుకు యోగ్యం కానివిగా ఉండాలని స్పష్టం చేశారు. దీనివల్ల, రైతులకు నష్టం కలగదు, కాలుష్యం తక్కువగా ఉంటుంది, అభివృద్ధి వికేంద్రీకరణకు అవకాశముంటుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటివరకు రాష్ట్రంలో పరిశ్రమలకు కేటాయించిన భూములు, పారిశ్రామిక అవసరాలకు కాకుండా, ఆ భూములను ఉపయోగించకుండా ఉన్న వాటిపై పూర్తి వివరాలను అందజేయాలని ఆదేశించారు. పారిశ్రామిక వికేంద్రీకరణకు ప్రాధాన్యతనిస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు అనేక కంపెనీలకు గతంలో పెద్ద ఎత్తున భూములను కేటాయించారని అన్నారు. వాటిలో ఎన్ని పరిశ్రమలు ఏర్పాటు చేశారు, వాటి ప్రస్తుత పరిస్థితి ఏమిటి? అనే అంశాలపై పూర్తి నివేదిక సమర్పించాలని అధికారులను సీఎం ఆదేశించారు.

కాలుష్య రహిత పరిశ్రమలకు ప్రాధాన్యతనివ్వాలి

రాష్ట్రంలో కాలుష్య రహిత పరిశ్రమలకు ప్రాధాన్యత నివ్వాలని రేవంత్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్‌లోని నాచారం, జీడిమెట్ల, కాటేదాన్ తదితర పారిశ్రామిక వాడల విషయంలో ప్రత్యామ్నాయాలను సూచించాలని కోరారు. బల్క్ డ్రగ్ ఉత్పత్తుల కంపెనీల ఏర్పాటుకు చేపట్టాల్సిన చర్యలపై మధ్య ప్రాచ్య, యూరోపియన్ దేశాల్లో అమల్లో ఉన్న విధానాలపై అధ్యయనం చేయాలని చెప్పారు. రాష్ట్రంలోని తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో ప్రభుత్వ, నిరుపయోగ, బంజరు భూములను గుర్తించి పరిశ్రమల ఏర్పాటుకు ప్రాధాన్యతనివ్వాలని అన్నారు. ఇవి నివాస ప్రాంతాలకు దూరంగా ఉండాలన్నారు. దీనివల్ల ఆయా భూములకు ధరలు కూడా తక్కువగా ఉండడంతోపాటు భూసేకరణకు రైతులు కూడా సహకరిస్తారని వివరించారు. ఈ సందర్భంగా బాలానగర్‌లోని ఐడీపీఎల్ భూముల పరిస్థితిపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతి కుమారి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ కృష్ణ భాస్కర్, సీఎంవో అధికారులు వి శేషాద్రి, శివధర్‌రెడ్డి, షానవాజ్ కాసీం తదితరులు పాల్గొన్నారు.

కొత్త సీఎం కోసం తుగ్లక్ రోడ్ రెడీ

సీఎం నేమ్ ప్లేట్ ఛేంజ్, కొనసాగుతోన్న మరమ్మతులు

- బీఆర్ఎస్ పార్టీ ఆఫీసు వద్ద సెక్యూరిటీ తొలగింపు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశ రాజధాని ఢిల్లీలో తెలంగాణ సీఎం అధికారిక నివాసం తుగ్లక్ రోడ్ 23ని నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోసం అధికారులు సిద్ధం చేశారు. సీఎం కేసీఆర్ పేరుతో ఉన్న పాత నేమ్ ప్లేట్‌ను తొలగించి, ఆ స్థానంలో సీఎం రేవంత్ రెడ్డి పేరుతో కొత్త నేమ్ ప్లేట్‌ను పెట్టారు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ మూడు భాషల్లో సీఎం రేవంత్ పేరును ఏర్పాటు చేశారు. కాగా, కేంద్ర మంత్రి హోదాలో 2004 లో ఈ నివాసానికి మారిన కేసీఆర్, అనంతరం ఉద్యమ నేతగా, తెలంగాణ సీఎంగా దాదాపు 20 ఏండ్ల పాటు ఈ నివాసంలో ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడంతో కేసీఆర్ ఈ నివాసాన్ని ఖాళీ చేయక తప్పలేదు. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు చెందిన వస్తువులు, విలువైన సామాగ్రి ఇటీవలే తరలించడంతో... నూతన సీఎం కోసం ఢిల్లీ తెలంగాణ భవన్ అధికారులు మరమ్మతులు చేస్తున్నారు. తాజాగా సీఎం బంధువులు తుగ్లక్ రోడ్‌లో పలు పూజలు నిర్వహించినట్టు తెలిసింది. వారి ఆదేశాల ప్రకారం, సీఎం రేవంత్ పేరుతో బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు, మరమ్మతులు చేస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. అయితే నేడు సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్తున్నప్పటికీ, ఆయక తుగ్లక్ రోడ్ లో ఉంటారా?, ఢిల్లీ అధికారిక నివాసంగా కొనసాగిస్తారా? అనే అంశంపై ఇంకా క్లారిటీ రావాల్సి ఉంది.



(ఫైల్)

తనదైన ముద్ర

సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి భద్రత విషయంలో తనదైన ముద్ర వేస్తున్నారు. ఇప్పటికే సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా 'గ్రీన్ ఛానల్ సెక్యూరిటీ' (ట్రాఫిక్ బ్లాక్) వద్దని చెప్పారు. తన కాన్వాయ్ లో 15 వాహనాలుంటే, 9కి కుదిస్తూ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అలాగే ఢిల్లీలోనూ సెక్యూరిటీని తగ్గించారు. బీఆర్ఎస్ హయాంలో తుగ్లక్ రోడ్‌లోని సీఎం నివాసానికి ఒక్కో నెల చొప్పున నాలుగు పోస్ట్ లకు తెలంగాణ బెటాలియన్ (సుమారు 50 మంది పోలీసులు) కాపు కాసేవారు. సర్దార్ పటేల్ రోడ్‌లోని బీఆర్ఎస్ పార్టీ తాత్కాలిక కేంద్ర కార్యాలయం ప్రారంభం తర్వాత, మరిన్ని స్పెషల్ టీంలను గత ప్రభుత్వం ఢిల్లీలో మోహరించింది. ఇక వసంత్ విహార్‌లోని కొత్త భవనానికి భద్రతను పెట్టింది. దీనికి తోడు సీఎం సెక్యూరిటీ ఫోర్స్ అదనంగా ఉండేది. అయితే ఇప్పుడు, ఈ భద్రతను తగ్గించారు. తుగ్లక్ రోడ్ కోసం వచ్చే తెలంగాణ బెటాలియన్‌ను కూడా తాత్కాలికంగా రద్దు చేశారు. ఏపీ, తెలంగాణ భవన్ కోసం వచ్చిన టీంలోని ముగ్గురు జవాన్లు తుగ్లక్ రోడ్‌ని కాపుకాస్తుండగా, సీఎం సెక్యూరిటీలో నలుగురు భద్రతా సిబ్బందిని మాత్రమే ఢిల్లీలో పెట్టారు.

విద్యుత్‌రంగ కార్పొరేటీకరణ వద్దు

(మొదటిపేజీ తరువాయి)

ఆర్థికభారాన్ని పెంచేలా ఉండటం సరికాదన్నారు. విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) బహిరంగ విచారణల్లో ఈఆర్సీ ఎదుట చెప్తున్న మాటలు, అంకెలకూ, ఆ తర్వాత సమర్పిస్తున్న లెక్కలకు మధ్య భారీ అంతరం ఉంటున్నదనీ, ప్రణాళికల అంచనాలు పూర్తిగా మారిపోతున్నాయని చెప్పారు. హేతుబద్ధత లేని ఇలాంటి నిర్ణయాల వల్ల విద్యుత్ వినియోగదారులు తీవ్రంగా నష్టపోతున్నారని స్పష్టంచేశారు. ఛత్తీస్‌గఢ్ నుంచి వెయ్యి మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం చేసుకొని, ఆ తర్వాత వద్దన్నారనీ, ఫలితంగా రూ.300 కోట్ల పరిహారం చెల్లించాల్సి వచ్చిందన్నారు. ఇలాంటి తప్పుడు నిర్ణయాలకు విద్యుత్ వినియోగదారులు బాధ్యులు ఎలా అవుతారని ప్రశ్నించారు. అసలు ఇలాంటి నిర్ణయాలకు బాధ్యులు ఎవరో కూడా ఇప్పటి వరకు నిర్ధారణ కాలేదన్నారు. విద్యుదుత్పత్తిదారులకు సకాలంలో పేమెంట్స్ చేయకుంటే, వడ్డీ, జరిమానాలతో సహా చెల్లించాలని షరతులు పెట్టారనీ, అలా చెల్లింపులు చేయాల్సింది విద్యుత్ సంస్థలే తప్ప ప్రజలు కాదని తేల్చిచెప్పారు. ఆ వడ్డీలు, జరిమానాలు అంతిమంగా ప్రజలపైనే పడుతున్నాయని గుర్తుచేశారు. తెలంగాణ డిస్కంలు మూడేండ్లు వార్షిక ఆదాయ అవసరాల ప్రతిపాదనలు (ఏఆర్ఆర్) ఇవ్వలేదనీ, సుమోటోగా స్వీకరించాల్సిన ఈఆర్సీ కూడా తన విధినిర్వహణలో ఫెయిల్ అయ్యిందని చెప్పారు. రాజకీయపార్టీలు ఎన్నికలకు ముందు ఇచ్చే వాగ్దానాల అమల్లో ఈఆర్సీ భాగస్వామ్యం కావడం సరికాదన్నారు. ఆయా వాగ్దానాల అమలుపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీలు లభించేదాకా, వాటికి ఆమోదం తెలపడం సరికాదన్నారు. ఇలాంటి తప్పుడు నిర్ణయాల వల్లే డిస్కంలు ఆర్థికంగా కుప్పకూలుతున్నాయని తెలిపారు. విద్యుదుత్పత్తి సంస్థల మధ్య పోటీ ఉంటేనే, ధరలు నియంత్రణలోకి వస్తాయనీ, దానికి సోలార్ విద్యుత్ ధరల తగ్గుదలే ప్రత్యక్ష ఉదాహరణ అని చెప్పారు.

ఉత్పత్తి సంస్థల వద్ద ధర ఎక్కువుందని కొనుగోళ్లు ఆపేస్తే, ఫిక్సెడ్ చార్జీలు చెల్లించాల్సి వస్తున్నదనీ, తక్కువ ధర కరెంటు కంటే ఈ చార్జీలే అధికంగా ఉంటున్నాయని వివరించారు. సహజవాయువు (గ్యాస్) ఆధారిత విద్యుత్ ప్లాంట్ల నిర్మాణంలో కార్పొరేట్ సంస్థలు రూపాయల్లో పెట్టుబడులు పెడితే, డాలర్లలో చెల్లింపులు చేయడం ఏంటని ప్రశ్నించారు. బొగ్గు సరఫరాలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందనీ, ఫలితంగా విదేశీ బొగ్గు దిగుమతులు పెరిగాయని చెప్పారు. కానీ స్వదేశంలోని బొగ్గును ఆదానీ గ్రూపు సంస్థలు విదేశాలకు ఎగుమతి చేసి, అక్కడి నుంచి ఇక్కడకు దిగుమతి చేసుకుంటున్నట్టు చూపుతున్నాయనీ, ఇదేం న్యాయమని నిలదీశారు. వినియోగదారుల హక్కుల్ని కాపాడేలా, వారిపై ఆర్థికభారాలు లేకుండా ఎమ్‌వైటీ నిబంధనలు ఉండాలని కోరారు. ప్రయాస్ గ్రూప్ సభ్యులు ఎస్ శ్రీకుమార్ మాట్లాడుతూ ఎమ్‌వైటీ విశ్లేషణకు ఈఆర్సీ అతి తక్కువ సమయం కేటాయించిందనీ, దీనివల్ల అనేక విషయాలు మరుగునపడిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. డిస్కంలు సరైన ప్రణాళికలు రూపొందించాలనీ, దానికి అనుగుణంగా విద్యుతుత్పత్తి, ట్రాన్స్‌మిషన్ లైన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. అంచనాలు తలకిందులైతే వినియోగదారులపైనే ఆర్థిక భారాలు పడతాయని విశ్లేషించారు. ప్రయివేటు సంస్థల ప్రవేశం ఉన్నప్పుడు కాంపిటీటివ్ బిడ్డింగ్ ఉండాలనీ, దానివల్ల ధరలు తగ్గుతాయని అన్నారు. బహిరంగ విచారణలో డిస్కంలు, ట్రాన్స్‌కో, జెన్‌కో, సింగరేణి కాలరీస్, ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్‌టీసీసీఐ) ప్రతినిధులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తా : సీఎం పీఆర్వో విజయ్

- ఢిల్లీ టీయూడబ్ల్యూజే అభినందనలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ తెలుగు జర్నలిస్ట్‌లకు, తెలంగాణ ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తానని ముఖ్యమంత్రి ఢిల్లీ పీఆర్వో డి. విజయ కుమార్ అన్నారు. సీఎం ఢిల్లీ పర్యటనలు, ఇతర అంశాలపై మీడియాకు సమాచారం ఇవ్వడంతో పాటు, జర్నలిస్ట్‌ల సమస్యల పరిష్కారంలో తనవంతు పాత్ర పోషిస్తానన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ఢిల్లీలో ప్రజా సంబంధాల అధికారి(పీఆర్వో) గా నియమితులైన డి విజయ కుమార్ ను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) సోమవారం ఘనంగా సత్కరించింది. ఢిల్లీ తెలంగాణ భవన్ లోని గురజాడ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో విజయ్ కుమార్‌ని టీయూడబ్ల్యూజే అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే ఢిల్లీ అధ్యక్షులు నాగిళ్ల వెంకటేశ్ మాట్లాడుతూ యూనియన్ ఉపాధ్యక్షుడిగా ఉన్న విజయ కుమార్ సీఎం పీఆర్వోగా నియమితులు కావడం జర్నలిస్ట్‌లందరికీ శుభపరిణామం అన్నారు. ఢిల్లీలో జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఢిల్లీ జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు, ఆరోగ్యశ్రీ వర్తింపు అంశాలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం జనరల్ సెక్రటరీ తిరుపతి, కోశాధికారి కొండపల్లి శిరీష్ రెడ్డి మాట్లాడుతూ... ఢిల్లీలో తెలుగు మీడియాలో సుదీర్ఘంగా పని చేసిన అనుభవం, జర్నలిస్టుల సమస్యలు తెలిసిన విజయ కుమార్‌కు సీఎం పీఆర్వోగా బాధ్యతలు ఇవ్వడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. విజయ్ పిఆర్వో పదవిలో రాణించాలని, దానికి అందరం సహకరిస్తామని అభినందనలు తెలిపారు.



యువత అవకాశాలను వినియోగించుకోవాలి

- టీటీఏ ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-కాజీపేట

తెలంగాణాలో ఉద్యోగాల భర్తీకి తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టీటీఏ) నిర్వహిస్తున్న జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం క్వాడ్రంట్ ఆఫీస్, ఐటీ సెజ్ మడికొండలో తెలంగాణ అమెరికన్ తెలుగు అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణలో ఉద్యోగాల భర్తీకి తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టీటీఏ) జాబ్ మేళా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ జాబ్ మేళాలో పాల్గొంటున్న 35 కంపెనీలు సుమారు 1500 నుంచి 2000 వరకూ ఉద్యోగాలు ఇచ్చే అవకాశం ఉంది. వరంగల్‌లో ఉన్న క్వాడ్రంట్ టెక్నాలజీస్ సంస్థలో జాబ్ మేళాలో టెక్ మహీంద్రా, జెన్ పాక్ట్, క్వాడ్రంట్ టెక్నాలజీస్, థ్రిమిర్ సాఫ్ట్ వేర్, కారా, వన్ స్టాప్, టాటా డ్రైవ్, అపోలో మెడ్ స్కిల్స్, వరుణ్ మోటార్స్, వీ3 టెక్ సొల్యూషన్స్ వంటి కంపెనీలు ఈ మేళాలో పాల్గొన్నాయి. యువతలో నైపుణ్యాలను వెలికి తీసేందుకు, యువతకు ప్రభుత్వ, ప్రయివేటు రంగ సంస్థల్లో స్థానికంగా పెద్ద సంఖ్యలో ఉపాధి ఆకాశాలు కల్పించేందుకు ఈ జాబ్ మేళాలు ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, మాజీ కార్పొరేటర్లు ఏ.నాగరాజు, గుంటి కుమారస్వామి, ఎంపీ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్టాఫ్ నర్సు పరీక్ష ఫలితాలు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ స్టాఫ్ నర్సు ఉద్యోగ పరీక్ష ఫలితాలను టీఎస్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు(ఎంహెచ్ఎస్ఆర్‌బీ) విడుదల చేసింది. మొత్తం 5,204 పోస్టులకు ఆగస్టు 2న కంప్యూటర్ ఆధారిత పరీక్ష నిర్వహించగా.. దాదాపు 40 వేల మంది పరీక్షలను రాశారు. తాజాగా ఈ పరీక్ష తుది కీతో పాటు ఫలితాలను బోర్డు విడుదల చేసింది. తమ అధికారిక వెబ్‌సైట్‌లో ప్రాథమిక జాబితాను అందుబాటులో ఉంచినట్టు తెలిపింది. అభ్యర్థులు పొందిన పాయింట్లపై అభ్యంతరా లను ఈ నెల 20లోపు ఆన్‌లైన్‌లో తెలపవచ్చని సూచించారు. పరీక్ష నిర్వహణ తర్వాత ఆర్థికశాఖ మంజూరు చేసిన 1,800 పైగా పోస్టులను కూడా ఈ ఫలితాలతో భర్తీ చేయాలని బోర్డు నిర్ణయించిన విషయం విదితమే. దీంతో ఈ మారు 7,094 పోస్టులు భర్తీ కానున్నాయి.

చేనేత పథకాలను పునరుద్ధరిస్తాం : మంత్రి తుమ్మల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

చేనేత పథకాలను పునరుద్ధరిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలోని తన చాంబర్‌లో చేనేత సమస్యలపై పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చేనేతల అభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు లేకుండా నిధులు కేటాయిస్తామని తెలిపారు. నూతన పథకాలు కూడా రూపొందిస్తామని హామీ ఇచ్చారు. తనను కలిసిన పద్మశాలి సంఘం నాయకులకు వివిధ జిల్లాల నుండి చేనేత సహకార సంఘం నాయకులతో పాటు చేనేత జౌళి శాఖ కమిషనర్ ఆలుగు వర్షిని , డైరెక్టర్ శ్రీనివాసరావులతో సమీక్ష సమావేశం నిర్వహించి అప్పటికప్పుడే సంఘాలు ఇచ్చిన వినతి పత్రాలను పరిశీలించి ఆ సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకర్ రావు, ప్రధాన కార్యదర్శి కమ్మర్ల మురళి, అఖిల భారత పద్మశాలి యువజన విభాగం జాతీయ ఇన్‌చార్జి అవ్వారి భాస్కర్‌లు మాట్లాడుతూ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు. గత ప్రభుత్వ పథకాలను యథావిధిగా కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో అఖిలభారత పద్మశాలి ఇంజనీరింగ్ విభాగం జాతీయ అధ్యక్షులు పుట్ట పాండురంగయ్య, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు పెద్ద జగదీష్, రాపోలు జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.





బెల్టుషాపులపై ఉక్కు పాదం

నిషేధం దిశగా సర్కార్ అడుగులు

- క్షేత్రస్థాయిలో లెక్కలు తీస్తున్న సిబ్బంది
- త్వరలో విధానపరమైన నిర్ణయం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో విచ్చల విడిగా నడుస్తున్న బెల్టు షాపులపై ఉక్కు పాదం మోపేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టిన హామీ మేరకు బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధించాలనే దిశగా అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ఇచ్చిన ఆదేశాలతో ఎక్సైజ్ శాఖ అధికారులు దూకుడు పెంచారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని బెల్ట్ షాపులున్నాయి? వాటిని పూర్తిగా నిషేధించడం వల్ల ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయి? తదితర అంశాలపై అబ్కారి శాఖ ఇచ్చే నివేదిక అధారంగా త్వరలో సర్కార్ విధాన పరమైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. .

రాష్ట్రంలో 2,620 మద్యం దుకాణాలు, వెయ్యికి పైగా బార్లు, క్లబ్బులు, టూరిజం హెూటళ్లు ఉన్నాయి. 12,769 గ్రామ పంచాయతీలుండగా...ఒక్కో గ్రామంలో అనధికారికంగా 5 నుంచి 10 వరకు బెల్ట్ షాపులున్నాయి. మొత్తంగా చూస్తే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు లక్షకు పైగా బెల్ట్ షాపులుంటాయని గణాంకాలు చెబుతున్నాయి. గ్రామాల్లో కిరణా షాపులు, కిళ్లీ కొట్లు, బెల్ట్ షాపులకు నిలయాలుగా మారాయి. మద్యం దుకాణాల్లో ప్రభుత్వం సూచించిన నిర్దేశిత సమయంలో లిక్కర్ అమ్ముతుండగా, బెల్ట్ షాపుల్లో మాత్రం 24 గంటల పాటు అమ్ముతున్నారు. ఫలితంగా తాగుడుకు బానిసలయ్యే వారి సంఖ్య భారీగా పెరిగి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బెల్టు షాపులను మూసేస్తామని ఎన్నికల ముందు ఆ పార్టీ నేతలు అనేక సభల్లో చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీల్లో రెండు గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వం అదే క్రమంలో బెల్ట్ షాపులపై నిషేధాన్ని కూడా పకడ్బందిగా అమలు చేయాలనే ఆలోచనతో కసరత్తు ప్రారంభించింది. సంబంధిత అంశాలపై అబ్కారి శాఖ క్షేత్ర స్థాయిలో వివరాలు సేకరించే పనిలో నిమగ్నమైంది. ఒకే సారీ నిషేధాన్ని అమలు చేయాలా? దశల వారీగా అమలు చేయాలా? అనే దానిపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. బెల్టుషాపుల మూసివేతను నిబద్ధతతో అమలుపరుస్తే లక్షలాది కుటుంబాలకు మేలు జరిగే అవకాశం ఉందనే డిమాండ్ సర్వత్రా వ్యక్తం అవుతోంది. .


25 శాతం తగ్గనున్న ఆదాయం

రాష్ట్రం ఏర్పడిన తొలి ఏడాదైన 2014లో మద్యం ద్వారా ఖజానాకు రూ. 10,863 కోట్లు సమకూరగా, అ తర్వాత ఏడాది రూ.12,500 కోట్ల మార్కును దాటింది. వరుసగా పెరుగుదల రేటును నమోదు చేసుకుంటూ 2021లో రూ.30 వేల కోట్లు, 2022లో రూ.36 వేల కోట్లకు చేరింది. ఈ రకంగా రాష్ట్ర ఖజానాకు మద్యం ఆదాయమే ప్రధాన ఆదాయ వనరుగా మారింది. గత పదేండ్లలో దాదాపు రూ.2.5లక్షల కోట్లకు పైగా ఆదాయం ఈ విభాగం నుంచే సర్కారుకు వచ్చింది. ఈ నేపథ్యంలో బెల్ట్ షాపులను రాష్ట్రంలో పూర్తిగా ఎత్తివేస్తే 25 శాతానికి పైగా ఆదాయం తగ్గే అవకాశం ఉంది. ఈ లోటును ఏ విధంగా భర్తీ చేసుకోవాలనే అంశంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నట్టు సమాచారం. ఆదాయం తగ్గినా ప్రజలకిచ్చిన మాట మేరకు బెల్ట్ షాపుల పూర్తి నిషేధం వైపు అడుగులు వేయాలనే ప్రభుత్వ సూత్రప్రాయ నిర్ణయానికి ప్రభుత్వం వచ్చిందని తెలుస్తోంది.

ఆరు గ్యారంటీల అమలే లక్ష్యం

ప్రతి అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా శ్వేత పత్రం

- నిర్దిష్టమైన గణాంకాలు ఉండాలి..
- వచ్చేసారి నుంచి శాఖల వారీగా సమీక్ష : పాలేరు నియోజకవర్గం, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామని రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మంలోని నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై మంత్రి సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రజలు ఆశయాల మేరకు, వారి నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయమని తెలిపారు. ప్రతి అంశంలో రాష్ట్ర వ్యాప్తంగా శ్వేత పత్రం విడుదల చేస్తామన్నారు. అధికారులు తమ శాఖలకు సంబంధించి కచ్చితమైన లెక్కలు ఇవ్వాలని చెప్పారు. పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, రోడ్లు భవనాలు, డబుల్ బెడ్ రూమ్, వైద్యం, రిజిస్ట్రేషన్, ఎక్సైజ్ శాఖల పనులపై సమీక్ష చేశారు. మిషన్ భగీరథ ద్వారా క్షేత్ర స్థాయిలో ఎంత మంది ప్రజలు, ఎన్ని గహాలకు తాగునీటి సరఫరా చేస్తున్నది నివేదిక సమర్పించాలన్నారు. విద్యుత్ ఎన్ని గంటలు ఇస్తున్నది తెలపాలని సంబంధిత అధికారులకు సూచించారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు స్థల కేటాయింపు, ఫ్యాకల్టీ, పూర్తి స్థాయిలో కళాశాల నడిచేటట్టు చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ హైవే ద్వారా చేపడుతున్న ప్రాజెక్టుల పురోగతి, సమస్యలు, నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు.

సీతారామ ప్రాజెక్టు కింద 2 ప్యాకేజీల పనులు జరుగుతున్నట్టు అధికారులు తెలిపారు. అవసరం లేని చోట భూసేకరణ చేస్తే పనికివచ్చే భూములను ఉంచి, మిగతా భూములు చుట్టుపక్కల గ్రామాల నిరుపేదలకు పంపిణీ చేయాలని సూచించారు. మున్నేరు వాగు నుండి లిఫ్ట్ లేకుండా, గ్రావిటీతో సీతారామ ప్రాజెక్టుకు నీరు వెళుతుందా.. లేదా ప్రణాళిక చేయాలన్నారు. పాలేరు లింక్ కెనాల్ భూసేకరణకు రైతులతో మాట్లాడి పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని, రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గంలో 7/24 వైద్యాధికారులు అందుబాటులో ఉండేలా, ప్రభుత్వ వైద్యశాలలపై ప్రజలకు నమ్మకం కలిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం గ్రామాల్లో బెల్ట్ షాపులు లేకుండా చూడాలన్నారు. నగరానికి చుట్టుపక్కల జరిగిన రిజిస్ట్రేషన్లను పరిశీలించాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్థిక వ్యవస్థను అతికొద్ది రోజుల్లో గాడిలోకి తెస్తామని, వేతనాలు 1-5వ తేదీలోగా ఇచ్చేలా చర్యలు చేపడతామని అన్నారు. 50 శాతానికి పైగా పురోగతిలో ఉన్న పనులను పూర్తి చేయాలని, మంజూరయిన పనులు పున్హ సమీక్షించి, ప్రాధాన్యత ప్రకారంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అందరం కలిసి ప్రజలకు మంచి చేసినదే నిజమైన పరిపాలన అని స్పష్టంచేశారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్, అదనపు డీసీపీ ప్రసాదరావు, జిల్లా అధికారులు, డివిజన్, పాలేరు నియోజకవర్గ మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఇలా ఎలా చేశారు?

(మొదటిపేజీ తరువాయి)

లేదని తప్పించుకోవాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ప్రజా ధనాన్ని వృథా చేసి, ప్రాజెక్టు కూలిపోవటానికి కారణమైన వారినెవ్వరినీ వదిలిపెట్టబోమని ఆయన తెలిపారు. మేడిగడ్డ ఘటనపై పూర్తి స్థాయి సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను కట్టిన ఏజెన్సీలను కూడా పిలిచి మాట్లాడాలనీ, తప్పు చేసిన వారు తప్పించుకోవాలని చూస్తే చట్ట పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఇదీ జరిగింది..!

మేడిగడ్డ బ్యారేజీలో కుంగిన ప్రాంతాన్ని, దెబ్బతిన్న పియర్స్‌ను పునరుద్ధరించే పని తమది కాదని నిర్మాణ సంస్థ ఎల్అండ్‌టీ ఇటీవల స్పష్టం చేసింది. దానికి అయ్యే మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందనీ, అందుకోసం అనుబంధ ఒప్పందం చేసుకుంటేనే ముందుకెళ్తామని పేర్కొంది. బ్యారేజీ కుంగినప్పుడు నిర్వహణ గడువు ఇంకా ఉందనీ, పునరుద్ధరణకు అయ్యే ఖర్చు మొత్తం నిర్మాణ సంస్థే భరిస్తుందని ప్రాజెక్టు ఇంజినీర్లు అధికారికంగా ప్రకటించారు. నిర్మాణ సంస్థ కూడా ఈ మేరకు ప్రకటన చేసింది. తాజాగా ఇందుకు భిన్నంగా లేఖ రాయడం, దీనిపై తదుపరి చర్య తీసుకోవాలని సంబంధిత ఇంజినీర్ ఇన్ చీఫ్(ఈఎన్‌సీ) కింది స్థాయి ఇంజినీర్లకు ఆ లేఖను పంపడం చర్చనీయాంశంగా మారింది. బ్యారేజీ కుంగిన చోట పియర్స్, పునాదికి ఏం జరిగిందో తెలుసుకోవటానికి ఆ ప్రాంతంలోకి నీరు రాకుండా మళ్లించేందుకు కాపర్ డ్యాం నిర్మాణం చేపట్టాల్సి ఉంది. ఆ నిర్మాణానికి రూ. 55.75 కోట్లు ఖర్చవుతుందనీ, ఈ మొత్తానికి ఒప్పందం చేసుకోవాలని కోరుతూ ఎల్అండ్‌టీ ఈ నెల 2న కాళేశ్వరం ఎత్తిపోతల ఈఎన్‌సీ(రామగుండం) వెంకటేశ్వర్లుకు లేఖ రాసింది. ఈ లేఖను ఈ నెల 5న సంబంధిత ఎస్ఈకి పంపి, అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఈఎన్‌సీ సూచించారు. దెబ్బతిన్న బ్లాక్‌ను, పియర్స్‌ను పునరుద్ధరించటానికి సుమారు రూ.500కోట్ల వరకు ఖర్చు కావొచ్చని నీటిపారుదల శాఖ ప్రాథమికంగా పేర్కొంటూ వచ్చింది.మరో వైపు కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో కుంగుబాటుకు గురైన మేడిగడ్డ(లక్ష్మి) బ్యారేజీకి సంబంధించిన పూర్తి వివరాలివ్వాలని నీటిపారుదల శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఆదేశించిన సంగతి తెలిసిందే. ఆ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి సీఎం, ఆదివారం తన నివాసంలో ఇంజినీర్లతో సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వం హయాంలో కొత్తగా నిర్మించిన ప్రాజెక్టులు, వాటికి చేసిన ఖర్చుల వివరాలను అందజేయాలని సూచించారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై వాస్తవాలను తేల్చేందుకు జ్యుడిషియల్ విచారణ చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిసింది.

నవతెలంగాణ
7
ఎల్బీనగర్ - మహేశ్వరం - చార్మినార్
మంగళవారం | డిసెంబర్ 19, 2023 | www.navatelangana.com

గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-బడంగ్‌పేట్

బడంగ్‌పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ గెస్ట్ లెక్చరర్ పోస్టు కోసం దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రాధిక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ వారి అనుమతి మేరకు కామర్స్ డిపార్ట్మెంట్‌లో ఒక పోస్ట్ గెస్ట్ లెక్చరర్ కోసం మంజూరు చేయడం జరిగిందన్నారు. కావున ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.సంబంధిత సబ్జెక్టులో 55 శాతం మార్కులు, ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు అర్హత అని, అలాగే నెట్,సెట్,పీహెచ్.డి అర్హతలు గల వారికి ప్రథమ ప్రాధాన్యం కల్పిస్తామని, బోధన అనుభవం ఉన్నా అదనపు మార్కులు ఉంటాయని తెలిపారు. కమిషనర్ ఆదేశం నియమాల ప్రకారం పనిచేయవలసి ఉంటుందని తెలిపారు. ఇంటర్వ్యూ సమయంలో ఒరిజినల్ సర్టిఫికెట్స్ చూపించవలసి ఉంటుందన్నారు. దరఖాస్తులు తేదీ 20.12.2023 సమయం 4 గంటల లోపు కళాశాల కార్యాలయంలో ఇవ్వవలసి ఉంటుందని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

అనారోగ్యంతో ఉన్న వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-ధూల్ పేట్

అనారోగ్యంతో ఇంట్లో ఉంటున్న ఒక వ్యక్తి అదృశ్యమైన సంఘటన మంగళ్ హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ రవి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మంగళ్ హాట్ గుఫానగర్ ప్రాంతానికి చెందిన అంబు పాపుడేవాలే, పి. సత్యనారాయణ దంపతులు. సత్యనారాయణకు గత కొంతకాలంగా అనారోగ్యం ఏర్పడడంతో ఇంట్లోనే ఉంటున్నాడు. భార్య పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది. ఈనెల 15వ తేదీ సాయంత్రం వాళ్ళ కూతురు స్కూల్ నుంచి ఇంటికి వచ్చిన తర్వాత టీ తాగి బయటికి వెళ్లి వస్తానని సత్యనారాయణ బయటికి వెళ్లాడు. సాయం త్రం భార్య ఇంటికి వచ్చిన తర్వాత ఎంత చూసినా భర్త సత్యనారాయణ ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్కల వాకాబు చేశారు. బంధు మిత్రులను అడిగినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వ్యక్తి జాడ తెలిస్తే పీఎస్‌కు సమాచారం అందించాలని కోరారు.

అభివృద్ధిలో దూసుకపోతున్న బడంగ్‌పేట్



- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో దూసుకపోతున్నదని మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. బాలాపూర్‌లోని 15,16వ డివిజన్లలో జరుగుతున్న సీసీ రోడ్లు నిర్మాణ పనులను సోమవారం డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్,ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డిలతో కలిసి మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అన్ని డివిజన్లలో నివాసం ఉండే ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన కోసం తమ వంతు కషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా రోడ్లు డ్రయినేజీలు విద్యుత్ దీపాలు మిషన్ భగీరథ పథకంలో ఇంటింటికీ తాగునీటి సౌకర్యం తదితర అనేక అభివద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, డీఈఈ జ్యోతి రెడ్డి, కార్పొరేటర్ బండారి మనోహర్, ఎర్ర జైహింద్ నాయకులు బాల్ లింగని జంగయ్య, ఏఈఈ వినీల్ గౌడ్, అధికారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ ముఠాలను అణచివేస్తాం

- సమాజంలో మత్తు పదార్థాలకు స్థానం లేదు
- రాచకొండ సీపీ సుధీర్ బాబు



నవతెలంగాణ-నాగోల్

రాచకొండ కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ రవాణా, వినియోగం మీద ఉక్కు పాదం మోపుతామని రాచకొండ సీపీ సుధీర్ బాబు పేర్కొన్నారు. సోమవారం బండ్లగూడలోని జీఎస్ఐ ఆడిటోరియంలో ఎన్డీపీఎస్ కేసుల ప్రొసీజరల్ ఎక్సలెన్స్ సెమినార్, వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్, పై స్థాయి అధికారులకు నిషేధిత డ్రగ్స్ కేసుల విచారణకు ఉపకరించే హ్యాండ్ బుక్ మాన్యువల్ అందించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ నిషేధిత మత్తు పదార్థాల వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపురుగు వంటిదని, డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని అనారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ రవాణా, వినియోగం అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెక్ పోస్టుల వద్ద క్రమం తప్పకుండా చేస్తున్న తనిఖీలతో పాటు, ప్రత్యేక ఎస్ఓటి బందాలు ఏర్పాటు చేసి చేపడుతున్న ఆపరేషన్ల ద్వారా ఎన్నో గంజాయి, ఓపియం, హెరాయిన్ వంటి ఇతర నిషేధిత డ్రగ్స్ సరఫరా ముఠాలను పట్టుకొని కేసులు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాలను అణచివేయాలని, వారి మీద పీడీ చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు. తెలిసీ తెలియక మత్తు పదార్థాల బారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని, యువత శారీరక మానసిక ఆరోగ్యాన్ని మత్తు పదార్థాలు విచ్ఛిన్నం చేస్తున్నాయని కమిషనర్ అన్నారు. నిషేధిత డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సూచించారు. మత్తు పదార్థాల రవాణా మీద ఎన్నో దాడులు చేస్తున్నామని, ఎంతో మందిని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నామనిపేర్కొన్నారు. యువతలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల పట్ల అవగాహన కల్పించేలా కళాశాలల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీ డి.జానకి, మహేశ్వరం డీసీపీ శ్రీనివాస్, ఎస్ఓటి డీసీపీ గిరిధర్, ఎల్బీ నగర్ డీసీపీ సాయి శ్రీ, ఎస్ఓటి డీసీపీ మురళీధర్, ఇతర ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.



ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించకుండా వ్యాపారం చేసుకోవాలి

- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

నవతెలంగాణ-ఎల్బీనగర్

కొత్తపేట రైతుబజార్ సర్వీస్ రోడ్డులో సోమవారం ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ఎల్.బి.నగర్ ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నవీన్ రెడ్డితో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ వీధి వ్యాపారం చేసుకునే వర్తకులు వ్యాపారం చేసుకునే పనిలో భాగంగా రోడ్డు మీద పోయే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తెలిపారు. ట్రాఫిక్ విషయంలో ప్రజలు పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయడం వల్ల స్థానిక పోలీసులు మీ మీద చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కావున ఒక క్రమపద్ధతిలో వ్యాపారం చేసుకోవాలని తెలిపారు.మీరు ఇబ్బందులు పడకండి...ప్రజలను ఇబ్బందులు పెట్టకండి అని కోరారు.ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ జితేందర్ రెడ్డి,కొత్తపేట రైతు బజార్ ఈ.ఓ.స్రవంతి, పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.

అంధకారంలో ఉప్పుగూడ అర్యుబీ బ్రిడ్జ్



- ఆందోళనలో వాహనదారులు, పాదచారులు

నవతెలంగాణ - ధూల్ పేట్

ఉప్పుగుడ రైల్వే అండర్ బ్రిడ్జి(అర్యుబీ) అంధకారంలో కమ్ముకుంది. గత వారం రోజులకు పైగా అండర్ బ్రిడ్జి రహదారి లైట్లు వెలగక పోవడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. రాత్రి సమయంలో లైట్లు లేకపోవడంతో అక్కడే కొందరు మద్యం సేవించడం, అల్లరి చేష్టలు చేస్తున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని పలువురు వాపోతున్నారు. దీంతో ఆ మార్గం గుండా వెళ్ళడానికి రాత్రి సమయంలో జంకుతున్నారు. అధికారులు స్పందించి లైట్లు వేయాలని, పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని కోరుతున్నారు.

మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా అరెస్టు



నవతెలంగాణ-హయత్ నగర్

ట్రావెల్స్ మాటున గసగసాల గడ్డి(మత్తు పదార్థాలు) రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు సరఫరా చేస్తున్న అంతరాష్ట్ర ముఠాను మల్కాజిగిరి ఎస్ఓటీ పోలీసులు, కుషాయిగూడ పోలీసులు సంయుక్తంగా కలిసి అట్టి నిందితులను అరెస్ట్ చేశారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలోని శివారు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టామని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు హెచ్చరించారు. సోమవారం ఎల్బీనగర్‌లోని సీపీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివరాలను తెలిపారు. రాజస్థాన్ రాష్ట్రం భోద్‌పూర్ జిల్లాకు చెందిన శశిపాల్ బిష్ణోయ్,మదన్ లాల్ బిష్ణోయ్‌లు కలిసి అధిక డబ్బు కోసం ట్రావెల్స్ మాటున మత్తు పదార్థాలు రాజస్థాన్ నుంచి హైదరాబాద్ నగరానికి వారి పరిచయస్తులతో అమ్మకానికి వచ్చేవారు. శశిపాల్ బిష్ణోయ్ కొంపల్లిలో ఉంటూ ఏడాది క్రితం జీవీఆర్ ట్రావెల్స్‌లో ఆఫీస్ అసిస్టెంట్ గా పనిచేసేవాడు. మదన్ లాల్‌తో ఏర్పడిన పరిచయం వల్ల స్ట్రా సరఫరా చేసే డీలర్‌తో పరిచయం చేసుకుని రాజస్థాన్ నుంచి హైదరాబాద్ నగరానికి తెలిసిన వారికి డిసెంబర్31న పబ్‌లలో మత్తుపదార్థాలు సరఫరా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్న వారిద్దరూ కుషాయిగూడలోని ఏఎస్ రావు నగర్‌లో ట్రావెల్స్ బస్సులో అనుమానస్పదంగా కనిపించారు. దాంతో వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

3.5కేజీల ఓపియం, 45గ్రాముల గసగసాల పొడి, రూ. 2,80,500నగదు, ఒక ద్విచక్ర వాహనం, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం వాటి విలువ రూ. 56 లక్షలు ఉంటుందని సీపీ తెలిపారు. ఆయన వెంట మల్కాజిగిరి1,2 ఎస్ ఓ టీ డీసీపీలు గిరిధర్, సూర్యనారాయణ, కుషాయిగూడ ఏసీపీ వాసు,ఎస్ఓటీ ఇన్‌స్పెక్టర్ రాములు,కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



దోమల నివారణ చర్యల్లో నిర్లక్ష్యం వద్దు

- కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్

నవతెలంగాణ- నాగోల్

మూసీ నది సమీపంలో ఉన్న నాగోల్ డివిజన్‌లో విపరీతమైన దోమల బెడద ఉందని, దీంతో దోమల నివారణ చర్యలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణా సురేంద్రనాథ్ యాదవ్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం నాగోల్ వార్డు కార్యాలయంలో ఎంటమాలజీ, ఏఎల్ఓ శాఖల అధికారులు, సిబ్బందితో కార్పొరేటర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాగోల్ డివిజన్ సమీపంలో మూసీ నది ఉండడం, దీంతో పాటు డివిజన్‌లో మూడు చెరువులు ఉన్నాయని వాటితో డివిజన్‌లో దోమల బెడద పెరిగిపోతుందని వారు పేర్కొన్నారు. దాంతో పెరిగిపోతున్న దోమల వల్ల డివిజన్ ప్రజలు పలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని వెంటనే సంబంధిత అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా నిత్యం ఫాగింగ్ జరిపే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఏఎల్ఓ అధికారులు కూడా క్రిమి కీటకాలకు తావు లేకుండా ప్రజలందరికీ స్వచ్ఛమైన నీటిని అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

ఘనంగా తానా అమ్మా నాన్న గురువు పద్యార్చన



నవతెలంగాణ-సిటీబ్యూరో

జైపూర్ కాలనీ అజయ్ నగర్‌లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా తానా అమ్మ నాన్న గురువు పద్యార్చన జరిగిందని స్కూల్ ప్రిన్సిపాల్ కె.ప్రేమానంద చారి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ చిగురుముల్ల శ్రీనివాస్ నిర్వహిస్తున్న శాంతి సద్భావన యాత్రలో భాగంగా తానా అమ్మానాన్న గురువు శతక పద్యాలు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తానా అధ్యక్షులు శంగవరపు నిరంజన్ తానా పూర్వ అధ్యక్షులు జయ శేఖర్ తాలూరి తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 10 లక్షల మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు. దీనిలో భాగంగా కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు చిగురుముల్ల శ్రీనివాస్ రచించిన అమ్మశతకం, నాన్న శతకం, గురు శతకాలలోని పద్యాలను కంఠస్థం చేసి 60 మంది విద్యార్థులు గానం చేశారు. ఈ సందర్భంగా ప్రమాణచారి మాట్లాడుతూ విద్యార్థులు పెద్దల పట్ల చిన్నప్పటి నుంచి గౌరవం పెంచుకోవాలన్నారు. శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ చైర్మెన్ షరీఫ్ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే పిల్లలకు తల్లిదండ్రులు పెద్దలను గౌరవించాడం నేర్పాలని అన్నారు. ఈరోజు బాలలే రేపటి పౌరులని వారిని దేశానికి ఉపయోగపడే విధంగా సమాజానికి అందించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పి. జైపాల్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ కే. ఉమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగించుకోవాలి



నవతెలంగాణ-సంతోష్ నగర్

ఉచిత వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగించుకోవాలని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. సోమవారం సైదాబాద్ డివిజన్ పరిధిలోని ముస్లిం సోదరులు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వైద్యుల నేతృత్వంలో వైద్య సిబ్బంది ఆరోగ్య శిబిరాన్ని చేపట్టారు. ఉచిత వైద్య సేవలు సౌజన్యంతో ఉచిత వైద్యం శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే, కార్పొరేటర్, కమిటీ సభ్యులు వైద్య అధికారుల చే శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో స్థానిక ప్రజలు కోసం హెల్త్ క్యాంప్ నిర్వహించి తదితర, వైద్య బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. స్థానిక నాయకులు పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ సంక్షేమం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామని అందులో భాగంగానే ప్రజలకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. సమాజ సేవలో భాగంగా ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముందుకు రావాలని కోరారు, ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ముస్లిం సోదరులు, నాయకులు, పెద్దలు, యువకులు, కార్యకర్తలు, అభిమానులు, సభ్యులు, వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆక్సిజన్ పార్క్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-చైతన్యపురి

ఆర్కేపురం డివిజన్‌లోని చిత్రలేవట్ కాలనీలో గల పార్క్‌లో నిరూపయోగంగా ఉన్న స్థలంలో ఆక్సిజన్ పెంచే మొక్కలు పెంచాలని చీఫ్ హార్టికల్చర్ ఆఫీసర్ సునందకు బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ సూచనలు చేశారు. సోమవారం హార్టికల్చర్ అధికారులతో కలిసి నగేష్ ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు పార్కులోని ఖాళీ స్థలంలో మొక్కల పెంపకం, కుక్కల సంచారాన్ని నివారించాలని, మొక్కల సంరక్షణకు, పార్కులో ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండేలా చూడాలని, పర్యావరణ బెంచీల ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. అధికారులు ఎస్టిమేషన్ వేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షుడు లింగారెడ్డి, ఎల్బీనగర్ సర్కిల్ హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్ రావు, మేనేజర్ సత్యనారాయణ, పావని, పార్కు కాంట్రాక్టర్ జెర్సీ పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో భూతరాజు సతీష్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - హస్తినాపురం



హస్తినాపురం డివిజన్ విశ్వేశ్వరయ్య ఇంజనీర్స్ కాలనీ చెందిన భూతరాజు సతీష్ జన్మదిన వేడుకలను కీర్తన ఫౌం డేషన్ అనాథాశ్రమంలో వారి కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసిన అనంతరం పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాథాశ్రమంలో మానసిక దివ్యాంగుల మధ్య పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని,తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ సతీష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.వి.పి.డి.ఎస్ మార్కెటింగ్ సభ్యులతో పాటు పలువురు కాలనీ వాసులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి : సీఐటీయూ



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు, బిల్లులు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ అన్నారు. పెండింగ్ వేతనాలు,ప్రతి సంవత్సరం దసరాకు కు ఇచ్చే దుస్తులు, సబ్బులు, నూనెలు, చెప్పుల బిల్లులు కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నాయని, వాటిని వెంటనే ఇవ్వాలని కోరుతూ అబ్దుల్లాపూర్‌మెట్ ఎంపీడీవో మమతాబాయికి సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పుల నరసింహ మాట్లాడుతూ వచ్చే జనవరి నెలతో సర్పంచుల పదవీకాలం ముగుస్తున్నందుగా ఆలోపే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాలు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కార్మికుల సమస్యలను గుర్తించి కనీస వేతనం అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆలాగే గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ప్రభాకర్, లక్ష్మయ్య, జ్యోతి,యాదమ్మ తదితరులు పాల్గొన్నారు



రోడ్డు విస్తరణ చేపట్టాలని వినతి

నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ గ్రామం 13 వార్డులో ల్యాండ్ మార్క్ కాలనీలోని స్నేహపురి కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిని, కొద్దీ మేర పొడిగించి రోడ్డు విస్తరణ చేపట్టాలని స్నేహపురి కాలనీ వాసులు తుర్కయంజాల్ మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డికి, వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్‌లకు సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్‌లు సానుకూలంగా స్పందించి రాబోయే బడ్జెట్ సమావేశంలో ఈ పనులకు ఆమోదం తెలిపి పనులు చేపడుతామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొక్క వంశీధర్ రెడ్డి, స్నేహపురి కాలనీ అధ్యక్షులు రాంరెడ్డి, ఉపాధ్యక్షులు గౌరిశంకర్, సంయుక్త కార్యదర్శి తిరుపతయ్య, కార్యదర్శి అచ్యుత్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి గోపాల్, కాలనీ వాసులు లవకుమార్, ధనరాజ్ గౌడ్ పాల్గొన్నారు.

ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయను



- నియోజకవర్గం అభివృద్ధే నా లక్ష్యం
- ప్రజల గొంతుకగా ఉంటా
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మరింత బాధ్యతగా భావించి, మహేశ్వరం నియోజకవర్గం అభివద్ధి, సంక్షేమం కోసం రాజీలేని పోరాటం చేస్తానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గం నుంచి మూడోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించడానికి కషి చేసిన ప్రజలకు మనస్ఫూర్తిగా కతజ్ఞతలు తెలుపుతున్నానని, ప్రజలు తనకు ఇచ్చిన ఈ బాధ్యతను మరింత బాధ్యతాయుతంగా ఒక సేవకురాలిగా సేవ చేస్తానని తెలిపారు. ఆదివారం రాత్రి బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్‌లో బీఆర్ఎస్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన విజయోత్సవ సభకు పి.సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు అభివాదం చేసి, కృతజ్ఞతలు తెలిపారు. విజయోత్సవ సభకు పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభి మానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున తరలి వచ్చి పూల మాలలు శాలువాలతో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛాలు అందజేసి గజ మాలతో సన్మానించారు.

ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తొమ్మిదిన్నర సంత్సరాల కాలంలో మహేశ్వరం నియోజకవర్గంలో కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో అనేక అభివద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడంతో ప్రజలు తనను భారీ మెజార్టీతో గెలిపించారని.. ప్రజలందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న కాలం ఎన్నికల కాలమని, అన్ని ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తనను గెలిపించిన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తానని పేర్కొన్నారు. నిత్యం ప్రతి వార్డులో, కాలనీ, బస్తీల్లో పర్యటించి, ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటా నన్నారు. నియోజకవర్గ అభివద్ధి ధ్యేయంగా ముందు కెళ్తానని, అందరికి అండగా ఉంటానన్నారు. తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధిలో సహకరించిన అధికారులకు కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, సబితా ఇంద్రారెడ్డిని ఘనంగా సన్మానించిన వారందరికి సబితమ్మ ధన్యవాదాలు తెలిపారు. డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరి జీవితానికి వెలుగు..



నవతెలంగాణ-చైతన్యపురి


రక్తదానం మరొకరి జీవితానికి వెలుగులు నింపుతుందని, రక్తదానం చేయండి ప్రాణదాతలు కండని ఆర్‌టీఐ రక్షక్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రాపోలు లింగస్వామి శాలివాహన పిలుపునిచ్చారు. ఉప్పల్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పద్మ అనే పేషంట్‌కు ఆపరేషన్ నిమ్మిత్తం అత్యవసరంగా రక్తం అవసరమవ్వడంతో మిత్రుని ద్వారా రాపోలు లింగస్వామి వివరాలు తెలుసుకుని తక్షణమే స్పందించి రక్తదానం చేసి నలుగురికి ఆదర్శంగా నిలిచారు . ఈ సందర్భంగా రాపోలు లింగస్వామి మాట్లాడుతూ రక్తదానం చేయడానికి ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకురావాలని, ఆపదలో ఉన్న వారికీ మనం ఇచ్చే కొద్దిపాటి రక్తం వారికీ కొండత అండగా ఉంటూ తమ ప్రాణాలను కాపాడుకోవడాని సహకరిస్తుందన్నారు. అత్యవసర చికిత్సలు, ప్రసవాల సమయంలో రక్తం ఎంతో అవసరం అవుతుందన్నారు. రక్తదాతలు ముందుకు వస్తే ఎంతో మంది ప్రాణాలను కాపాడినవారమవుతామని తెలిపారు.

వైన్ షాప్ పెట్టొద్దని ధర్నా



నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలో గల జెడ్.పి రోడ్డు శ్రీరమణ కాలనీ లో మద్యం దుకాణాలకు, బార్‌లకు అనుమతులు ఇవ్వకూడదని స్థానిక కాలనీ వాసులు రోడ్డెక్కారు. ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధులు మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న కాలనీలలో మద్యం షాప్‌లకు అనుమతులు ఇస్తే నిత్యం అనేక సమస్యలతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడే ప్రమాదం ఉందని తెలిపారు. అందుకే కాలనీవాసులు వైన్ షాప్‌కు అద్దె ఇవ్వకూడదని నిర్ధారించినట్టు వారు తెలిపారు. ప్రశాంతంగా ఉండే జెడ్.పి రోడ్ లో వైన్ షాప్ పెడితే తాగి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉందని స్థానిక ప్రజల నుంచి వైన్ షాప్ పెట్టొద్దని ప్రజల నుండి తీవ్రమైన వ్యతిరేకత ఉందని వారు తెలిపారు. వెంటనే ఇలాంటి వాటిని జెడ్.పి రోడ్ నుంచి వేరే చోటుకు మార్చించాలని వారు కోరారు.



ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించిన సందర్భంగా మాజీ మంత్రి,ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి సోమవారం పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు,యాగాలు నిర్వహించారు.అందులో భాగంగా శ్రీశైలం దేవస్థానం శ్రీశ్రీశ్రీ మౌన స్వామి ఆశ్రమ పీఠాధిపతి శివ స్వామి,కిరణ్ నాద్ జీ అగోర స్వామి కాశీ,అనిల్ స్వామి అరుణాచలంతో కలిసి కాదమోని ప్రభాకర్ కలసి మహేశ్వరం అలంపూర్ శ్రీ జోగులంబ దేవాలయంలో చండీ హెూమము,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే హైదరాబాద్ ఆర్ కె పురంలోని ప్రత్యంగిరా దేవి అలయంలో ప్రత్యంగిరా హెూమము పూజలు నిర్వహించారు. వారు హెూమ పూజ ఫలాన్ని సబితా ఇంద్రారెడ్డి,యువ నాయకులు కార్తిక్ రెడ్డికి అందజేశారు.
నవతెలంగాణ-బడంగ్‌పేట్

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముఖేష్ గౌడ్



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముత్యం ముఖేష్‌గౌడ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సబ్సిడీ రుణాలు పునరుద్ధరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినట్లు కులగణన చేపట్టి, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో వినయ్, కోల రమేష్, వెంకటేష్‌గౌడ్, తోడుపునూరి సత్య, శేఖర్, పల్లె సన్నీ పాల్గొన్నారు.

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ఘనంగా సన్మానం



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్ రావు, కన్వీనర్ గంధం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సోమవారం ఘనంగా సన్మానించారు. ఉప్పల్ నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం 10 డివిజన్ల ప్రెసిడెంట్లు, కుల పెద్దలతో కలిసి పూల బొకే, శాలువాలు, దండలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్లు లక్ష్మీనారాయణ, లక్ష్మీకాంతయ్య, వేల్పుల శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, కటారి భాస్కర్, యు.శ్రీనివాస్ రాజాబాబు, నవీన్, వెంకన్న రాజు, నానాజీ, గడ్డం శ్రీనివాస్, కునా మహేష్ పాల్గొన్నారు.

యూజీడీ పైపు లైన్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్‌లోని శంకు కాలనీలో రూ.10 లక్షల నిధులతో చేపట్టే యూజీడీ పైపులైన్ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, డివిజన్ ప్రెసిడెంట్ సుడుగు మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గిల్బర్ట్, కాలనీ ప్రెసిడెంట్ శివయ్య, డీఈ సతీష్, అధికారులు పాల్గొన్నారు.

మినీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న దేవేందర్‌రెడ్డి



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బాబానగర్ కాలనీ, జనప్రియ టౌన్‌షిప్‌లో క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన మినీ క్రిస్మస్ వేడుకల్లో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్టియన్లకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రంగారావు, అభిషేక్, స్థానిక కాలనీ వాసులు, నాయకులు పాల్గొన్నారు.

అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని దుర్గానగర్ కాలనీలో మూర్తి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, స్థానికులు పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు.

తిరుమలానగర్ పాఠశాలకు ల్యాప్‌టాప్స్ అందజేత



నవతెలంగాణ-కాప్రా

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ మండలంలోని తిరుమలానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందించడానికి యూడబ్ల్యూహెచ్ ఆకృతి ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో 20 ల్యాటాప్స్, టేబుల్స్, కుర్చీలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌లు మాట్లాడుతూ.. విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యం అవసరమని, ల్యాప్‌టాప్స్, ఫర్నీచర్‌ను పాఠశాలకు అందజేసిన యూడబ్ల్యూహెచ్ ఆకృతి ప్రాజెక్ట్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకృతి ప్రాజెక్ట్ వారు భరత్ కుమార్, శ్యామ్, నిస్సార్, అహ్మద్ ఘోరీ, నరేందర్ పాల్గొన్నారు.

యాసంగి పంటకు నీరు విడుదల చేయాలని వినతి



నవతెలంగాణ-శామీర్‌పేట

యాసంగి పంటకు శామీర్ పేట పెద్ద చెరువు తూము నుంచి నీటిని విడుదల చేయాలని సోమవా రం స్థానిక ఎంపీపీ దాసరి ఎల్లూభాయిబాబు ఇరిగేషన్ ఏఈ ప్రశాంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శామీర్‌పేట పెద్ద చెరువు కింద ఆయకట్టు శామీర్‌పేట, అలియబాద్, జగ్గంగూడ గ్రామాల్లో విస్తరించి ఉందని, రైతులు నీటి విడుదల చేయాలని కోరారని అధికారులకు వివరించారు.

ప్రజాదర్బార్‌లో ఆరు ఫిర్యాదులు స్వీకరణ : ఎంపీపీ

నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ వీర్లపల్లి రజిత రాజమల్లారెడ్డి అధ్యక్షతన ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆరు ఫిర్యాదులు స్వీకరించినట్లు ఎంపీపీ తెలిపారు. కాగా ఇట్టి ఫిర్యాదులను సంబంధిత అధికారులు పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పద్మావతి, ఎంపీవో రవి నాయక్, మండల వ్యవసాయ అధికారి అర్చన, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఇకపై ప్రజావాణికి వచ్చే ప్రజలకు వైఎస్ రెడ్డి ట్రస్ట్ ద్వారా మధ్యాహ్న భోజనం ఏర్పాటు



- ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి
- కూతురు సరియూరెడ్డి జన్మదిన కానుకగా..
- ప్రజా సమస్యలను త్వరగా పరిష్కరించాలి
- ప్రజావాణికి వచ్చిన ప్రజలతో కలిసి భోజనం

నవతెలంగాణ-ఘట్కేసర్

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, తన పెద్ద కూతురు సరయురెడ్డి జన్మదినం సందర్భంగా ఇకపై ప్రతి సోమవారం వైయస్‌రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేస్తానని తెలిపారు. ప్రజలు విన్నవించుకున్న సమస్యలపై అధికారులను త్వరగా పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు ఏ ఇబ్బంది కలగకుండా తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. ప్రజావాణికి వచ్చే ప్రజలకు అన్ని వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు ప్రజావాణికి వచ్చిన వారితో భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ కౌన్సిలర్ పద్మారావు, మహిళలు తదితరులు, పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి
- ప్రజావాణికి 180 అర్జీలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి 180 దరఖాస్తులను జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం లో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

కూచిపూడి నృత్యంలో సత్తా చాటిన సెరినిటి విద్యార్థులు



నవతెలంగాణ-కీసర

టాలెంట్ ఆఫ్ ది ఇయర్- 2023 ఏడాదికిగాను కూచిపూడి నృత్య ప్రదర్శనలో సెరినిటి విద్యార్థులు సత్తా చాటారు. నాగారం మున్సిపాలిటీలోని సెరినిటి మోడల్ హైస్కూల్‌లో చదువుతున్న బి.సాయి అనుభవి 9వ తరగతి, బి.జాహ్నవి 8వ తరగతి, బి.శ్రీవైభవి 7వ తరగతి ఈ నెల 17 వ తేదీన మయూరి ఆర్ట్స్ ఫిలింస్, నృత్య శాల వారి ఆధ్వర్యంలో భారతీయ విద్యాభవన్ హైదరాబాద్‌లో జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో అత్యద్భుతంగా ప్రదర్శన చేశారు. ఏక కాలంలో తెలుగు బుక్ ఆఫ్ రికార్ట్స్ లాంటి 10 రకాల ప్రపంచ రికార్డు పుస్తకాలలో తమ పేర్లను నమోదు చేసుకున్నారు. 290 మంది కళాకారులతో 19 గ్రూపులుగా 9విభాగాల్లో, 90 నిమిషాల పాటు ప్రదర్శన గావించారు. ప్రపంచ రికార్డులను సొంతం చేసుకున్న విద్యార్థులను పాఠశాల ముఖ్యకార్యదర్శి నోముల వసంత, కరస్పాండెంట్ నోముల జంగారెడ్డి అభినందించి పురస్కారాలు అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని గొప్ప ప్రదర్శనలు చేయాలని ఆశీస్సులు అందజేశారు.



ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం ఫొటో పెట్టాలి

- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు పంగ రాజు



నవతెలంగాణ-బోడుప్పల్

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఫొటో ఏర్పాటుకు చేయాలని పీర్జాదీగూడ నగర ఎస్సీసెల్ అధ్యక్షుడు పంగ రాజు కోరారు. ఈ మేరకు సోమవారం మీడియాతో మాట్లాడుతూ గత సర్కారు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి గౌరవాన్ని పెంపొందించడానికిగాను సీఎం ఫొటో ఏర్పాటు చెసే వారని తెలిపారు. ఇప్పుడు కూడా అలాంటి చర్యలే తీసుకోవాలని కోరారు.

హైదరాబాద్ బస్తీల్లో నీరు, పారిశుధ్యాన్ని ఏర్పాటు చేయాలి



- మౌంట్ ఫోర్ట్ సోషల్ ఇన్స్టిట్యూట్‌లో బాలల పార్లమెంట్ శీతాకాల సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు

నవతెలంగాణ-ఉప్పల్

హైదరాబాద్ సిటీ చిల్డ్రన్స్ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు 2023 డిసెంబర్ 17న హైదరాబాద్ ఉప్పల్‌లోని మాంట్‌ఫోర్ట్ సోషల్ ఇన్సిట్యూట్ (ఎంఎస్‌ఐ)లో జరిగాయి. 30 బస్తీలు, 1200 మంది బస్తీల పిల్లలతో కూడిన ఈ పార్లమెంటు ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యం (ఎస్‌డిజి) 6: హైదరాబాద్‌లో స్వచ్ఛమైన నీరు, పారిశుధ్యం అమలు చేసే కీలకమైన సమస్యను పరిష్కరించాలని లక్ష్యంగా నిర్వహించబడింది. నీరు, పారిశుద్యానికి సంబంధించి బస్తీల నివాసితులు ఎదుర్కొంటున్న సవాళ్లపై సమగ్ర చర్చలకు ఈ సమావేశం ఒక వేదికగా ఉపయోగపడింది. పేదల జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి పరిష్కారాలను అందించింది. ఈ సెషన్‌లో అనేక ప్రముఖులు, తెలంగాణ, ఏపీ బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ వైన్ ఓవెన్, హైదరాబాద్ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ అండ్ డీన్ ప్రొఫెసర్ జి.హరగోపాల్, భరోసా సెంటర్స్ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ మమతా రఘువీర్, హెచ్‌ఎండబ్ల్యూఎస్ఎస్బీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సత్యనారాయణ, బ్రిటిష్ డిప్యూటీ హైకమిషన్ పొలిటికల్ ఎకానమీ అడ్వైజర్ శ్రీమతి నళిని రఘురామన్, యూఎస్ కాన్సులేట్ జనరల్ హైదరాబాద్ పబ్లిక్ ఎంగేజ్మెంట్ అడ్వైజర్ జో క్రిస్టోఫర్, మాంట్‌ఫోర్ట్ సోషల్ ఇన్సిట్యూట్ డైరెక్టర్ వర్గీస్ థేకానాథ్ పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు. ప్రధాన మంత్రి అమూల్య నేతృత్వం లో స్పీకర్ శ్రీరామ్, ఉపప్రధాని విక్రమ్ కుమార్‌లతో కలిసి బాలల పార్లమెంట్‌లో నీరు, పారిశుధ్యానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు. సురక్షితమైన తాగునీరు, తగినంత పారిశుధ్య సౌకర్యాలు, నీటి నాణ్యత, కాలుష్య తగ్గింపు, పర్యావరణ పరిరక్షణను పరిష్కరించాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పిన పార్లమెంటు గణనీయమైన తీర్మానాలను ప్రతిపాదించింది. పారిశుధ్య కార్మికుల సాధికారత, రక్షణ, విద్యా అవగాహన కార్యక్రమాల ప్రాముఖ్యత, పౌరులందరికీ వారి సామాజిక-ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా అందుబాటులో ఉన్న ఆరోగ్య సేవలను అందించడంపై పార్లమెంటు నొక్కి చెప్పింది. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్‌ఎండబ్ల్యూఎస్ఎస్బీ) అధికారి డా. సత్యనారాయణ మాట్లాడుతూ.. ఫిర్యాదు చేసిన 24 గంటల్లో నీటి కనెక్షన్లు ఇచ్చేలా ర్యాపిడ్ రెస్పాన్స్ ఏర్పాటు ఉందని తెలిపారు. డాక్టర్ మమతా రఘువీర్ పిల్లల క్రియాశీలతను ప్రశంసించారు. ప్రొఫెసర్ జి. హరగోపాల్, బస్తీల సమస్యలను పరిష్కార ప్రాముఖ్యతను వివరించారు. శ్రీమతి నళిని రఘురామన్, శ్రీ. జో క్రిస్టోఫర్ పార్లమెంటు తీర్మానాల పై తమ ఆశావాదాన్ని తెలిపారు. ఎంఎస్‌ఐ డైరెక్టర్ సహోదరుడు వర్గీస్ థెకనాథ్, సమ్మిళిత పాలన, కమ్యూనిటీ నిమగ్నత లక్ష్యంగా వారి పాలనా నమూనాలో సామాజిక క్రమశిక్షణ సూత్రాల సమ్మేళనాన్ని హైలైట్ చేశారు. ఎంఎస్‌ఐ స్థానిక ఉన్నతాధికారి బ్రదర్ సుసాయి అలంగారం, చిల్డ్రన్స్ పార్లమెంట్ కోఆర్డినేటర్లు వాసు భానూరి, బ్రదర్ నెల్సన్, సిస్టర్ నిర్మల, సిస్టర్ లూర్దు మేరీ, డొమెస్టిక్ వర్కర్స్ యూనియన్స్ నాయకులు, గార్బేజ్ కలెక్టర్స్ కలెక్టివ్ నాయకులు, కల్చరల్, థియేటర్ ఆర్టిస్టులు, చిల్డ్రన్స్ పార్లమెంట్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో నడిచే బస్తీ సెంటర్ల మార్గదర్శకులు పాల్గొన్నారు.

వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ టీకాలు



నవతెలంగాణ-కీసర

విధి కుక్కలకు కుటుంబ నియంత్రణ టీకాలు వేయాలని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. సోమవారం నాగారం మున్సిపాలిటీలోని కుక్కలకు యానిమల్ బర్త్ కంట్రోల్ ప్రోగ్రాం ద్వారా వాటిని స్టెరిలైజేషన్ ప్రోగ్రాం, ఆంటీ రాబిస్ వ్యాక్సిన్ ద్వారా విధి కుక్కల వ్యాప్తి నివారణకు చైర్మెన్ బ్లూ క్రాస్ వేకిల్‌ను పరిశీలించారు. ఈ ప్రోగ్రాం ద్వారా కుక్కను పట్టిన ప్రదేశం నుంచి తీసుకొని స్టెరిలైజేషన్ చేసి రాబిష్ ఇంజక్షన్ వేసి ఎక్కడ నుంచి అయితే కుక్కని పట్టారో అక్కడే విడిచి పెడతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బండారి మల్లేష్ యాదవ్ , మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్, శానిటరీ ఇన్‌స్పెక్టం రామ్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

శామీర్‌పేటలో ఇంటింటికీ వంటగ్యాస్ విడుదల



నవతెలంగాణ-శామీర్‌పేట

శామీర్ పేట గ్రామంలో సోమవారం ఇంటింటికీ సీఎన్‌జీవంట గ్యాస్ విడుదల కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ విలసాగరం బాలమణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్ల రమేష్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం

- చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత



నవతెలంగాణ-ఉప్పల్

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. సోమవారం రూ.17లక్షలతో చిల్కానగర్ డివిజన్‌లోని బాలాజీ ఎంక్లేవ్ కాలనీలోని సీసీ రోడ్డు పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. చిల్కానగర్ డివిజన్‌లోని బస్తీలలో, కాలనీల్లో ప్రణాళికతో సీసీ రోడ్లు వేయిస్తున్నామని చెప్పారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి మాటని నిలబెట్టుకుంటూ అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నా రు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా త్వరగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజుకుమార్, బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, బాలాజీ ఎంక్లేవ్ సలహాదారులు వేణుగోపాల్ రెడ్డి, అధ్యక్షులు ఓంకార్ సింగ్, వెంకటేశ్వరరావు, సీహెచ్‌చారి, సాయికుమార్, ఎన్‌జీఆర్ఐ డైరెక్టర్ ప్రకాష్, బాలు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

అడిషనల్ అడ్వకేట్ జనరల్‌ను కలిసిన వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణ రాష్ట్ర అడిషనల్ అడ్వకేట్ జనరల్‌గా నూతనంగా నియమితులైన తెర రజినీకాంత్‌రెడ్డిని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బొకే అందజేసి, శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. రాష్ట్రంలో న్యాయవ్యవస్థపై ప్రజలకు దృఢమైన విశ్వాసం కలిగించేలా న్యాయవ్యవస్థ ఉండాలని కోరారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన సమతా యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్

బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా సోమవారం సచివాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించిన పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను బోడుప్పల్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు జి.సమత యాదవ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీసీల అభివృద్ధి కోసం పొన్నం ప్రభాకర్ గౌడ్ కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

అద్దంకి దయాకర్‌కు మంత్రి పదవి రావాలని పూజలు



నవతెలంగాణ-కీసర

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్‌కు మంత్రి పదవి రావాలని గుజ్జుక నర్మదా పరుశురాం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం కీసరగుట్టలోని శ్రీ రామలింగేశ్వర స్వామి సన్నిధిలో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌తో బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో రేవంత్ సారథ్యంలో సమన్యాయం జరుగుతుందన్నారు. రేవంత్ రెడ్డి సీఎం కావడం సంతోషంగా ఉందని తెలిపారు. త్వరలో జరిగే క్యాబినేట్ విస్తరణలో దయాకర్‌కు మంత్రి పదవి రావాలని కోరారు.

సమస్యల పరిష్కారం కోసమే 'ప్రజావాణి'



నవతెలంగాణ-జవహర్ నగర్

సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహించామని కమిషనర్ రామలింగం అన్నారు. సోమవారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారమే ఎజెండాగా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన పాలన అందిస్తున్నామని అన్నారు. ప్రజావాణికి అందిన 4ఫిర్యాదులకు వెంటనే పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీఈఈ మాధవచారి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కట్టమైసమ్మను దర్శించుకున్న బిగ్‌బాస్ విజేత పల్లవి ప్రశాంత్



నవతెలంగాణ-శామీర్‌పేట

బిగ్‌బాస్ సీజన్ 7 ఫైనల్ విజేత పల్లవి ప్రశాంత్ హైదరాబాద్ నుంచి తన సొంత గ్రామం కొలుగురుకు వెళ్తూ సోమవారం శామీర్‌పేట కట్ట మైసమ్మను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట ఎంపీటీసీ సాయిబాబా, బీఆర్ఎస్ మూడుచింతలపల్లి మండల ప్రధాన కార్యదర్శి అనీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
మంగళవారం | డిసెంబర్ 19, 2023 | www.navatelangana.com

వివేకానంద్‌కు శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకనంద్‌ను సోమవారం నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఎమ్మెల్యేని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిపక్షాల ప్రలోభాలకు లొంగకుండా కుత్బుల్లాపూర్ ప్రజలు తొమ్మిదేండ్లలో జరిగిన అభివృద్ధిని చూసి మరింత అభివృద్ధిని కోరుకుంటున్నారన్నారు. కనుకే ఇంతటి అభివృద్ధి సాధ్యమైందన్నారు.

బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అల్వాల్ పట్టణ పరిధిలోని దేవుని అల్వాల్‌లో గల శ్రీ బాలా జీ వెంకటేశ్వర స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ప్రత్యేక హెూమం ధ్వజారోహణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ వంశ పారంపర్య చైర్మెన్ రాజా సంజయ్ గోపాల్, ఈవో మఠం వీరేశం, పర్యవేక్షణలో విజయ సారథి పౌరోహితంలో ఆలయంలో పూజారులు శ్రీనివాస్ పంతులు, వంశీ పంతు లు, గోపాల్ పంతులు ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్వజారోహణ గావించారు. హాజరైన భక్తులకు ప్రసాదం వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రా మిరెడ్డి, శివరామ కృష్ణ , రాము, నాగేష్, ఆలయ సిబ్బంది నరసయ్య, రామ్, నరేష్ , పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను కూల్చండి



- పరికి చెరువును కాపాడండి
- ప్రజావాణిలో సీపీఐ ఫిర్యాదు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్/జగద్గిరిగుట్ట


కుత్బుల్లాపూర్ మండలంలోని గాజులరామరంలో సర్వే నెంబర్ 342,326,307లో 300 అక్రమ ఇండ్లను కూల్చివేసి, నాడు మున్సిపల్ సెక్రెటరీ ఇచ్చిన ఆదేశాల ప్రకారం 3000 అక్రమ నిర్మాణాలను కూల్చివేయ్యాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సీపీఐ నాయకులు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అదే విధంగా 2022 అక్టోబర్ 20 నెలలో సర్వే నెంబర్ 329 పినాకిల్ స్థలంలో నేటి సీపీఐ ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు పేద ప్రజలతో తాత్కాలిక గుడిసెలు వేస్తే అప్పటి రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులు సీపీఐ నాయకులను అరెస్ట్ చేసి ప్రజలను ఖాళీ చేయించి ప్రభుత్వ భూమిని కాపడుతామని చెప్పారు. అలాంటిది నేడు కబ్జాదారులు ఇండ్లు ఎలా కట్టారని, వాటికి ఇంటి నెంబర్, కరెంట్ మీటర్లు, కొన్నింటికి పట్టాలు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. అలా చేసిన అధికారులను సస్పెండ్ చెయ్యాలని పిర్యాదు చేసారు. అలాగే జగద్గిరిగుట్ట, లెనిన్ నగర్, మహాదేవాపురం, ఆల్విన్ కాలనీకి విస్తరించి ఉన్న పరికి చెరువును పూడ్చి బస్తీలు ఏర్పాటు చేశారని తెలిపారు. పరికి చెరువు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిందని వెంటనే వాటిని కాపాడాలని కోరారు. జగద్గిరిగుట్ట సర్వే నెంబర్ 348/1 లో దేవాదాయ భూమిలో అనాథ ఆశ్రమం పక్కన రాజీవ్ గృహ కల్పలో పోలీస్ స్టేషన్ ఎదురుగా, భూదేవి హిల్స్‌లో కూడా ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని కావున పై ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, జిల్లా నాయకులు హరినాథ్ రావ్, కిషన్, శ్రీనివాస్, ప్రవీణ్, వి.శ్రీనివాస్ మండల సహాయ కార్యదర్శి దుర్గయ్య, మండల నాయకులు ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

20 ఏండ్ల విద్యార్థికి దుప్పి కొమ్ముల్లా పెరిగిన కిడ్నీ రాళ్లు

- జార్కండ్ విద్యార్థికి ఏఐఎన్‌యూ ఆస్పత్రిలో చికిత్స
- విజయవంతంగా రాళ్లను తొలగించిన వైద్యులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

మూత్రపిండాల్లో భారీ పరిమాణంలో ఉన్న రాళ్లను కీహెూల్ సర్జరీ ద్వారా తొలగించి, 20 ఏండ్ల విద్యార్థికి నగరంలోని సికింద్రాబాద్ ఏఐఎన్‌యూ వైద్యులు ఊరట కల్పించారు. అతడి సమస్యను, అందించిన చికిత్స వివరాలను ఏఐఎన్‌యూ ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ యూరాలజిస్టు డాక్టర్ సూరజ్ పిన్ని తెలిపారు. "జార్కండ్ రాష్ట్రానికి చెందిన ఈ ఫార్మసీ విద్యార్థి కిడ్నీ సమస్యతో ఏఐఎన్‌యూ ఆస్పత్రికి వచ్చాడు. పరీక్షలు చేయగా, అతడికి మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నాయి గానీ, అవి అసాధారణ పరిమాణంలో ఉన్నట్టు తేలింది. అవి 9.5 x6x4 సెంటీమీటర్ల పరిమాణంలో ఉన్నాయి. అంతేకాక, వాటికి కొమ్ముల్లా కూడా ఏర్పడి, అచ్చం ప్రతి రాయీ దుప్పికొమ్ము తరహాలో కనిపించింది. అందువల్ల వీటిని దుప్పికొమ్ము రాళ్లు అని అంటారు. సీటీ స్కాన్ తీసి చూసినప్పుడు అతడికి సమాంతరంగా రెండు వెన్నెముకలు ఉన్నట్టుగా కనిపించింది. సాధారణంగా మూత్రపిండాల్లో రాళ్లు కొన్ని రకాల సాల్ట్‌ల వల్ల ఏర్పడతాయి. మూత్రపిండంలో మూత్రం చేరేచోట అవి ఉంటాయి. మూత్ర ఇన్ఫెక్షన్, జన్మతః వచ్చే సమస్యలు, జన్యుపరమైన కారణాలు, పర్యావరణం, ఆహారపు



అలవాట్ల వల్ల కూడా ఇవి ఏర్పడతాయి. దుప్పికొమ్ము రాళ్లు ఫాస్ఫేట్ సాల్ట్ వల్ల ఏర్పడతాయి. సాధారణంగా అయితే రాళ్లు మూత్రనాళానికి అడ్డు పడినప్పుడు తీవ్రమైన నొప్పి వస్తుంది. కానీ ఈ తరహా రాళ్లు మాత్రం నెమ్మదిగా పెరుగుతూ, కొద్దిపాటి నొప్పితో మొదలవుతాయి. దాన్ని నిర్లక్ష్యం చేస్తే ఈ పరిమాణంలోకి వచ్చేస్తాయి. ఇలాంటి రాళ్లు ఏర్పడటానికి చాలా సమయం



పడుతుంది. జార్కండ్ విద్యార్థికి రాళ్లు ఏర్పడినప్పుడు వాటి గురించి తెలుసుకోవడం కూడా కష్టమే. అవి అతడి చిన్న వయసులోనే మొదలై ఉండొచ్చు. కొన్ని నెలల క్రితం అతడికి యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ వచ్చాక గానీ అది తెలియలేదు. వివిధ రకాల శస్త్రచికిత్సల ద్వారా రాళ్లను పూర్తిగా తీసేయడమే మంచిది. వేర్వేరు ఆస్పత్రులకు ఈ విద్యార్థి వెళ్లినప్పుడు సాధారణ శస్త్రచికిత్స చేస్తామని చెప్పారు. అయితే దానివల్ల పెద్ద మచ్చ పడటంతో పాటు కోలుకోడానికి చాలా సమయం పడుతుంది. ఒక్కోసారి మూత్రపిండాలు పూర్తిగా పాడయ్యే ప్రమాదమూ ఉంటుంది. దాంతో 3డి రీకన్‌స్ట్రక్షన్ ఇమేజింగ్ లాంటి పరీక్షలు చేశాక, కీహెూల్ సర్జరీ ద్వారా పెర్క్యుటేనియస్ నెఫ్రోలితోటమీ చేశాం. 4 నుంచి 5 మిల్లీమీటర్ల పరిమాణంలో 5 రంధ్రాలు చేసి, వాటి ద్వారా మొత్తం రాళ్లను చిన్నవిగా పగలగొట్టి, అన్నింటినీ బయటకు తీసేశాం. మూడు గంటల సమయం పట్టిన ఈ శస్త్రచికిత్స నుంచి సదరు విద్యార్థి పూర్తిగా కోలుకున్నాడు. అయితే దీర్ఘకాలంలో రాళు మళ్లీ ఏర్పడే అవకాశం కూడా ఉంటుంది. కాబట్టి జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ శస్త్రచికిత్సలో డాక్టర్ రాఘవేంద్ర కులకర్ణి, డాక్టర్ గోపాల్ తక్, డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బండారి ప్రకాష్ గౌడ్ వర్ధంతి



- కాంగ్రెస్ నేత బండి రమేష్

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి ప్రకాష్ గౌడ్ ఆరవ వర్ధంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ వేడుకలలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ పాల్గొన్నారు. కాంగ్రెస్ నేత బండి రమేష్ స్వర్గీయ నేత బండారి ప్రకాష్ గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం బండారి ప్రకాష్ గౌడు చేసిన కృషిని ఆయన కొనియాడారు. మాజీ సీఎల్పీ నేత స్వర్గీయ పీజేఆర్ అనుచరుడుగా ఎంతో పేరు తెచ్చుకున్న ఆయన ప్రజల హృదయాలలో నిలిచిపోయాడని తెలిపారు. ప్రజల కోసం అహర్నిశలు తపించేవాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇలాంటి నాయకులు కొంతమంది మాత్రమే ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సీనియర్ నాయకురాలు పుష్పారెడ్డి, నవీన్ గౌడ్, సత్యం శ్రీరంగం, మధుమోహన్, అబ్దుల్ బాకీ, రమేష్, దీపక్, మహేందర్, మట్టి ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



(ఫైల్ ఫోటో)

- సూపర్ మాక్స్ కార్మికులు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూపర్ మాక్స్ పర్సనల్ కేర్ ప్రయివేటు లిమిటెడ్ కంపెనీ (హైదరాబాద్) లోని ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఇండస్ట్రియల్ ఏరియా (జీడిమెట్ల) లో ఉన్న ఈ కంపెనీ రోజుకు ఒక కోటి వరకు తయారు చేసే బ్లేడు ఉత్పత్తులు చేస్తుంది. ప్రపంచంలోని 139 దేశాలకు ఎగుమతి చేసే ఇంటర్నేషనల్ కంపెనీలో పనిచేస్తున్న 1000 మంది సూపర్ మాక్స్ కార్మికులు పని చేస్తున్నారు. గత 19 నెలల నుంచి వేతనాలు, ఇతర బకాయిలు, మరణించిన, రిటైర్ అయిన, రిజైన్ చేసిన వారికి సెటిల్ మెంట్ చేయకుండా మొత్తం రూ.120 కోట్ల వరకూ చెల్లించకుండా, కార్మిక చట్టాలను గౌరవించకుండా, ఎలాంటి నోటీసు లేకుండా 30 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న కార్మికులను నిర్దాక్షిణ్యంగా ఎలాంటి నోటీసు లేకుండా అక్రమంగా కంపెనీ మూసివేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. కంపెనీ మూయడం వల్ల లోన్స్ కట్టలేక, పిల్లలను చదివించుకోలేక, ఇంటి అద్దెలు కట్టుకోలేక అప్పుల బాధలతో అనారోగ్యాలతో, పిల్లల ఆకలిని తీర్చలేక మనోవేదనకి గురై 20 మంది కార్మికులు చనిపోయారు. అలాగే పలువురు కార్మికులు పిల్లల కళ్ళల్లో కన్నీళ్లు చూడలేక చిన్న చిన్న ఉద్యోగాలు చేయలేక కూలి పనులు, సెక్యూరిటీ గార్డ్స్‌గా, ఫుడ్ డెలివరీ బాయ్స్‌గా పని చేస్తూ చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇట్టి విషయమై గతంలో ప్రభుత్వ అధికారులకు, నాయకులకు, మంత్రులకు తమ గోడును విన్నవించుకు న్నా కూడా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందిని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఈ నూతన ప్రభుత్వం తమసమస్యను పరిష్కరించి, కంపెనీని ఓపెన్ చేసి కార్మికులకు తగిన న్యాయం చేయవలసిందన సూపర్ మ్యాక్ కార్మికులు కోరుకుంటున్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బీజేపీ



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

శ్రీకృష్ణ నగర్ కాలనీ సూరారం గాజులరామారం సర్వేనెంబర్ 23 లో ఉన్న కొత్త కుంట చెరువుని కొందరు కబ్జాదారులు మట్టితో నింపుతూ రూములు, ప్రహరీ గోడలు నిర్మించి ఆక్రమించుకోవడం జరుగుతున్నదని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చందు అన్నారు. గతంలో కబ్జాలను తొలగించాలని స్థానిక ఎమ్మార్వోకి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసిన కూడా స్పందించనందు వల్ల సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ తరపున ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. కబ్జాలను తొలగించి కొత్త కుంట చెరువుని పరిరక్షించాలని చందు, శ్రీనివాస్ ముదిరాజ్ కోరారు.



శ్రీవారిని దర్శించుకున్న పుప్పాల భాస్కర్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా కనీవినీ ఎరుగని రీతిలో 85,576 ఓట్ల మెజారిటీని సాధించి 2023 రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్న కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ విజయానికై సోమవారం తిరుమల శ్రీవారిని సూరారం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ దర్శించుకున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు మంచి ఆరోగ్యం, శ్రేయస్సు అభివృద్ధి కలగాలని తిరుమలలోని శ్రీవారిని ఆలయంలో ప్రార్థించానని పుప్పాల భాస్కర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కొరమోని చంద్ర శేకర్, నలగండ్ల అశోక్ కుమార్, బషట్టి కృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.

దేవేందర్ రావుకు నివాళ్లర్పించిన వడ్డేపల్లి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కీర్తిశేషులు కుర్మయ్యగారి దేవేందర్ రావు 9వ వర్ధంతి సందర్భంగా, పాపారాయుడు నగర్‌లోని దేవేందర్ రావు విగ్రహానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ రావు, రాజశేఖర్ రావు, ప్రవీణ్ రావు, గుండాల సురేష్, వాసు, భరత్, ప్రశాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

సుబ్రహ్మణ్య షష్ఠిని సోమవారం రోజున పురస్కరించుకొని, కూకట్‌పల్లి సుమిత్ర నగర్‌లో ఉన్న నాగదేవత ఆలయంలో, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రజలందరికీ సుబ్రహ్మణ్య షష్ఠి శుభాకాంక్షలు తెలిపారు. సుబ్రహ్మణ్య స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావుని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, అనిల్ కుమార్, మల్లేష్, నవీన్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

భాగ్యరథి జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ భాగ్యరథి జూనియర్ కళాశాల ప్రథమ ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఎన్ఆర్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో ఫ్రేషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా అనేక సంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని అలరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానఉపాధ్యాయులు మాట్లాడుతూ.. చదువుతోపాటు ఉపాధిని కల్పించే కమ్యూనికేషన్ స్కిల్స్, అర్థమెటిక్, రీజనింగ్, ఫోటోషాప్ వంటి తరగతులను ఉచితంగా నిర్వహిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు కూడా మంచి మార్కులు తెచ్చుకోవాలని విద్యార్థిని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు సిహెచ్ గోవిందరెడ్డి, ఎన్ వెంకట్ రెడ్డి, కే రామకృష్ణ, జి.రమేష్ బాబు, నల్ల జై శంకర్ గౌడ్, కళాశాల ప్రిన్సిపాల్ మేనక పాటిల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

నర్సింహరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో వర్క్ షాప్



నవతెలంగాణ-దుండిగల్

మైసమ్మ గూడలోని రెడ్డి నర్సింహ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం సోమవారం నుంచి వారం రోజులపాటు సొసైటల్ అప్లికేషన్ ఆఫ్ ఏఐఎంఎల్ ఇన్ సివిల్ మెకానికల్ అనే అంశంపై భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన 'సిఎస్ఐఆర్' సహకారంతో కళాశాలలో వర్క్ షాప్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమ ప్రసంగికులుగా వ్యాల్యూ లాడెన్ సంస్థ సీఈఓ లావణ్య, కోనేరు లక్ష్మయ్య విశ్వవిద్యాలయం ప్రొ.రాము హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ప్రసంగిస్తూ సివిల్ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్‌లు ఎంతో కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. వారం రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాలలో అనేక విషయాలను అర్థమయ్యే రీతిలో వివరించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి వర్క్ షాప్‌ల వల్ల అధ్యాపకులు అధునాతన విజ్ఞానాన్ని సంపాదించగలరని తద్వారా విద్యార్థులను సాంకేతిక పరంగా ముందుకు నడిపించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ జె.నర్సింహారెడ్డి, కోశాధికా రి జే. త్రిలోక్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.ఆర్ లోకనాథం, సిఎస్ ఈ విభాగాధిపతి ఏవిఎల్ఎన్ సునీత, సిఎస్ఈ డీన్ రామ సుబ్బారెడ్డి, కార్యక్రమ కన్వీనర్ దిలీప్ రెడ్డి, ఈ విభాగాధి పతి డీన్, విభాగాధిపతి సుజిత్, డీన్ అకాడమిక్ డా. వెంకట్రావు, వివిధ కళాశాలల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆశీస్సులతోనే విజయం సాధ్యమైంది



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-దుండిగల్

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవలే జరిగిన శాసన సభ ఎన్నికలలో రాష్ట్రంలోనే 85,756 ఓట్ల అత్యధిక మెజారిటీతో గెలుపు అందించిన ప్రజల ఆశీస్సుల వల్లనే హ్యాట్రిక్ గెలుపు సాధ్యమైందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్ తెలిపారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్‌లో కృతజ్ఞత సభ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గెలుపునకు కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు,అభిమానులకు, ప్రజలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎన్ఎం సి బీఆర్ఎస్ అధ్యక్షులు, ఆయా డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, కుత్బుల్లాపూర్ ప్రజాప్రతి నిధులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్ట: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు నిరంతరం సేవకుడిలా పనిచేస్తానని హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. సోమవారం బహదూర్‌పల్లి లోగల మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన అభినందన సభకు రంగారెడ్డి నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఏర్వ.శంకరయ్యతోపాటు డివిజన్ నాయకులు, ఆదర్శనగర్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు హాజరై పుష్పగుచ్ఛ అందజేసి అభినందనలు తెలిపారు.



తల్లి, తండ్రి, గురువే ప్రత్యక్ష దైవం



- త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ జి.వీరేంద్ర చౌదరి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సృష్టిలో తల్లి, తండ్రి, గురువే ప్రత్యక్ష దైవాలని త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ జి. వీరేంద్ర చౌదరి అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చింతల్ బ్రాంచిలో గల త్రివేణి పాఠశాలలో (తానా) అమ్మ, నాన్న, గురువు, పద్యార్చన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానాతోపాటు వంద దేశాల్లో ఉన్న వందకు పైగా తెలుగు సంఘాల సమన్వయంతో "వందేవిశ్వమాతరమ్" పేరుతో చిగురు మళ్ళ శ్రీనివాస్ 100 దేశాల్లో నిర్వహిస్తున్న శాంతి సద్భావన యాత్రలో భాగంగా (తానా) అమ్మ, నాన్న గురువు శతక పద్యార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తానా అధ్యక్షులు నిరంజన్ శృంగవరపు, పూర్వ అధ్యక్షులు జయశేఖర్ తాళ్ళూరిలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా రూ.10 లక్షల మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. దీనిలో భాగంగా చింతల్ త్రివేణి స్కూల్ విద్యార్థులు చిగురుమళ్ళ శ్రీనివాస్ రచించిన అమ్మ శతకం, నాన్న శతకం, గురువు శతకాలలోని పద్యాలను కంఠస్థం చేసి 750 మంది విద్యార్థులు సామూహిక గానం చేశారు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల ప్రిన్సిపల్ సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులకు పెద్దల పట్ల గౌరవం పెంచడానికి ఇటువంటి గొప్ప కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ నళిని, సి. ఆర్.ఓ. వెంకట్రావు, ఇన్‌చార్జి క్రాంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలయంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ పూజలు

నవతెలంగాణ-బేగంపేట



వెస్ట్‌మారేడ్‌పల్లిలోని సుబ్రహ్మణ్య స్వామిని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోమవారం దర్శించుకున్నారు. సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా ఆయన స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తలసాని శ్రీనివాస్ యాదవ్‌కి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట ఆలయ చైర్మెన్ సంతోష్ యాదవ్, ఈఓ అరుణ కుమారి, కమిటీ సభ్యులు రమేష్, వేణుగోపాల్‌చారి, నాగేందర్ యాదవ్, భాస్కర్, పద్మజ, రాజేశ్వర్‌శర్మ, బీఆర్ఎస్ మొండా డివిజన్ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చనగాని దయాకర్‌కు ఓయూలో సన్మానం



నవతెలంగాణ-ఓయూ

పదేండ్ల కేసీఆర్ పాలనలో నిరుద్యోగుల సమస్యల పరిష్కారమే ఎజెండగా ఓయూలో విద్యార్థి ఉద్యమాలను నిరంతరంగా నిర్వహించిన కాంగ్రెస్ అధికార ప్రతినిధి, పరిశోధక విద్యార్థి చనగాని దయాకర్‌ను ఓయూ క్యాంపస్‌లో సోమవారం నిరుద్యోగ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా గొంతుక అయిన మహిపాల్‌యాదవ్, ఎన్.ఎస్ యూఐఓయు ప్రెసిడెంట్ మేడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దల కక్షసాధింపు చర్యలు..

అయోమయంలో ఆచార్యులు

- ఇబ్బందుల్లో విద్యార్థులు.. ప్రశ్నార్థకంగా ఓయూ క్రీడాకారుల భవిష్యత్తు
- రెండేండ్లుగా అరకొరగా..ఐయుటీ నిధులు
- సొంత ఖర్చులతో జాతీయ స్థాయి యూనివర్సిటీ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులు
- కనీస నిధుల కరువుతో కరువైన క్రీడా పరికరాలు
- అధ్యాపకుల ఖాళీతో కుంటుపడిన బోధన,పత్తాలేని ప్రాక్టికల్స్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ గతంలో క్రీడలకు క్రీడాకారులకు పెట్టింది పేరు. ఈ యూని వర్సిటీ నుండే ఎంతో వివిధ క్రీడాకారులు క్రీడల్లో అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో రాణించి ఓయూకు పెరు ప్రఖ్యాతులు తీసుకు వచ్చారు. అలాంటి క్రీడాకారుల్లో మహమ్మద్ అజారుద్దీన్, వివిఎస్ లక్ష్మణ్, అభినవ్ బింద్రా, గగన్ నరన్, సైనా నెహ్వాల్, పివి సింధు, నికత్ జరిన్, నందిని,సుమిత్ రెడ్డి వీరంతా ఓయూ పూర్వ విద్యార్థులే. అలాంటి యూనివర్సిటీ నేడు క్రీడల నిర్వహణలో అగమ్యగోచరంగా మారి కనీసం క్రీడా విద్యార్థులకు ప్రోత్సాహం కరువైంది.

రెండేళ్లుగా అరకొరగా విడుదల అయిన ఐయూటీ నిధులు

ఓయూ స్పోర్ట్స్ బడ్జెట్ గత రెండేళ్లుగా ఉస్మానియా యూనివర్సిటీలో స్పోర్ట్స్ బడ్జెట్‌ను అధికారులు విడుదల చేయడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓయూ తరపున సౌత్ జోన్ ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్, ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్స్ అర్హత సాధించి పాల్గొనే విద్యార్థులకు ఎటువంటి ఆర్థిక సహకారం యూనివర్సిటీ నుండి ఇవ్వక పోవ డంతో అవకాశాలు వచ్చినప్పటికీ నిధులు లేక అవకాశాలు చేజార్చుకుంటున్నారు. ఓయూ అధికా రులు క్రీడాకారులను పటించుకోడం లేదని క్రీడలను చిన్న చూపు చూస్తున్నరన్న విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఇక ఆల్ ఇండియా ఇంటర్ యూని వర్సిటీ స్థాయిలో క్రీడా పోటీల్లో ఎంపిక అయిన క్రీడల పట్ల ఉన్న ఆసక్తిని చంపుకోలేక సొంత ఖర్చులతో పోటీల్లో పాల్గొంటు సత్తా చాటుకుంటున్నారు.

అధికారుల కక్షసాధింపుతో అయోమయంలో ఆచార్యులు,ఇబ్బందుల్లో విద్యార్థులు

ఓయూ అధికారులకు ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్యులపై సదాభిప్రాయం లేక పోవడంతో వారిపై కక్షపూరిత చర్యలతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

స్పోర్ట్స్ ఫీజు నిధులు ఎక్కడ ?

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కాలేజీలు, పీజీ కాలేజీలాలో వివిధ కోర్సులలో ప్రవేశాలు పొందుతున్న సమ యంలో రూ.240లను స్పోర్ట్స్ రుసుము చెల్లిస్తున్నారు. ఇలా సంవత్సరానికి సుమారు రూ.4 నుంచి5 కోట్లు చెల్లిస్తారని విద్యార్థులు తెలిపారు. మరి ఇలా వచ్చిన క్రీడా రుసుము నిధులు ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల అభివృద్ధి లేక క్రీడ విద్యార్థుల అభ్యున్నతికి వినియోగించాలి కానీ గత రెండేళ్లుగా ఈ నిధులు పూర్తిస్థాయిలో క్రీడాకారులకు ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు యూనివర్సిటీ ఐయూటీ సెక్రెటరీ ప్రొ.సత్యనారాయణని పలుమార్లు ప్రశ్నించగా ఎటువంటి సమాధానం ఇవ్వకుండా దాటవేత ధోరణిలో ఉన్నా రని విద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇటువంటి అధికారులపై తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

వెక్కిరిస్తున్న ప్రొపెసర్స్ ఖాళీలు, నిధుల కరువుతో కరువైన క్రీడా పరికరాలు



ఓయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో సుమారు 15 మంది ప్రొపెసర్స్ ఉండాల్సి ఉండగా, ప్రస్తుతానికి ప్రొఫెసర్స్ నలుగురు మాత్రమే ఉన్నారు. ఈ నలుగురు వివిధ అకడమిక్ బాధ్యతల్లో నిత్యం బిజీ బిజీ గడుపుతున్నారు.ఇక్కడ విద్యాను అభ్యసిస్తున్న విద్యార్థులకు కనీసం క్రీడా సామగ్రి లేదని నిత్యం ఉదయం, సాయంత్రం ప్రాక్టికల్ జరగాల్సి ఉండగా అవి, కనీసం తరగతులు కూడా జరగడం లేదని విద్యార్థి నేతలు ,క్రీడాకారులు వి. అశోక్ నాయక్, మట్టపల్లి సతీష్‌గౌడ్, వినోద్, మహేష్, గణేష్, సురేష్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఐయూటీ సెక్రటరీ ప్రొ.వి.సత్యనారాయణను వివరణ కోరగా అయిన నిరాకరిం చారు. క్రీడా విద్యార్థుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిం చాలని ఎస్ఎస్ఎఫ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సలికంటి.వినోద్ తెలిపారు.ఇటువంటి విషయాల పైన తక్షణమే తెలంగాణ ప్రభు త్వం చొరవ తీసుకొని ఈ సమ స్యకు వెంటనే పరిష్కారం చూపిం చాలని కోరారు.గతంలో ఏషియన్ గేమ్స్ మెడల్ సాధిం చిన ఉస్మానియా యూనివర్సిటీ క్రీడాకారిని ఆగాసార నందినికి లక్ష రూపాయల బహుమానం ప్రకటించిన ఓయూ వీసీవెంటనే ఆయ న హామీని నిలబెట్టుకోవాలని సూచించారు. ఓయూలో ఎంపీడీ కాలేజీలో విద్యార్థులకు ఇప్పటివరకు కాలేజీలోసరైన మౌలిక సదుపాయాలు, వసతులు కల్పించాలని, ఉపాధ్యాయులు లేక వారి చదువుఅంధకారంలోకి వెళుతుందన్నారు. దీనిని వెంట నే ఓయూ వీసీ పరిష్కారం చూపించి పూర్తిస్థాయిలో విద్యార్థులకు విద్యను అందించాలని క్రీడావిద్యార్థులను ప్రోత్సాహించాలని కోరారు.

వీసీ కక్షపూరితంగా నిధులు ఇవ్వడం లేదు : విస్లావత్.అశోక్ నాయక్



ఓయూ వీసీ మా ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్యులపై చులకన భావంతో మా కాలేజీకి న్యాయంగా రావాల్సిన ఐయూటీ నిధులు విడుదల చేయడం లేద ని విస్లావత్ అశోక్ నాయక్ తెలిపారు. ఖేలో ఇండియా నుండి నిధులు వచ్చిన సకా లంలో స్విమ్మింగ్ పూల్, బ్యాట్మెంటెన్ కోర్టు నిరాణం చేయలేదని, ఇవి నిర్మాణం పూర్తి అయితే ఎంతో నైపుణ్యం గల స్పోర్ట్స్ విద్యార్థులు రాణిస్తాం"న్నారు. ఏషియన్ గేమ్‌లో అథ్లెటిక్స్ 3వ, స్థానంలో నిలిచిన నందినికి ఓయూ అధికారులు ఇస్తా నన్న లక్ష రూపాయలు నేటికి ఆమెకు ఇవ్వక పోవడం బాధకరమన్నారు.

మహిళపై లైంగికదాడి.. ఐదుగురికి రిమాండ్



నవతెలంగాణ-ఓయూ

ఓ మహిళపై సామూహిక అఘాయిత్యానికి పాల్పడిన ఐదుగురు కామాంధులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆదివారం లాలాగూడ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ సునీల్ దత్ వివరాలు వెల్లడించారు.ప్రశాంత్‌నగర్‌కు చెందిన భర్న యేసు (32) వృత్తిరిత్యా మెకానిక్. ఈ నెల 7న అర్ధారాత్రి సమ యంలో భర్న యేసు తన హెూం డా యాక్టివాపై తార్నాక మీదుగా ప్రశాంత్‌నగర్‌కు వెళ్తున్నాడు. ఈ క్రమంలో రోడ్డు పక్కనే ఓ మహిళ బస్సుకోసం ఎదురుచూస్తుంది. అదే మార్గంలో వెళ్తున్న యేసు సదరు మహిళను లాలా పేట లో డ్రాప్ చేస్తానని చెప్పి బైక్ ఎక్కించుకున్నాడు. మాయ మాటలతో సదరు మహిళను తప్పుదోవ పట్టించి ప్రశాంత్ నగర్ రైల్వే క్వార్టర్స్‌లోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు. అనంతరం తన స్నేహితుడు సీత మధుయాదవ్ (31)ను అక్కడికి పిలిపించి ఇద్దరు కలిసి ఆ మహిళపై అత్యాచారం చేశారు. అదే విధంగా మరో ముగ్గురు స్నేహితులు శ్రీగిరి ప్రశాంత్ కుమార్(20), తరుణ్ కుమార్ (20), కేషోజున రోహిత్(19)లను కూడా పిలిపించి ఐదుగురు కలిసి సామూహికంగా లైంగికదాడికి పాల్పడ్డారు. అనంతరం, బాధితురాలిని మధుయాదవ్ తార్నాకలో వదిలేసి పరార య్యాడు. దీంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ ఫుటేజీల ఆధారంగా ఐదుగురిని పోలీసులు గుర్తించారు. ఆదివారం నిందితులను అదుపులోకి తీసుకున్న రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సమావేశంలో ఏసీపీ జైపాల్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ మధులత, డీఐ ప్రభాకర్, ఎస్ఐలు షాహీ దీపాషా, నాగరాజు పాల్గొన్నారు.

జి.నారాయణమ్మ కాలేజీలో ఆరు రోజుల

ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ప్రారంభం

నవతెలంగాణ - జూబ్లీహిల్స్



నారాయణమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (ఫర్ ఉమెన్) ఏకేఎస్ రీసెర్చ్ సెంటర్, సంస్కృత భారతి, తెలంగాణా వారి సహకారంతో డిసెంబర్ 18 నుండి 23 వరకు ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్ ఇన్ కాంటెస్ట్ ఆఫ్ ఎన్ఈపీ -2020"పై 6 రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తోందని వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ డైరెక్టర్ స్వామి బోధా మయానంద మహారాజ్ ఇది డిపార్ట్‌మెంట్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ మ్యాథమెటిక్స్ ద్వారా నిర్వహిం చబడిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఈ కార్యక్రమానికిస్వామి బోధామయానంద మహారాజ్ ముఖ్య అతిథిగా, ముఖ్యవక్తగా ప్రారంభోత్సవ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సెషన్‌లో, మహారాజ్ జీభావన లను నేర్చుకోవడంలో ఉత్సుకత, స్వచ్ఛ మైన మనస్సు, శరీరంపై నియంత్రణ, స్వీయ ప్రాము ఖ్యత గురించి ప్రస్తావించారు. నేటి త రంలో మనస్సును రీసైక్లింగ్ చేయడం చాలా అవసర మని, ఇటీవలి సంవత్సరాలలో ప్రాంతీయ రాజకీయాలు, కుల రాజకీయాలు, భాషా రాజకీయాలు, మత రాజకీయాలు, మనస్సు కలుషితం అయ్యే రాజకీయాలు భారత 'దేశాన్ని ఎలా ప్రభావితం చేశాయో మహరాజ్ జీ నొక్కి చెప్పారు. జాతీయ విద్యా విధానం 2020 సందర్భంలో భారతీయ విజ్ఞాన వ్యవస్థ గురించి తెలుసుకోవడం ఈనాటి అవసరమన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రమేష్ రెడ్డి, డాక్టర్ ఎం.మాధవీలత, హెచ్ఓడీ, హెచ్‌అండ్ఎం, విద్యా సంస్థల్లో ఈ తరహా కార్య క్రమాలు నిర్వహించేందుకు చొరవ చూపడం గురించి కన్వీనర్ కో కన్వీనర్ వి.జాహ్నవి, వి.విజయలక్ష్మి డాక్టర్.ఎ.వి. నరసింహారావు, పీఐ,ఐకేఎస్‌పరిశోధనా కేంద్రాలను అభినందించారు.

ఆస్పత్రిలో మౌలిక వసతులు కల్పించండి

డిప్యూటీ మేయర్‌కి తమ సమస్యలను విన్నవించుకున్న లాలాపేట ఆస్పత్రి వైద్య సిబ్బంది, డాక్టర్లు



నవతెలంగాణ-ఓయూ

తుకారం గేట్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూపీహెచ్‌సీ) లాలపెట్, ప్రభుత్వ ఆస్పత్రిలో సోమ వారం డెవలప్‌మెంట్ సొసైటీ (హెచ్‌డీసీ) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి పలు సమస్యలను వివరించారు. అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో వైద్య సిబ్బందికి ఆస్పత్రిలో కనీస మౌలిక సదుపాయాలు లేవని డ్రెస్సింగ్ రూమ్, మంచినీరు, బోర్ వాటర్, వివిధ రోగాల బారిన పడిన రోగులకు కూడా టాయిలెట్స్ లేవని డిప్యూటీ మేయర్‌కు తమ సమస్యలను విన్నవించుకున్నారు. స్పందించిన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు, రాష్ట్రంలో చలి తీవ్రత అధికంగా ఉన్నందు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, రోగాల బారినపడకుండా కాపాడుకోవాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే పిల్లలకు తక్షణ వైద్యం అందించి తగిన జాగ్రత్తలు సూచనలను వారికి అందజేయాలని తెలిపారు. ఈకార్యక్ర మంలో సీనియర్ పబ్లిక్ హెల్త్‌ఆఫీసర్(ఎస్‌పీహెచ్ఓ) డాక్టర్ జయశ్రీ,మెడికల్‌ఆఫీసర్(ఎంఓ) డాక్టర్ సౌశీల్య రాణి, ఆస్పత్రి సిబ్బంది, స్టాఫ్ నర్స్ తదితరులు పాల్గొన్నారు.

గజారోహణ మహోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గోపీనాథ్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



శ్రీనగర్ కాలనీ శ్రీఅయ్యప్ప స్వామి వారి గజారోహణ మహోత్సవాన్ని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పాల్గొని ప్రారంభించారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో జూబ్లీహిల్స్ హ్యాట్రిక్ శాసనసభ్యులు, హైదరాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో యూసఫ్ గూడా డివిజన్ కార్పొరేటర్ రాజకుమార్ పటేల్, దేవాలయ కార్య నిర్వహణ అధికారిని, ఎన్ లావణ్య, దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ స్వామి,దేవాలయ పాలక మండలి సభ్యులు సంతోష్‌బిగౌడ్, ఐలపాక నర్సింగ్ దాస్, కే వెంకట చలమయ్య, డి.వెంకటేశ్వరరావు, బి.మోహన్ రెడ్డి, కే.సాంబశివరావు, కేఎస్ సంతోష్ కుమార్, పి నవీన్‌పటేల్, అరుణ, వి.ఆదిలక్ష్మి, కట్టా లక్ష్మి, వి సుష్మ సి హనుమంతరావు, మురళీధర్ శర్మ, దేవాలయ అర్చకులు అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ ట్రెండ్స్‌కు అనుగుణంగా ముందుకు సాగాలి : విజయ్ చావ



నవతెలంగాణ-ఓయూ

మారుతున్న మార్కెట్ ట్రెండ్స్ అనుగుణంగా ముందుకు సాగాలని అప్పుడే జీవితంలో సులభంగా రాణిస్తు ఉద్యోగాలు సంపాదించవచ్చు అని యూఎస్ ఎఎం పౌరు టెక్నాలజీ సీఈఓ విజయ్‌చావ అన్నారు. సోమవారం ఓయూ డిపార్టుమెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ వారి ఆధ్వర్యంలో "గోల్డెన్ జూబ్లీ సందర్భంగా మోడ్రన్ ట్రెండ్స్ ఇన్ గ్లోబల్ మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్ " కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ అండ్‌హెడ్ ప్రొ.డి.శ్రీరాములు, ప్రొ.వెంకటయ్య, ప్రొ.స్మిత సాంబ్రాణి,సుధ, ప్రొ.సంపత్ కుమార్, ప్రొ.విద్యా సాగర్, విద్యార్థులు,అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీ దేవి నల్ల పోచమ్మ ఆలయంలో అన్నదానం



నవతెలంగాణ-కంటోన్మెంట్

భాంటీయా కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో బోయిన్‌పల్లి బాపూజీనగర్‌లోని శ్రీ దేవి నల్ల పోచమ్మ దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేసి అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు భాంటీయా కుటుంబ సభ్యులను ఆలయ కమిటీ వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోర్డు మాజీ ఉపాధ్య క్షుడు జంపన ప్రతాప్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాంటీయా కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ కమిటీ సభ్యులు అజిత్ కళ్యాణ్, ప్రేమ్ కుమార్ ముదిరాజ్, రామారావు, శేఖర్ ముదిరాజ్, కాంపల్లి శ్రీకాంత్ తో పా టు విఆర్ ఆసుపత్రి ఎం.డి.నంద కిషోర్, టింకు గౌడ్, అజయ్ యాదవ్, అరుణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళా మృతి

నవతెలంగాణ-బంజారాహిల్స్



గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలి పిన వివరాల ప్రకారం వనస్థలిపురం సయాబ్ నగర్‌లో నివాసముంటున్న చంద్రకళ (35) ఇద్దరు పిల్లలు 10 సంవత్సరాల క్రితమే ఆమె భర్త మృతి చెందగా పిల్లల చదువు బాధ్యతలు తీసుకొని నగరంలో వివిధ ప్రాంతాలలో విధులు నిర్వ హిస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. చంద్రకళ ఆరు నెలల క్రితం బంజారాహిల్స్‌లోని పార్క్ హయాత్ హెూటల్లో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నారు.ఆదివారం విధులకు హాజరవుతున్న ఆమె వనస్థలిపురం నుండి పివిఆర్ సినిమాక్స్ వైపు బస్సు దిగిఎల్‌వీ ప్రసాద్‌వైపు రోడ్డు దాటుతున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

బోర్డు సీఈఓని కలిసిన ఎమ్మెల్యే లాస్య నందిత

నవతెలంగాణ-కంటోన్మెంట్



కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే లాస్యనందిత సోమవారం కంటోన్మెంట్ బోర్డ్ సీఈఓ మధుకర్ నాయక్‌తో భేటీ అయ్యారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం తొలిసారిగా బోర్డు కార్యాల యానికి విచ్చేసిన ఎమ్మెల్యే లాస్య నందితకు సీఈఓ మధు కర్ నాయక్ శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే లాస్యనందిత ప్రజా సమస్యల గురించి ప్రస్తావించారు. రోడ్లు, డ్రయినేజీ, నీటి సమస్య, కమ్యూనిటీహాళ్ల సమస్య గురించి మాట్లాడారు. వెంటనే ఈ సమస్యలను పరిష్క రించాలని ఎమ్మెల్యే నందిత చెప్పారు. ఇందుకు సీఈఓ మధుకర్ నాయక్ సానుకూలంగా స్పందించిన బోర్డు సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత, టీఎన్ శ్రీనివాస్, పనస సంతోష్, వంగల మల్లే ష్, రవికుమార్, కర్ణ కుమార్, దేవులపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా పెన్షనర్స్ దినోత్సవం



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ లోని రైల్వే నిలయం ఆడిటోరియంలో ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వే మెన్స్ ఫెడ రేషన్ ఆధ్వర్యంలో పెన్షనర్స్ డేఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథి పీసీపీఓ కిషోర్ బాబు మాట్లాడుతూ ఏఐఆర్ఆర్ఎఫ్ సేవలను కొనియా డారు. రైల్వే పెన్షనర్లకు ఏ సమస్య వచ్చినా సహాయం చేయడానికి దక్షిణ మధ్య రైల్వే సిద్ధమ న్నా రు. అతిథిశేష సాయి మాజీ పీసీపీఓ, ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వే ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సందేశం ఇచ్చారు. పెన్షన్ ఫిష్ స్టేషన్‌లో చాలా మార్పులు చేయాల్సిన అవసరం ఉందని, సంఘాలన్నీ ప్రభుత్వాలుపైన ఒత్తిడి వేయాలని కోరారు. కేఎం స్వామి జాయింట్ జనరల్ సెక్రెటరీ మాట్లాడుతూ అఖిల భారత పెన్షనర్స్ డే సందర్భంగా పలు విషయాలు తెలిపారు. ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ కార్య దర్శి కృష్ణమోహన్ మాట్లాడుతూ పెన్షనర్స్ సంఘాలు అన్ని కలవాల్సిన అవసరం ఉందని, దేశంలోని పెన్షనర్స్ ఎదు ర్కొంటున్న సమస్యల్ని ప్రస్తావించారు. అఖిలభారత అధ్య క్షులు సాగరం శ్రీధర్ మాట్లాడుతూ దేశంలో పెన్షనర్స్ ఎదుర్కొంటున్నవాళ్లనుముందు ఉంచారు. ఈసంఘం అఖిల భారతీయ స్థాయిలో చేసే కృషిని వివరించారు.డివి.రావు, సభానంతరం 80 సంవత్సరాలు వయస్సు దాటిన పెన్షనర్లనుసత్కరించారు. ఈ కార్యక్రమానికి శివకుమార్ అధ్యక్షత వహించగా కృష్ణకుమారి వందన సమర్పణ చేశారు.

కార్పొరేటర్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ అధికారులతో సమీక్ష



నవతెలంగాణ-ఓయూ

సీతాఫల్ మండి వార్డు కార్యాలయంలో సోమవారం సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ జీహెచ్ఎంసీ అధికారులతో సమీక్ష సమావేశన్ని నిర్వహించారు. నామలగుండులోని వార్డు కార్యాలయంలో పెండింగ్ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్ పనులు త్వర గా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వార్డు కార్యాలయం అధికారిణి సంధ్యతో వార్డు ఆఫీస్‌లో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు ఎంత వరకు పరిష్కారమతున్నాయని అడిగి తెలుసు కున్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా పని చేయాలని వార్డు కార్యాల యు సిబ్బందిని కార్పొరేటర్ సామల హేమ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ కౌశిక్, యూసీడీ అధికారిణి దనశ్రీ, వార్డు కార్యాలయ అధికారిణి సంధ్య పాల్గొన్నారు.

గోల్డెన్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకానున్న రాష్ట్రపతి

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఎంఎస్ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ గోల్డెన్ జూబ్లీ వేడుకలను ఈ నెల 20న పరేడ్ గ్రౌండ్స్, సికింద్రాబాద్‌లో ఘనంగా నిర్వహిం చనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవాల వ్యవస్థాపక చైర్మెన్ ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ ఈ వేడుకల్లో శాశ్వత విజయం పున రుద్ధరణ, ఎంఎస్ఆర్ జర్నీ, స్వర్ణోత్సవాన్ని గుర్తుచేసుకోవడానికి సమావేశమవుతుట్లు తెలిపారు. యాభై సంవత్సరాల క్రితం, ఒక దార్శనికతతో ఒక ప్రయాణం ప్రారంభమైందని, 1974 సంవ త్సరంలో మా మొదటి పాఠశాల ప్రారంభించినప్పటి నుంచి సాధించిన అద్భుతమైన పురోగ తిని ప్రతిబింబిస్తూ విజయాల శిఖరాగ్రానికి చేరుకున్నయనే విషయాన్ని ఉత్సవాల్లో వ్యవస్థాపక చైర్మెన్ తెలియజేశారు. గత అర్ధ శతాబ్దపు సారాంశాన్ని నిర్వచించే ముఖ్యమైన మైలురాళ్ళు, ఆవిష్కరణలు క్షణాలను వివరిస్తూ, మల్టీమీడియా ప్రెజెంటేషన్ల ద్వారా సంవత్సరాల తరబడి వ్యామోహపూరిత ప్రయాణం ప్రదర్శించబడుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

11
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
మంగళవారం | డిసెంబర్ 19, 2023 | www.navatelangana.com

ఎస్ఆర్‌నగర్‌లో డ్రగ్స్ పట్టివేత

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎస్ఆర్‌నగర్‌లోని ఓ అపార్టుమెంట్‌పై దాడి చేసిన నార్కోటిక్ బ్యూరో అధికారులు డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. నెల్లూరు జిల్లాకు చెందిన యువకుల పార్టీలో డ్రగ్స్‌ను సరఫరా చేసినట్టు తెలియడంతో దాడి చేసినట్టు తెలిసింది. పట్టుబడిన వారిలో ఓ రాజకీయ నాయకుడి కుమారుడున్నారని సమాచారం. అపార్టుమెంట్ సమీపంలో స్వాధీనం చేసుకున్న కార్లలో రాజకీయ నేతలకు చెందినవిగా పోలీసులు గుర్తించారు. ఓ కార్ నెంబర్‌ప్లేట్‌పై సుడా చైర్మెన్ అని స్టిక్కరింగ్ ఉంది. సుడా చైర్మెన్ కుమారుడు పుట్టిన రోజుని గోవా నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి పార్టీలో పాల్గొన్నవారికి ఇచ్చినట్టు తెలిసింది. మొత్తం 12 మందిని అదుపులోకి తీసుకున్నారు.



బంజారా హిల్స్ కేబీఆర్ పార్క్ వద్ద ఆదివారం బంజారా హిల్స్ బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి రోగులకు అలాగే రోడ్డుపై ఉండే అనథలు,అభాగ్యులు క్యాన్సర్ రోగులకు సుఖీ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆహార పదార్థాలు, బట్టలు ఇతర సామగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం నిరంతరం జరుగుతుందని సంస్థ చైర్మెన్ డా. శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బంజారా హిల్స్



ఇటీవల మోకాలుకు శస్త్ర చికిత్స చేయించుకొని వైద్యుల సూచనల మేరకు రెడ్ హిల్స్ లోని ఆయన నివాస గృహం లో విశ్రాంతి తీసుకుంటున్న ప్రభుత్వ పూర్వ సలహాదారు, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ పూర్వ చైర్మెన్ డాక్టర్ కె వి రమణ ను మాజీ మంత్రి టీ.హరీశ్‌రావు సోమవారం పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు త్వరలోనే సంపూర్ణ ఆరోగ్య వంతులు గా మరల సాంస్కృతిక సాహితీ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

నవతెలంగాణ-కల్చరల్

ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా గవర్నర్ ప్రసంగం

- కేసీఆర్ ప్రస్తావన లేకుండా తెలంగాణ చరిత్ర అసంపూర్ణమే
- మాజీ మంత్రి మహమూద్ అలీ



నవతెలంగాణ-సంతోష్ నగర్

అసెంబ్లీలో తెలంగాణ గవర్నర్ ప్రసంగం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఉందని మాజీ మంత్రి మహమూద్ అలీ అన్నారు. గవర్నర్ ప్రసంగం చాలా నిరాశాజనకంగా ఉందని, వాస్తవానికి దూరంగా ఉందని పేర్కొన్నారు. మలక్ పేట్ నియోజకవర్గం అజాంపూర డివిజన్ పరిధిలోని స్థానిక నాయకులు సోమవారం ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అద్భుతమైన పాలనా రికార్డును నెలకొల్పిందని తెలిపారు. అయితే గవర్నర్ ప్రసంగంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సాధించిన విజయాల ప్రస్తావన లేకపోవడం విశేషం అన్నారు. మరోవైపు బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేండ్ల అద్భుతమైన, ఆదర్శప్రాయమైన పాలనను నియంతృత్వ పాలనగా అభివర్ణించడం దిగ్భ్రాంతికరమని.. తెలంగాణకు ఇప్పుడు స్వాతంత్ర్యం వచ్చిందని, స్వాతంత్ర్య గాలి పీల్చుకుంటోందని అనడం సరికాదన్నారు. గవర్నర్‌ను కాంగ్రెస్ తప్పుదోవ పట్టించిందని..

బీఆర్ఎస్‌కు అనుకూలంగా లక్షలాది మంది ఓటర్లు ఓటు వేశారన్నారు. ఈ లక్షలాది ప్రజలను గవర్నర్ మాటలు అవమానించినట్లే కాదా అని ప్రశ్నించారు. గవర్నర్ ప్రసంగంలో ముస్లింలకు సంబంధించి ఒక్క పదం కూడా లేదని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు కల్లబొల్లి వాగ్దానాలు చేసిందని చెప్పారు. అయితే అది కూడా గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావించలేదన్నారు. కాంగ్రెస్ అధికారం కోసమే ప్రజలకు ఆచరణ సాధ్యం కాని వాగ్దానాలు చేసి నేడు హామీల అమలు విషయంలో అప్పుల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు యత్నిస్తోందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోసే బదులు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై కాంగ్రెస్ దృష్టి సారించాలని సూచించారు. గాంధీజీ ప్రస్తావన లేకుండా భారతదేశ స్వాతంత్ర్య చరిత్ర ఎలా పూర్తికాదని, కేసీఆర్ లేనిదే తెలంగాణ స్వాతంత్ర్య చరిత్ర కూడా అసంపూర్ణమని అన్నారు.



హస్తినాపురం డివిజన్ యాదవ సంఘం నాయకులు ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డిని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా సోమవారం కలిసి అభినందించారు. బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు జాల శ్రీనివాస్ యాదవ్, కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయ ధర్మకర్త భూపేష్, గుప్తా నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నారగోని శ్రీనివాస్ యాదవ్ పలువురు నాయకులతో కలిసి ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గానికి ఎమ్మెల్యే చేసిన అభివద్ధి పనుల గురించి మాట్లాడారు .వారితో యాదవ సంఘం నాయకులు ఆమదాల రవియాదవ్, గొల్లపుల్లి శేఖర్ యాదవ్, ఆమిడాల మల్లేష్ యాదవ్, శంకర్ యాదవ్, రాంబాబు యాదవ్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ - హస్తినాపురం

ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజావాణికి వచ్చే అర్జీలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పాటు కావడంతో వారు ప్రవేశపెట్టిన పథకాల అమలుకు అధికారులందరూ కృషి చేయాలన్నారు. జిల్లా అధికారులు తమకు వచ్చిన అర్జీలపై సమీక్ష నిర్వహించి సత్వరమే పరిష్కరించాలని అధికారులను కోరారు. ఆరోగ్య,విద్య, దేవాదాయ శాఖలలో అపరిష్కృతంగా ఉన్న అర్జీలను త్వరగా పరిష్కరించాలన్నారు. ప్రజా ప్రతినిధుల ద్వారా వచ్చిన అర్జీలను జాప్యం చేయకుండా



సత్వరమే పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 59 అర్జీలు వచ్చాయి. అందులో గృహ నిర్మాణ శాఖవి 14, ఇతర శాఖలకు సంబంధించి 45 అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వెంకటాచారి, హైదరాబాద్ ఆర్డీవో సూర్య ప్రకాష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ ముజీబ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేనీ(ముజీబ్) జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్‌తో కలిసి సోమవారం బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిశారు. మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టినందుకు ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రవాణా శాఖలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున, అన్ని సమస్యలపై త్వరలో కూలంకషంగా చర్చించి.. వాటిని పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకుంటానని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు శంకర్, రవాణా శాఖ యూనిట్ అధ్యక్షుడు అరుణేందర్ ప్రసాద్, కార్యదర్శి పవన్ కుమార్, కోశాధికారి ఉదయ్ రాజ్, ఉపాధ్యక్షుడు మహమ్మద్ పర్వేజ్, సంయుక్త కార్యదర్శి శ్రీలత, కార్యనిర్వహణ కార్యదర్శి నవీన్ కుమార్, వాసిఫ్ ఇక్బాల్ పాల్గొన్నారు.

ఇందిరా పార్క్ లో క్రిస్మస్ వేడుకలు

- శాంటా తాతగా బి.సరోజని రామారావు



నవతెలంగాణ-సిటీబ్యూరో

క్రిస్మస్ పండుగ ప్రేమకు చిహ్నంగా భావిస్తారని డా.హిప్నో పద్మా కమలాకర్, జి.కృష్ణవేణి అన్నారు. సోమవారం ఉదయం డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ లో క్రిస్మస్ వేడుకలు సైనిక్ పూరి భవన్ స్కూల్ పిల్లలతో ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ తాతగా యోగా గురు బి.సరోజని వేషం వేసి అందరినీ ఆకట్టుకోవటమే కాకుండా పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యోగా గురు బి.సరోజని, బి.రామారావు, డా.గీత, జి.కృష్ణవేణి, సైకాలజిస్ట్ జ్యోతి రాజా, యశోద , పూర్ణ కుమారి, హిత ,శ్రీలత,ఉషా, సుజాత, ధనలక్ష్మి, పి.స్వరూపా రాణి , శోభా రాణి, అడ్వకేట్ రాజేంద్ర కుమార్, దేవేంద్ర సింగ్, ప్రకాష్, రాజా నరసింహ, వేంకటేశ్వర రావు, డా.ఓం ప్రకాష్, ప్రహల్లాదు, భవన్ స్కూల్ పిల్లలు, టీచర్స్, యోగా సాధకులు పాల్గొన్నారు.

మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కోసం మౌన దీక్ష

నవతెలంగాణ-బాలానగర్



రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని, ఎస్సీ వర్గీకరణ బిల్లు వెంటనే పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించాలనీ దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు బుదాల బాబురావు అన్నారు. వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలని ప్రధాన డిమాండ్‌తో మాదిగ సంఘాల ఐకాసా చైర్మెన్ డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో సోమవారం నుంచి న్యూఢిల్లీలోని అంబేద్కర్ భవన్ దగ్గర అంబేద్కర్ విగ్రహం ముందు మాదిగ సంఘాల నాయకులు, కార్యకర్తలు మౌన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ పిడమర్తి రవి మాట్లాడుతూ ప్రధాని మోడీ ఎన్నికల సందర్భంగా మాదిగల కు వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చారని గత పది సంవత్సరాల నుంచి వర్గీకరణ అంశాన్ని కేవలం ఎన్నికల కోసమే బీజేపీ అధినాయకత్వం మాదిగలను వాడుకుంటున్నారన్నారు. కానీ మాదిగల న్యాయమైన డిమాండ్ ఎస్సీ వర్గీకరణ అందరిని ద్రాక్షగా మిగిలిందని.. మాదిగల చిరకాల కోరిక ఈ పార్లమెంట్ సమావేశంలో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. మంగళవారం న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా నిర్వహిస్తామని అందుకు తెలంగాణలోని వివిధ మాదిగ సంఘాలు, కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం సంఘీభావం తెలుపుతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిరసన కార్యక్రమాలను గుర్తించి వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టకపోతే ఆమరణ నిరాహార దీక్షకు వెనుకాడమని అన్నారు.మాదిగ రాజకీయా వేదిక అధ్యక్షులు చంద్రశేఖర్,దళిత సంక్షేమ సంఘం ఉప అధ్యక్షులు బుదాల బాబురావు, ఎమ్మెస్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ, మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు దుబ్బయ్యకురుపాటి సుదర్శన్, బొర్ర సురేష్, మాదిగ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కార్తీక్, బండి మోహన్ ,రవి కిరణ్, గద్దల రమేష్, తిరుమల రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

IN THE COURT OF THE ADDL SENIOR CIVIL JUDGE AT: SIDDIPET
H.M.O.P: 212 OF 2019
BETWEEN:
CHINTHALA ALIES KASA MADHAVI ......PETITIONER
AND
CHINTHALA RANJITH REDDY ...RESPONDENT

NOTICE
Please take notice that the above said Hon"ble court as directed to issue notice to you to appear before said Hon"ble court H.M.O.P: 212 of 2019.Hence be presented before the said Hon"ble court on 21-12-2023, in person or to your counsel/advocate by 10.30 a.m without fail.
(By order of the hon"ble court)
DEVUNOORI RAVINDER
ADVOCATE,
H:NO: 9-3-132/2,
MOHINPURA
SIDDIPET, PINCODE:502103,
9849153868

Loss of Document

I lost my SSC original memo while shifting. If found return to D. Gopalkrishna Rao H.No. 3- 6-670, 201 Jagapathi Iconica, Street No.11, Himayatnagar - 500029. **Ph.7331130518**

IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE-cum-XI METROPOLITAN MAGISTRATE COURT, AT: Rajendra Nagar
OS.NO. 601 OF 2023
Between:
Smt.K.Balamani & others .....Plaintiffs
AND
1.Tasildhar Shamshabad Mandal, R.R. District
2.All Concern .....Respondents

NOTICE
That the plaintiffs herein had filed the above suit for declaration of legal heirs, deceased late **Sri. Ramagalla Ramaiah Alias Ramulu** was expired on dated **12-12-2019.** That the plaintiffs are legal heirs of late **R.Ramaiah** and the hon'ble court has order to issue publication that If anybody have any objection the said claim they may appear the above said ho'nble court on dated **28-12-2023 at about 10:30 AM,** otherwise the matter will be proceed according to the law. Hence, this notice.
(BY ORDER OF THE COURT)
(K. PANDU RANGA REDDY)
ADVOCATE

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.S.NO. 2694 OF 2021
Between:-
HDFC BANK Rep.by its Authorized Officer, Hyderabad. .....Plaintiff
And
PRAMOD KIDS WORLD AND OTHERS .....Defendant
To
1. PRAMOD KIDS WORLD, REP BY ITS PROPRIETOR Mr. MOHAN KUMAR DHANUKA, H.No: 1-7-201 G/1,2,3 AND 6, PARADISE COMPLEX, PG ROAD, SECUNDERABAD, HYDERABAD. 500003
2. Mr. MOHAN KUMAR DHANUKA, PLOT No. 103, PARK VIEW COLONY, OLD BOWENPALLY, SECUNDERABAD, HYDERABAD. 500001.
3 Mrs. SAKSHI DHANUKA, W/O Mr. MOHAN KUMAR DHANUKA, PLOT No. 103, PARK VIEW COLONY, OLD BOWENPALLY, SECUNDERABAD, HYDERABAD. 500001. .....Defendant

Please take notice that the Plaintiff has filed the above suit for recovery and the same is coming for your appearance on 19.01.2024. You are hereby directed to appear before the Hon'ble X Junior Civil Judge, City Civil Court at Hyderabad either in person or through Advocate on **19.01.2024** at 10.30 A.M., failing which the matter will be decided in your absence.
"BY ORDER OF THE COURT"
M.V. KINI & Co.,
Advocates & Solicitors,
Office at H.No.1-8-308/5/1, No 301 & 302, 3rd Floor, Patigadda, Begumpet, Hyderabad - 500 016.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: IBRAHIMPATNAM.
O.S.NO.85 OF 2021
Between:
K.Nirmala .....Plaintiff
AND
S.Papaiah (died per LR's) and Others .....Defendants
To,
1.M/s.City Square Enterprises Private Limited, Rep.by S.Raghavendra, S/o.P.V.Sathyanarayana, Aged about 45 years, Occ:Employee, R/o.505, Fifth Floor Pavani Prestige, Ameerpet, Hyderabad - 500080. -DEFENDANT NO.11
2.Krothapally Chella Kumari, W/o. K.Sudhakara Babu, Aged about 63 years, Occ: House Wife, R/o.Q.No. C/7 Senior Staff Quarters, A.G.N.R Agriculture Univercity, Rajendhra Nagar, Hyderabad-500030. -DEFENDANT NO.18

Take notice that the Plaintiff herein have filed the above suit for Partition and Separate Possession against the Defendants in respect of the suit schedule property. The above Suit is posted on **28-12-2023** for your appearance before the Honourable Court. Therefore you are hereby called upon to appear before the Honourable Court at **10:30.A.M.on 28-12-2023** in person or through an advocate, failing which the matter will be decided on merits.
//By order of the Hon'ble court//
V.LAXMAN
V.Raju Goud
Advocates
Flat No.G1, Vijetha Laxmi Residency, Saleemnagar, Malakpet, Hyderabad.
Counsel for Plaintiff

PUBLIC NOTICE

The General public are hereby informed that my client **Sri Mutukula Srikanth Kumar S/o. Mutukula Sudharshan,** R/o. H.No.6-2-93, Nirmal Nagar, Near United Church, Sanikpuri, Medchal-Malajgiri District, Telangana-500094, Ph.No.6281914164, is the absolute owner and possessor of all that Plot No.30,admeasuring 250 Sqyds or 209 Sq. Mtrs in survey number 289 & 290 situated at Nadergul(V), Balapur (M), Ranga Reddy District, Telangana State."Hereinafter referred to as Schedule Property". That in the month of October 2022 the agents of M/s. HONEYY CONSTRUCTIONS, Rep by its Managing Partner Sri.Mukka Obul Reddy, S/o.Late. M. Krishna Reddy,R/o.Plot No:LIG-17,D.No:4-51-13/1, Honeyy Group Building, Lawsons Bay Colony,Visakhapatnam, AP–530017, PH:0891–2576235, having their Corporate office at Hyderabad at various locations and other states have approached my client intending to develop the Schedule property.
That in the month of December 2022 the saidM/s. HONEYY CONSTRUCTIONSRep. by its Managing Partner Sri.Mukka Obul Reddy entered into an "DEVELOPMENT AGREEMENT COUPLED WITH IRREVOCABLE GENERAL POWER OF ATTORNEY" without the free will and consent of my client. Note:(Facts of the case more detailedly explained in the Legal Notice sent to M/s. HONEYY CONSTRUCTIONS, Dt.16/08/2023).That further the agents advised my client to divide the Schedule Property in to two parts i..e 125 Sq.yds each as it would be easier for them to obtain GHMC permissions for constructions.Subsequently my client alienated part of the schedule property in favour of his wife's name. That my client frequently communicated with the M/s. HONEYY CONSTRUCTIONS its agents by all means and requested them to get the document executed in favour of M/s. HONEYY CONSTRUCTIONS / Developer for which they never responded.Finally my client bonafidely got issued Legal Notice to the said company/Firm i..eM/s. HONEYY CONSTRUCTIONS, Rep by its Managing Partner Sri.Mukka Obul Reddy, S/o.Late. M. Krishna Reddy, R/o.Plot No:LIG-17,D.No:4-51-13/1, Honeyy Group Building, Lawsons Bay Colony, Visakhapatnam,AP–530017, PH:0891–2576235, dated 16-08-2023 calling upon them to get the said "DEVELOPMENT AGREEMENT COUPLED WITH IRREVOCABLE GENERAL POWER OF ATTORNEY" executed in their favour within 15 days from the date of receipt of the notice, else the said agreement shall be deemed cancelled and my client shall be at liberty to sell the Schedule Property to any prospective purchasers.My client was further willing to refund the advances received if any after deducting all the expenditures.That after giving more than reasonable time to the said M/s. HONEYY CONSTRUCTIONS, Rep by its Managing Partner Sri.Mukka Obul Reddy, S/o.Late.M.Krishna Reddy nor his agents have come forward to get the said agreement executed in their favour. In the event the said "DEVELOPMENT AGREEMENT COUPLED WITH IRREVOCABLE GENERAL POWER OF ATTORNEY" which was obtained without consent of both parties is deemed cancelled and now my client is at his liberty to alienate the scheduled property to any prospectives purchasers in what so ever manner he deems fit and proper. If any person(s) has any right, title or interest over the above property, they may contact the undersigned with all relevant documents and objections if any in writing within 10 days.If no objections are received, claims made thereafter shall not be entertained.
Sd- A. SASHANK,
Advocate,
H.No. 37-10/9, P.No. 58, Defence Colony, Sainikpuri, Medchal-Malkajgiri District,TS- 500094.
Mobile: 7396593388

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS: AT KHAMMAM
DISPUTE NO. 117 OF 2021.
M/s. Kapil Chits (Telangana) Private Limited, H.NO.9-4-2, Ist Floor, Sri Sai Complex, Station Road, Khammam Town & District, Represented by its Foreman, M.Padmavathi W/o. Venkateswara Rao, Age: 45 Years, Occ: Foreman Of above, ...DISPUTANT
VERSUS
Mr.Palaparthi Ravi Kumar, & 5 Others
To
Opponent No.1. Palaparthi Ravi Kumar, S/O. Kotaiah, Age: 35 years, OCC: Commission Agent & Agriculture at Kothapatnam, R/O.H.No.2-16, Grama Savad Near Rice Mill, Alluru Village, Kothapatnam Mandal, Prakasham District.
Opponent No.2. Arimanda Shiva Rama Krishna Reddy, S/O. Sambi Reddy, Age: 50 years, OCC: Prop:Sri Gayathri apparels at Hyderabad, R/O. H.No.14-91, RN Reddy Nagar, Hanumanagar, Road No.143, Meerpet Hyderabad Ranga Reddy District.
Opponent No.4. Rani Srinivasa Rao, S/O. Suryanarayana Murthy, Age: 51 Years, OCC: M/S Sri Industries Jeedimetla-Quthubullapur, Hyderabad, R/O.H.No.13-1/2/F-102, F.No.102, 1st Floor, Niharika Apartment, Saipuri Colony, Malkajigiri-Medchal District.
Opponent No.5. Palaparthi Raghu Babu, S/O. Kotaiah, Age: 48 Years, OCC: Conductor-Jeedimetla Depo Hyderabad, R/O.H.No.10-80, Srinivasa Colony Ramachandrapuram, Near Govt. Hospital, Medak District.
Opponent No.6. Shaik Jani Begam, D/O. Mahaboob, Age: 49 Years, OCC: Prop: Femina Beauty and Spa at Anandabag, R/O.H.No. 26-141/1/104, Plot No.4, 3rd Floor, Arpanna Appartments, Sharad Nagar, Anandbagh, Malkajgiri-Medchal District. ....OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs.18,30,579=00 against you and others and where as the above Arbitration/Dispute is posted to **09-01-2024** for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/ Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.
Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

IN THE COURT OF THE HON'BLE CO OP TRIBUNAL AT : HYDERABAD
O.P.NO. 28/23 OF 2023
Between:
SRI SAI MAC SOCIETY LTD ....PETITIONER
AND
K Anitha & Others .....RESPONDENTS
1.K Anitha W/o Kalidas R/o Flat No. 504,Sai Towers, Narasimha Nagar Colony, Mallapur, Hyderabad - 500076
2.K Kalidas S/o Ragavaiah R/o.Flat No.504,Sai Towers, Narasimha Nagar Colony, Mallapur, Hyderabad - 500076
3.T.Chinnaiah S/o Gamguiaiah H. No.7-1-619/43A, Gayathrinagar Ameerpet, Mythrinagar SR Nagar, Hyderabad-500038

Take notice that the petitioner field the above suit against you for recovery of Rs 51,13,338/- and the suit is stands posted to on **27-12-2023** for appearance. Hence All are hereby directed to be present on **27-12-2023 at 10:30.A.M** before the above court either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on the record.
(BY ORDEROF THE COURT)
KANCHERLA RAAJA
Advocate
11-12-355, Road No.5, R.K. Puram, Hyderabad-500 102
Cell: 9396539895

NOTICE
BEFORE THE I ADDL. FAMILY COURT JUDGE, CCC AT: SECUNDERABAD
F. C.O.P.NO. 745/2022
Between:
Samyuktha .....Petitioner
A N D
Pattabhi Rama Sastry .....Respondent
To,
Pattabhi Rama Sastry
R/o.Plot.No.7A,
DLR Enclave,
Sainikpuri,
Secunderabad – 500 094.

Take notice that the Petitioner herein filed F.C.O.P. 745 /2022 on the file of the 1-Additional Family Court, CCC at Secunderabad, notice was served on the above Respondent in given address but the notices were returned unserved. The Hon'ble court directed to serve notice through substitute service and posted the matter to 01-02-2024. Therefore, you are required to appear in person or through an advocate on **01-02-2024 at 10.30 a.m.** before the Hon'ble I Addl. Family Court, CCC at Secunderabad, failing which the matter will be heard and disposed off in your absence.
//BY ORDER OF THE COURT//
Smt. R. Deepa,
ADVOCATE
Flat No.6, Tirumala Towers, Golconda X Roads, Hyderabad.
Mobile: 7893796385

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: AT ALAIR
O.S.NO. 2 OF 2021
BETWEEN:
Kavadi Agaiah & Others ....PLAINTIFFS
AND
Kavadi Swamy & Others ....DEFENDANTS
To,
1.M.Laxmi, W/o. M.Raghavender Reddy, age 32 years, Occ: House wife, R/o. H.No.8-43/11/C, Balaji Hills Colony, Boduppal, Ghatkesar Mandal, Medchal-Malkajgiri Dist.
2.Nagisetty Yashodarekha, W/o. Nagisetty Venkataraju, age 43 yers, Occ: House wife, R/o. H.No.6-85, S.N. Colony, Near Sunday Market, Ramachandrapuram Mandal,Medak Dist.
3.Rajputh Jithender Singh, S/o. Rajputh Udayaveer Singh, age 34 years, Occ: Business, R/o. Plot No.132, Madhura Nagar, Mansoorabad, GSI(Sr) Bandlaguda, Hayathnagar, Ranga Reddy Dist.
4.Kanhaiyalal Vishwakarma, S/o. Late Sriram Gati, age 49 years, Occ: Business, R/o. H.NO.8-3-169/249,HF Nagar, Borabadna, Hyderabad, Ranga Reddy Dist.
5.Jorrigala Anitha, W/o. J.Hanumanth, age 38 years, Occ: Business, R/o.H.No. 3-40, Korremula Road, Venkatadri, Narapally Village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri Dist.
6. Talsani Bhoopal Reddy, S/o. Ramchandra Reddy, age 56 years, Occ: Business, R/o. Flat No.202, Road No.3, Venkateshwara Colony, Saroornagar, K.V Ranga Reddy Dist.
...DEFENDANT NO.5,7,9 to 12

NOTICE
Take notice that the above said case filed for partition and separate possession against you and others and you are intentionally avoiding to receive the court summons by court and R.P.A.D as such court ordered to publish your summons in daily paper. Hence please take notice that above said suit is posted for your appearance on 02-01-2024 at 10.30AM for your appearance and if you failed to appear either personally or throguh and advocate on above said date,you will be set exparte and matter will be decided as per law. Hence this notice for your information.
// BY ORDER OF THE COURT//
V.NARSI REDDY
CH.RAJASHEKAR REDDY
Advocate,Bhongir.

IN THE HON'BLE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE CUM-XIV ADDL METROPOLITAN MAGISTRATE: RANGA REDDY DIST: AT: HAYATNAGAR
O.S. No. 854 OF 2023
BETWEEN:
V.S.V.Pavan Kumar .....Plaintiff
And
V.Chakri Phani Kumar and others. .....Defendants
To
V. ChakriPhani Kumar, S/o. Not known to the Plaintiff
R/o. H. No. B-484, Sector-3, N.G.O's Colony, Vanasthalipuram, Hyderabad – 500 070, TS.

Please take notice that the Plaintiff filed the above said suit for declaration to declare the Plaintiff is the sole Legal Heir of Late V.Bhaskara Rao who died on 31-07-2022 and Declaration & Cancelation of Gift Settlement Deed bearing Document No. 2939 of 2010 dated 25-11-2010 and consequently to declare the Plaintiff is the lawful owner of Plaint Schedule Property. The Hon'ble Court was pleased to direct the Plaintiff to issue notice by way of publication against the Defendant No.1 and the Case is posted to 10-01-2024 at 10:30 A.M, for your appearance. Hence you are hereby instructed to appear in person or through advocate with your defense before the Hon'ble Court on the said date, failing which the matter will be decided on exparty against you based on the documents.

SCHEDULE OF PROPERTY
All that Undivided share of half (1/2) of H. No.B-484, (Municipal No. 6-3-484), in Category LIG, in Phase III, in Sy.No. 201, in the site admeasuring 66.66 Sq.Yards or 55.73 Sq. Mtrs, out of total admeasuring 133.33 Sq.Yards., having Plinth area of 174.21 Sq.ft, RCC and additional construction 215.78 Sq. Ft, with RCC, situated at Vanasthalipuram Residential Complex, NGO's Colony, Sahebnagar Kalan Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District, GHMC Limits of L.B. Nagar Circle, Registration Sub-District, Vanasthalipuram, R.R. Dist and bounded by:
North : H.No. B-485;
South : H.No. B-483;
East : H.No. B-471;
West : ROAD.
//By Order of the Hon'ble Court//
K. SHANKAR &
CH.SURESH,
Advocates
Res: H.No.SCB-07-25-004, Opp Ved Vihar, Agra Sweet House Lane, Subash Nagar Road, Trimulgherry, SECUNDERABAD-15, T.S.
Mob: 9391345588 & 9848597228

PUBLIC NOTICE

The General public is hereby informed that our Clinet Shriram Finance Limited Vanasthalipuram Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Sri. Abdul Imran, S/o. Late Abdul Nabi,** approached our client for finance and accepted to deposit his title deeds in respet of his property i.e, All that the Open Plot No.59 North Part, in Survey No.1, admeasuring 100 Sq.yards or 83.61 Sq.mtrs, Situated at Pakkirmalla H/o. Kurmalguda Village, Balapur Mandal, Ranga Reddy District, under Badangpet Municipality and Bounded as follows:-
NORTH : Plot No.58
SOUTH : Plot No.59 South Part
EAST : Plot No.78
WEST : 25 Wide Road
towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within **7 days** from the date of this publication or else our clinet will proceed with the transaction.
S.SRINIVAS RAO
A.SUPRIYA
Advocates
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad-500 039
Cell: 9948104019

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited Vanesthalipuram Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Smt. Jillala Ilamma alias G.Ilamma, W/o. Jillala Pochi Reddy alias G.Pochi Reddy,** approached our client for finance and accepted to deposit her title deeds in respet of her property i.e,. All that the house No.5-43/1, on Plot No.12, in Survey No. 350, admeasuring 124.Sq. yards, Situated at Aushnpaar Village and Grampanchayath, Ghat kesar Mandal, Medchal Malkajgiri District and Bounded as follows:-
NORTH : 100 feet Wide Road Warangal to hyderabad
SOUTH : Plot No.25
EAST : Plot.No.11
WEST : Plot.No.13
towards security for the loan availed by her. If any person or persons having any claim, right title or interest in the above said property may approach the undersigned within **7 days** from the date of this publication or else our clinet will proceed with the transaction
S.SRINIVAS RAO
A.SUPRIYA
Advocates
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad-500 039
Cell: 9948104019

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: AT ALAIR
O.S.NO. 2 OF 2021
BETWEEN:
Kavadi Agaiah & Others ....PLAINTIFFS
AND
Kavadi Swamy & Others ....DEFENDANTS
To,
1.M.Laxmi, W/o. M.Raghavender Reddy, age 32 years, Occ: House wife, R/o. H.No.8-43/11/C, Balaji Hills Colony, Boduppal, Ghatkesar Mandal, Medchal-Malkajgiri Dist.
2.Nagisetty Yashodarekha, W/o. Nagisetty Venkataraju, age 43 yers, Occ: House wife, R/o. H.No.6-85, S.N. Colony, Near Sunday Market, Ramachandrapuram Mandal,Medak Dist.
3.Rajputh Jithender Singh, S/o. Rajputh Udayaveer Singh, age 34 years, Occ: Business, R/o. Plot No.132, Madhura Nagar, Mansoorabad, GSI(Sr) Bandlaguda, Hayathnagar, Ranga Reddy Dist.
4.Kanhaiyalal Vishwakarma, S/o. Late Sriram Gati, age 49 years, Occ: Business, R/o. H.NO.8-3-169/249,HF Nagar, Borabadna, Hyderabad, Ranga Reddy Dist.
5.Jorrigala Anitha, W/o. J.Hanumanth, age 38 years, Occ: Business, R/o.H.No. 3-40, Korremula Road, Venkatadri, Narapally Village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri Dist.
6. Talsani Bhoopal Reddy, S/o. Ramchandra Reddy, age 56 years, Occ: Business, R/o. Flat No.202, Road No.3, Venkateshwara Colony, Saroornagar, K.V Ranga Reddy Dist.
...DEFENDANT NO.5,7,9 to 12
NOTICE
Take notice that the above said case filed for partition and separate possession against you and others and you are intentionally avoiding to receive the court summons by court and R.P.A.D as such court ordered to publish your summons in daily paper. Hence please take notice that above said suit is posted for your appearance on 02-01-2024 at 10.30AM for your appearance and if you failed to appear either personally or throguh and advocate on above said date,you will be set exparte and matter will be decided as per law. Hence this notice for your information.
// BY ORDER OF THE COURT//
V.NARSI REDDY
CH.RAJASHEKAR REDDY
Advocate,Bhongir.

PUBLIC NOTICE

The General public is hereby informed that our client Shriram Finance Limited, Vanasthalipuram Branch, Hyderabad is dealing with financing business in the course of business, **SMT. TIRUMALA NILAMMA W/o.SRI. TIRUMALA DASRATHA**, approached our client for finance and accepted to deposit her title deeds in respect of her property i.e.,
Item: All that the House property bearing Muncipal No.13-5-158/67, admesuring 65.68 Square Yards or 54.90 Sq. Mtrs, Situated at Lodhkshatriya Nagar, Amlapur, Karwan, Hyderabad, A.P, and Bounded as follows:-
NORTH : Neighbour's House.
SOUTH : LANE.
EAST : Road.
WEST : House No.13-5-158/66.
towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within **7 days** from the date of this publication or else our client will proceed with the transaction.
S.SRINIVAS RAO
A.SUPRIYA
Advocates
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad-500 039
Cell: 9948104019

PUBLIC NOTICE

The General public is hereby informed that our client Shriram Finance Limited, Vanasthalipuram Branch, Hyderabad is dealing with financing business in the course of business, **Sri.SIDDALA AILESH S/o.S.BEERAPPA**, approached our client for finance and accepted to deposit her title deeds in respect of her property i.e.,
Item: All that the part and parcel of the Residential House muncipal door bearing No.7-94, (PTIN No. 1200400915), IN GRAMAKANTAM, admesuring 120.00 Square Yards or 100.3 Sq. Mtrs, HAVEING PLINTH area of 800 Square Fts, in RCC(approx), Situated at KOHEDA Village, Abdullapurmet Revenue Mandal, Under Turkayamjal Muncipality, Ranga Reddy District, and Bounded as follows:-
NORTH : Road.
SOUTH : House bearing No.7-93.
EAST : House bearing No.7-85.
WEST : Road.
towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within **7 days** from the date of this publication or else our client will proceed with the transaction.
S.SRINIVAS RAO
A.SUPRIYA
Advocates
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad-500 039
Cell: 9948104019

12

నవతెలంగాణ

హైదరాబాద్

మంగళవారం | డిసెంబర్ 19, 2023 | www.navatelangana.com

వీ ఫర్ ఉమెన్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-సిటీబ్యూరో

వీ ఫర్ ఉమెన్ మూడో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బేగంపేట్ ఫ్లై ఓవర్ కింద ఉన్న షెల్టర్ ఫర్ హోంలెస్ మెన్ ఆశ్రమంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచితంగా కంటి పరీక్షలు, షుగర్ పరీక్షలు చేసి వారి సమస్యలకు తగిన మందులు అందజేశారు. వారికి దుప్పట్లు పంచి, భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీ ఫర్ ఉమెన్ సంస్థ వ్యవస్థపకురాలు, గాంధీ మెడికల్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రతిభాలక్ష్మి మాట్లాడుతూ తమ సంస్థ ప్రారంభించి నేటికి మూడేండ్లు గడిచాయన్నారు. మూడేండ్లుగా ఎన్నో వినూత్నమైన కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ మదన్ మోహన్, అశ్విని, అభిరామ్, తదితరులు పాల్గొన్నారు.

హరితహారంలో పాల్గొన్న 'సీఎంఆర్' విద్యార్థులు



నవ తెలంగాణ- మేడ్చల్

గుడ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయ గ్రామంలో ఉన్న సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వీఏ నారాయణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు డాక్టర్ నాగ రాజు నాయక్, రోహిణి రెడ్డి, డాక్టర్ విజయశాంతి, డిన్ డాక్టర్ కేఎల్ఏ సౌజన్య, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, వాలంటీర్లు, సోషల్ వెల్ఫేర్ స్టూడెంట్ అధ్యక్షురాలు రితికారెడ్డి తదితరులున్నారు.

జలమండలి ఎండీగా సుదర్శన్ రెడ్డి బాధ్యతలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి నూతన ఎండీగా సి.సుదర్శన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో సోమవారం ఉదయం ఆయన దానకిశోర్ నుంచి ఛార్జ్ తీసుకున్నారు. నూతన ఎండీకి జలమండలి అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు.

కేంద్ర సర్వీసుల్లో అనుభవం

ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసు - 2002 బ్యాచ్‌కు చెందిన సుదర్శన్ రెడ్డి తెలంగాణ క్యాడర్‌కు చెందిన వారు. 2002 నుంచి 2003 వరకు ఉత్తరాఖండ్‌లోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌లో శిక్షణ తీసుకున్నారు. శిక్షణలో భాగంగా 2003లో ఖమ్మం జిల్లాకు వెళ్లారు. 2004 ఆగస్టు నుంచి 2005 వరకు అప్పటి విశాఖ పట్నం జిల్లా పాడేరులో సబ్ కలెక్టర్ గా పనిచేశారు. 2005 డిసెంబరు నుంచి 2006 వరకు రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్‌గా, 2006 జులై నుంచి 2007 సెప్టెంబరు వరకు తూర్పు గోదావరి జిల్లాకు జాయింట్ కలెక్టర్‌గా పనిచేశారు. 2007, సెప్టెంబరు నుంచి 2009, సెప్టెంబరు వరకు కమర్షియల్ టాక్స్ డిపార్టుమెంట్ చార్మినార్ డివిజన్‌లో డిప్యూటీ కమిషనర్‌గా విధులు నిర్వర్తించారు. 2009 సెప్టెంబరు నుంచి 2012 జులై వరకు రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా, అక్కడి నుంచి 2012 జులై నుంచి 2014 వరకు కర్నూలు జిల్లా కలెక్టర్‌గా పనిచేశారు. 2014 ఆగస్టు నుంచి 2015 మార్చి వరకు కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్ కమిషనర్‌కు సెక్రటరీగా విధులు నిర్వర్తించారు. ఆ తర్వాత కేంద్ర సర్వీసుకు వెళ్లారు. 2015 మార్చి నుంచి 2017 సెప్టెంబరు వరకు కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖలో డైరెక్టర్‌గా పనిచేశారు. అనంతరం 2017 సెప్టెంబరు నుంచి 2019 డిసెంబరు వరకు రక్షణ శాఖలో డైరెక్టర్‌గా విధులు నిర్వర్తించారు. తిరిగి తెలంగాణకు వచ్చేశారు. 2020 జనవరి నుంచి 2023 డిసెంబరు 17 వరకు పురపాలక, పట్టణాభివద్ధి శాఖ సెక్రటరీగా విధులు నిర్వర్తించారు. తాజాగా జలమండలి ఎండీగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు జలమండలి ఎండీగా పనిచేసిన దానకిశోర్ పురపాలక, పట్టణాభివద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా పదోన్నతిపై వెళ్లారు. ఆయన జలమండలి చరిత్రలో సుదీర్ఘకాలం పనిచేసిన మేనేజింగ్ డైరెక్టర్‌గా రికార్డు సష్టించారు. 2016 ఏప్రిల్‌లో ఛార్జ్ తీసుకున్న ఆయన 2023 డిసెంబరు వరకు ఎండీగా బాధ్యతలు నిర్వహించారు. ఆయన హయాంలో ఐటీ, రెవెన్యూ, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరాలో విప్లవాత్మక మైన మార్పులు, సంస్కరణలు తీసుకొచ్చారు. జలమండలికి అనేక అవార్డులు తీసుకొచ్చి బోర్డు ప్రతిష్ఠను మరింత పెంచారు.

టీడీపీ తెలంగాణ అధ్యక్ష పదవి కోసం తీవ్ర పోటీ..



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

తెలుగుదేశం పార్టీ తెలంగాణ అధ్యక్ష పదవికి కాసాని జ్ఞానేశ్వర్ రాజీనామాతో టీడీపీలో పోటీ అధికమైంది. త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికలకు తెలంగాణ వ్యాప్తంగా టీడీపీని సన్నద్ధం చేసేందుకు పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు దృష్టి సారించినట్లు సమాచారం. దీంతో పార్టీ నాయకుల్లో తెలుగుదేశం తెలంగాణ అధ్యక్ష పదవి కోసం పలువురు పోటీ పడుతున్నట్లు తెలుస్తుంది. తెలంగాణ రాష్ట్ర టీడీపీ అధ్యక్ష పదవి కోసం పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ ఏఎస్ రావు ముందు వరుసలో ఉన్నట్లు సమాచారం. నాయి బ్రాహ్మణ కమ్యూనిటీకి చెందిన డాక్టర్ ఏఎస్ రావుకు కమ్యూనిటీ బలం అధికంగా ఉంది. గతంలో పనిచేసిన టీడీపీ తెలంగాణ అధ్యక్షులు ఎల్ రమణ, కాసాని జ్ఞానేశ్వర్ లు అధ్యక్షులుగా పనిచేసి వేరే పార్టీలో చేరిపోయారు. తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధిగా తెలుగుదేశం పార్టీని అనునిత్యం సోషల్ మీడియాలో, వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజా సమస్యలపై మాట్లాడుతున్న నాయకుడు పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ ఏఎస్‌రావు, తెలుగుదేశం పార్టీ యొక్క భవిష్యత్ పరమ వీధిగా ధైర్యంగా పోరాడుతున్నారు. గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలో అడ్వకేట్‌ల ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడుపై దాడి జరిగినప్పుడు వెనుక ముందు ఆలోచించకుండా అడ్డుపడి గాయలపాయలయ్యారు. బాబ్లీ ప్రాజెక్టు వ్యతిరేకంగా పోరాటంలో మహారాష్ట్ర పోలీసులు చంద్రబాబు నాయుడు పై దాడి చేయబోతే అడ్డుకొని తీవ్రంగా గాయపడిన నాయకుడు డాక్టర్ ఏఎస్ రావు.. ప్రతినిత్యం తెలుగుదేశం పార్టీ కోసం గలమెత్తి పార్టీ ప్రాణంగా జీవిస్తున్న వ్యక్తి డాక్టర్ ఏఎస్‌రావు ఆయనకు తెలుగు దేశం పార్టీ బాధ్యతలు అప్పగిస్తే పార్టీకి పూర్వవైభవం వస్తుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

నాయి బ్రాహ్మణ కమ్యూనిటీకి చెందిన డాక్టర్ ఏఎస్ రావుకు అసెంబ్లీ ఎన్నికల్లో మొట్టమొదటి ఎమ్మెల్యే టికెట్ ఇస్తానని జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చినట్టు తెలిసింది. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు ఆశీస్సులు డాక్టర్ ఏ ఎస్ రావుకు ఉన్నట్టు వినికిడి. నాయి బ్రాహ్మణ సంఘం బలం డాక్టర్ ఏఎస్ రావుకు ఉంది. దీంతో పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు తెలంగాణ తెలుగుదేశం పార్టీకి అధ్యక్షులుగా డాక్టర్ ఏఎస్ రావు పేరును పరిశీలిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం.

యువతి అదృశ్యం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

యువతి అదృశ్యమైన సంఘటన పహడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సోమవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న శ్రీరాం కాలనీలో నివాసం ఉండే దీపక్ కుమార్ తన కుటుంబ సభ్యులతో కలిసి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 16న ఉదయం తన కూతురు తాజో కతున్(సీమ)(16) అను యువతి ఇంటిలో నుండి బయటకు వెళ్లి సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో తండ్రి దీపక్ కుమార్ ఇంటి పరిసరాల్లో, బంధువులను స్నేహితులను విచారణ చేయగా ఆచూకీ లభించలేదని తెలిపారు. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





నవతెలంగాణ-సిటీబ్యూరో

నేరేడ్‌మెట్‌లోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆనాటి ప్రధాన ఉపాధ్యాయులతో పాటు ప్రస్తుత ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మాజీ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ మాట్లాడుతూ మీరు నేర్చుకున్నటువంటి విద్యా బుద్ధులు ఏవైతే ఉన్నాయో అవి మీ పిల్లలకి నేర్పించేగలరని కోరుకుంటున్నానన్నారు. విద్య ఎప్పటికీ తరిగిపోని సంపద న్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు వీరప్ప మాట్లాడుతూ దోపిడీ లాంటివి చేయలేనటువంటి అమూల్యమైన సంపద కేవలం విద్య మాత్రమే అని చెప్పారు. తల్లిదండ్రుల కంటే రెండో స్థానాన్ని తండ్రిలాగా భర్తీ చేసి సంపద ఎవరికైనా ఉంది అంటే అది కేవలం ఉపాధ్యాయులకు మాత్రమే అని కితాబిచ్చారు. కార్యక్ర మంలో మాజీ ప్రధానోపాధ్యాయులు జి. సత్యనారాయణ రావు, విశ్రాంత ఉపాధ్యాయులు రాములు, బీరప్ప, మోహన్ బాబు, గోపాల్ పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో కుటుంబ సమేతంగా కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేశారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవ తెలంగాణ.అంబర్‌పేట:

అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. సోమవారం కాచిగూడ డివిజన్ పరిధిలోని లాల్ బహదూర్ స్కూల్ లైన్‌లో నూతనంగా నిర్మించనున్న రూ.25 లక్షల అంచన వ్యయంతో డ్రైనేజీ పనులకు అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని అందుకు అధికారులు దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఎర్ర భీష్మ దేవ్, నాయకులు సుభాష్ పటేల్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవో అధ్యక్షులుగా రవిప్రకాశ్

వరుసగా మూడోసారి ఎన్నిక



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షునిగా వి.రవిప్రకాశ్ వరుసగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం కలెక్టరేట్‌లో ఎన్నికలు నిర్వహించారు. కార్యదర్శిగా బి.భరత్ కుమార్, (నిషేధం అండ్ ఎక్సైజ్), కోశాధికారిగా ఈఎస్ఎస్ గిరికాంత్ (వైద్య, ఆరోగ్యం), అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎస్.వి.శామ్యూల్ పాల్ (డీటీఓ), ఉపాధ్యక్షునిక్కీక్కీగా ఐఎస్.రవిచంద్ర (రెవెన్యూ), ఉపాధ్యక్షుడు-IIగా ఎస్.హరి (డీసీఓ), మేడ్చల్ వైస్-IIIగా ప్రెసిడెంట్-(మహిళలు) వి.శ్రీదేవి, జాయింట్ సెక్రెటరీ-1గా పి.శ్రీచంద్ (వైద్య, ఆరోగ్యం), జాయింట్ సెక్రెటరీ-IIగా ఎం. నాగరాజు (డీటీఓ), జాయింట్ సెక్రెటరీ III-గా డి.రజిని (బీసీ సంక్షేమం), జాయింట్ సెక్రెటరీ-IV గా(మహిళలు) కె.పారిజాతం (డీఆర్‌డీఏ), కార్యాలయ కార్యదర్శిగా ఎం.పద్మ (వైద్య, ఆరోగ్యం), ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఎం.సురేష్ (మత్స్యశాఖ), ప్రచార కార్యదర్శి వి.కొండల్ రావు (ఎస్సీ అభివద్ధి), కార్యనిర్వాహక సభ్యుడు-1గా ఎస్.అనిల్‌కుమార్ (ఐటీఐ), కార్యనిర్వాహక సభ్యుడు-IIగా కె.కార్తీక్ (జీడబ్ల్యూడీ), కార్యనిర్వాహక సభ్యుడు-IIIగా సజీద్ అత్తారి (భూమి రక్షణ) ఎన్ను కున్నారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్, సెంట్రల్ యూనియన్ ఆదేశాల మేరకు ఈ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారిగా టీఎన్జీవో సెంట్రల్ యూ నియన్ ఈసీ సభ్యుడు పలుభాయ్ ఈశ్వర్ ఆధ్వర్యంలో ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికైన సభ్యులందరినీ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ఉత్తర్వులు అందజేసి సత్క రించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ యూనియన్ అసో సియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, సెంట్రల్ యూనియన్ కోశాధికారి రామినేని శ్రీనివాస్, సెంట్రల్ యూనియన్ ఈసీ సభ్యుడు శశికాంత్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె.లక్ష్మణ్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఏఓ రామమోహన్, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

జై శివ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్‌కు అభినందన..



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

జేఏసీ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీకాంత్ గౌడ్, నాయకులు కలిసి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు పూలబొకేలకు బదులు నోట్ బుక్స్ అందించాలని కోరారు. దీంతో ఆయన నోట్ బుక్స్ అందించడంతో ఆమె ఆనందం వ్యక్తం చేశా రు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జేఏసీ నాయకులు కాం దూరి కృష్ణమాచారి గుడిసె శ్రీకాంత్ గౌడ్ ను అభినందించారు.



నూతనంగా నియమితులైన రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశంని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట రాష్ట్ర జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎ.బాలరాజు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి. లక్ష్మయ్య హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం. పర్వతాలు గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట



ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ధాత్రిక్ నాగేందర్ బాబ్జి, డివిజన్ అధ్యక్షులు ఎర్ర భీష్మ దేవ్, నాయకులు బబ్లు సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

ఊటీని తలపించే అందాలు..







కశ్మీర్‌లో ఉండే అతిశీతల వాతావరణం..
పిల్లలు, పెద్దలు ఎంజాయ్ చేసే వింటర్ థ్రిల్..
ఇక నుంచి మన హైదరాబాద్ లోనే..

నవతెలంగాణ-సిటీబ్యూరో

అలా సరదాగా కశ్మీర్‌కు వెళ్లి కనువిందు చేస్తున్న మంచు కొండల అందాలను చూసి ఎంజాయ్ చేయాలనుకుంటున్నారా? కానీ అక్కడకు వెళ్లే సమయం, డబ్బులు ఎక్కువగా ఖర్చువతుందని ఆలోచిస్తున్నారా? కశ్మీర్ తలపించే అందాలు మన హైదరబాద్‌లోనే ఉన్నాయి. అయితే మరి ఇంకెందుకు ఆలస్యం కొండాపూర్‌లోని మంచు సోయగంతో అల్లుకున్న 'స్నో కింగ్‌డమ్' అతిశీతలమైన మాయాజాలాన్ని అతి తక్కువ బడ్జెట్‌తో మీరు థ్రిల్ చేసేయండి. భారతదేశంలోని అతిపెద్ద స్నో థీమ్ ఇండోర్ వినోద కేంద్రం, చెన్నై, ముంబై నగరాలతో పాటు "శరత్ సిటీ క్యాపిటల్ మాల్, కొండాపూర్ లో అలరిస్తోంది.

'స్నో కింగ్‌డమ్' ప్రత్యేకతలు

మంచు ప్యాలెస్‌లు, మంచుతో కప్పబడిన పర్వతాలు, నల్ల సీల్స్‌తో కూడిన ఓక్ చెట్లు, ధ్రువ ఎలుగుబంట్లు, నిలబడి ఉన్న పెంగ్విన్‌లు, ఇగ్లూలు చూపరులను కనువిందు చేస్తున్నాయి. 32,000 చదరపు అడుగుల విశాల విస్తీర్ణంలో ఉన్న ఈ పార్కులో పర్యాటకులు ఆహ్లాదకరంగా ఎంజాయ్ చేయొచ్చు. ఆహ్లాదకరమైన వాతావరణంలో అనుభవాన్ని, మంచును అనుభవించేలా "స్నో మచ్ ఫన్", 'ఇది మీ చేతుల్లో ఉంది' అనే పేటెంట్ క్యాచ్‌ఫ్రేజ్‌లతో, స్నో కింగ్‌డమ్ తన సందేశాన్ని పర్యాటకులకు తెలియజేస్తుంది. పెద్దలకు రూ. 650, పిల్లలకు రూ. 600 టికెట్ ధర చెల్లించి 45 నిమిషాలు.. మంచులో ఆడుకోవడం, హిమపాతం యొక్క ఆనందాన్ని అనుభవించడం, టోబోగానింగ్, స్నో స్లెడ్డింగ్, స్నో రాక్ క్లైమింగ్, స్నో డ్యాన్స్ ఫ్లోర్‌లో డ్యాన్స్ చేయడం వంటి కార్యక్రమాలలో పాల్గొనవచ్చు. 10 సెషన్లు స్నో కింగ్‌డమ్ రోజుకు 10 సెషన్లతో సంవత్సరంలో 365 రోజులు నిర్వహిస్తుంది. స్నో కింగ్‌డమ్ వినోదంలో భాగంగా సీఎస్ఆర్ కార్యక్రమాలలో వెనుకబడిన పిల్లలు, విద్యార్థులకు -8 డిగ్రీల వద్ద మంచును అనుభవించే అవకాశాన్ని కూడా సష్టిస్తోంది.

కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో
ఘనంగా తానా అమ్మ నాన్న గురువు పద్యార్చన





ప్రిన్సిపాల్ అశోక్ కుమార్

నవతెలంగాణ-ముషీరాబాద్

కృష్ణవేణి టేలెంట్ స్కూల్‌లో తానా అమ్మ నాన్న గురువు పద్యార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించామని పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్ కుమార్ తెలిపారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా, 100 దేశాల్లో ఉన్న వందకు పైగా తెలుగు సంఘాల సమన్వయంతో వందే విశ్వమాతరం పేరుతో చిగురుమళ్ళ శ్రీనివాస్ 100 దేశాల్లో నిర్వహిస్తున్న శాంతి సద్భావన యాత్రలో భాగంగా తానా అమ్మ నాన్న గురువు శతక పద్యార్చన కార్యక్రమం ముషీరాబాద్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో నిర్వహించారు. శతక పద్యార్చనలో 450 మంది విద్యార్థులు ఏకధాటిగా సామూహిక గురు శతక పారాయణం పాడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అశోక్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు పెద్దల పట్ల గౌరవం పెంచడానికి ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇటువంటి కార్యక్రమాలు పిల్లలలో తల్లిదండ్రుల, గురువుల పట్ల గౌరవాన్ని పెంచుతాయని, తద్వారా రేపటి పౌరులను దేశానికి ఉపాయోగపడే విధంగా సమా జానికి అందించవచ్చుని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ భార్గవి, శ్రీధర్, ఉపాధ్యాయులు తదితర పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

రవాణా, బీసీ సంక్షేమ శాఖ
మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సోమవారం కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మస్న రవి కుమార్, రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షులు గూడూరు శ్రీని వాస్ నేతలు మర్యాద పూర్వకంగా కలసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి బొకెను అందచేసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో బడుగు బలహీనవర్గాల అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. మంత్రిని కలసిన వారిలో చేనేత విభాగం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మస్న రవికుమార్ నేత, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఏలే నరేందర్ నేత, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం ఉపాధ్యక్షుడు మసున అశోక్ నేత, కానంపేట్ నర్సింగ్ నేత తదితరులు పాల్గొన్నారు.



సంసారమన్నాక మనస్పర్థలు, గొడవలు సహజం. అయితే దంపతుల్లో ఎవరో ఒకరు రాజీపడి వీటిని సద్దుమణిగేలా చేస్తేనే కాపురం సజావుగా ముందుకు సాగుతుంది. కానీ ఇలా అర్థం చేసుకునే తత్వమున్న దంపతులు ఈ కాలంలో చాలా అరుదుగానే కనిపిస్తున్నారంటున్నారు నిపుణులు. ఇందుకు ఆర్థిక స్వాతంత్ర్యం, అసూయాద్వేషాలు, పురుషాధిపత్యం.. వంటివెన్నో కారణాలు కావచ్చు. అయితే వీటి కారణంగా ఇద్దరి మధ్య పలు విషయాల్లో వచ్చే చిన్న చిన్న భేదాభిప్రాయాలు అనుబంధాన్ని తెగే దాకా లాగుతున్నాయని కొన్ని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. మరి, ఇలా జరగకూడదంటే ఈ కాలపు దంపతులు కొన్ని విషయాలు దృష్టిలో ఉంచుకోవాలని చెబుతున్నారు రిలేషన్‌షిప్ నిపుణులు. మరి అవేంటో తెలుసుకుందాం...

నిర్ణయాలు కలిసి తీసుకుంటేనే...

ఎన్నో ఆశలతో కొత్త జీవితంలోకి అడుగు పెడుతుంది జంట. అన్యోన్య దాంపత్యానికీ.. కలిసి ఆనందంగా సాగడానికీ బోలెడు ప్రణాళికలు వేసుకుంటారు. అయితే కొంత మంది భర్తలు అన్ని విషయాలు భార్యలకు చెప్పిన డబ్బు విషయం వచ్చే సరికి ఆమెకు చెప్పేదేంటి అనుకుంటారు. కానీ అన్నింటితో పాటు ఆర్థిక విషయాలు కూడా భాగస్వాములిద్దరూ ఒకరినొకరు పంచుకోవాలంటున్నారు నిపుణులు. అప్పుడే మనస్పర్థలకు తావుండదంటున్నారు.

అలాగే వదిలేస్తే...

వివాహ బంధమంటే ఎన్నో బరువు బాధ్యతలతో కూడుకున్నది. పెండ్లి కాక ముందు వరకు ఎలా ఉన్నా.. పెండ్లయ్యాక మాత్రం దంపతులిద్దరూ ఒకరికొకరు కొన్ని విషయాల్లో సర్దుకుపోవడం తప్పనిసరని అర్థం చేసుకోవాలి. అయితే ఈ కాలపు దంపతుల్లో ఇది కొరవడుతోందని చెబుతున్నారు నిపుణులు. ఒకరి మాటలు-అభిప్రాయాలతో మరొకరు ఏకీభవించకపోవడం, పరిణతితో ఆలోచించలేకపోవడం వంటివే ఇద్దరి మధ్య గొడవలకు కారణమవుతున్నాయి. అయితే వీటిని ఇలాగే వదిలేస్తే జీవితాలే నాశనం కావొచ్చు. అనుబంధాలు దూరం కావొచ్చు. కాబట్టి ఇలాంటి కలతల్ని దూరం చేసుకోవాలంటే ఇద్దరూ కూర్చొని మాట్లాడుకుంటేనే సాధ్యమవుతుంది. ఒకవేళ భార్యాభర్తలిద్దరిలో ఒకరు కాస్త మొండిగా ఉన్నా.. మరొకరు ఓ మెట్టు దిగితే తప్పు లేదు. దీని వల్ల వచ్చే సమస్యలేమీ లేవు. నేను తగ్గేదేంటి అనే ధోరణి వదిలెయ్యాలి. దీని ఫలితంగా గొడవలూ సద్దుమణుగుతాయి. ఎదుటివారూ మీ ఓపికను అర్థం చేసుకొని వారి ప్రవర్తననూ క్రమంగా మార్చుకునే అవకాశాలుంటాయి.

దాపరికాలు వద్దు

ఇప్పటి జంటల్లో భేదాభిప్రాయాలు రావడానికి ముఖ్య కారణమేదైనా ఉంది అంటే అది డబ్బే అంటున్నారు నిపుణులు. ఇద్దరూ రెండు చేతులా సంపాదించడం, పొదుపు-మదుపు విషయాల్లో ఎవరి నిర్ణయాలు వాళ్లు తీసుకోవడం వల్ల.. ఇద్దరి మధ్య దూరం అగాథంలా పెరిగిపోతోంది. ఒకానొక దశలో ఇది బయటపడి తెగతెంపుల దాకా వెళ్లినా ఆశ్చర్యపోనవసరం లేదు. అందుకే భార్యాభర్తలిద్దరూ ఎవరెంత సంపాదించినా, ఎంత ఖర్చు పెట్టినా, ఎంత పొదుపు చేసినా.. దాపరికం లేకుండా అన్ని విషయాలు పంచుకోవడం అత్యంత ముఖ్యమైన విషయం అంటున్నారు నిపుణులు. అలాగే ఆస్తులు కొన్నా, రుణాలు చెల్లించినా.. కలిసే పెట్టుబడి పెట్టడం వల్ల ఇద్దరూ బాధ్యతాయుతంగా వ్యవహరించే అవకాశముంటుంది. ఈ కలుపుగోలుతనమే ఆలుమగలిద్దరినీ శాశ్వతంగా కలిపి ఉంచుతుంది.

ఇలాంటి విభజన వద్దు

ఇల్లు నిర్వహణ నువ్వు.. సంపాదన సంగతి నేను.. ఇలా విభజించుకున్నప్పుడే సమస్యలు. ఇద్దరూ ఉద్యోగాలు చేసినా, చేయకపోయినా పొదుపు, మదుపు, కొనుగోళ్ల వంటి నిర్ణయాలేవైనా ఇద్దరూ కలిసి తీసుకోవాలి. అప్పుడు ప్రతి రూపాయి లెక్క తెలియడమే కాదు.. మెరుగైన ప్రణాళికకీ ఆస్కారం ఉంటుంది. కొత్తలో కలిసి పర్యటనలు, షాపింగ్ వంటివి సహజమే. అలాగని మరీ ఖర్చు చేసుకుంటూ వెళ్లొద్దు. కొనేది ఏదైనా నిజంగా అవసరమేనా అని ప్రశ్నించుకుంటే దుబారాకి చోటుండదు. నగరాల్లో ఉండేవారికి కరెంటు కోతలు పెద్దగా పరిచయం ఉండదు. ఇష్టమొచ్చినట్లుగా లైట్లు, ఫ్యాన్లు వేసి వదిలేస్తుంటారు. మీకూ ఆ అలవాటు ఉంటే తగ్గించుకోండి. ఇంట్లోకి వస్తువులు కొనేప్పుడూ కరెంటు ఆదా చేసే రకాలను ఎంచుకోండి. కరెంటు బిల్లు తగ్గుతుంది. ఇంకా ఇలాంటి వృథాలేం చేస్తున్నారో తెలుసుకున్నా చాలావరకూ ఆదా చేయొచ్చు. ఇవి ఏవైనా ఇద్దరూ పాటించండి. అప్పుడు సంసారం ఆర్థిక సమస్యలు లేకుండా, ఎలాంటి గొడవలు రాకుండా సజావుగా సాగిపోతుంది.

ఒక పుస్తకాన్ని పెట్టుకోండి

ఎవరు ఎంత ఖర్చు పెడుతున్నారన్నది ఓ పుస్తకం పెట్టుకుని ఇద్దరూ అందులో కచ్చితంగా రాయాలనే నియమం పెట్టుకోండి.



దీని ద్వారా నెలకు ఎంత అవసరం అన్న సంగతే కాదు.. అనవసర ఖర్చుల వివరాలూ తెలుస్తాయి. వీలైతే వాటిని తగ్గించుకొని పొదుపుగా మలుచుకోవచ్చు. ఇద్దరూ సంపాదిస్తోంటే.. ఏ బాధ్యతలూ లేకపోతే ఒకరి జీతాన్ని పూర్తిగా పక్కన పెట్టేయొచ్చు. భవిష్యత్తులో సొంత ఇల్లు, స్థలం వంటివి ప్లాన్ చేసుకున్నా డబ్బుపరంగా ఇబ్బంది ఉండదు. అయితే ఏ నిర్ణయం అయినా ఇద్దరూ కలిసి తీసుకోసుకోవాలి అనే విషయాన్ని మాత్రం మర్చిపోవద్దు. అప్పుడు ఇద్దరి మధ్య ఎలాంటి సమస్యలూ రావు.



జీర్ణక్రియ మెరుగుదలకు...



జీవక్రియలను మెటబాలిజం అంటారు. అంటే మన శరీరంలో క్యాలరీలు ఖర్చయ్యే రేటన్నమాట. మెటబాలిజం తగ్గితే అనారోగ్యం పాలవుతారు. లావెక్కుతారు, ఏం చేసినా సన్నబడరు. క్యాలరీలు త్వరగా ఖర్చు కావు కనుక గుండె జబ్బులు, డయాబెటీస్, బీపీ వంటివి వస్తాయి. మెటబాలిజం అనేది అందరిలో ఒకేలా ఉండదు. ఇది ఒక్కో వ్యక్తిలో ఒక్కోలా ఉంటుంది. మెటబాలిజం పెంచాలంటే క్రమం తప్పకుండా ఎక్సర్ సైజులు చేయాలి, నీరు ఎక్కువ తాగాలి. ఇక మెటబాలిజం పెంచాలంటే అదంతా మనం తీసుకునే ఆహారంపై ఆధారపడి ఉంటుంది. చలికాలంలో కాస్త మెటబాలిజం సహజంగానే తగ్గుతుంది. కనుక శీతాకాలంలో మెటబాలిజం పెరగడానికి ఈ కింది ఆహారాన్ని తీసుకోండి.

గ్రీన్ టీ : టీలోని కెఫిన్ మెటబాలిజం పెరిగేందుకు సాయం చేస్తుంది. గ్రీన్ టీలో ఉన్న సుగుణాలు సమర్థవంతంగా కెలరీలను కరిగిస్తుంది.

కందిపప్పు : ఐరన్ పుష్కలంగా ఉన్న కందిపప్పు ఒంట్లో ఆక్సిజన్ ఫ్లో ను అమోఘంగా పెంచుతుంది. దీంతో మెటబాలిజం రేటు బాగా పెరిగి శక్తి వస్తుంది.

నట్స్ : బాదం, పిస్తా వంటి నట్స్‌లో ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. ప్రొటీన్లు అరగాలంటే వాటికి ఎక్కువ శక్తి అవసరమవుతుంది. ఇలా నట్స్‌ను అరిగించేందుకు ఎక్కువ శక్తి ఖర్చు చేసే క్రమంలో మీ శరీరంలో మెటబాలిజం రేటు పెరుగుతుంది. కనుక రోజూ గుప్పెడు బాదం, పిస్తా వంటివి లాగించండి. అయితే అతిగా తిని శరీరంలో కొవ్వు నిల్వలు పెంచుకోవద్దు.

కారం : కారం బాగా తింటే మెటబాలిజం వృద్ధిచెందటం ఖాయం. దీంతో కెలరీలు బాగా ఖర్చు అయ్యి, ఒంట్లో కొవ్వు తగ్గుతుంది.

చేపలు : చేపలు తినటం వల్ల మెటబాలిజం బాగా పెరుగుతుంది. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉన్న చేపలు ఒంట్లో కొవ్వును బాగా కరిగిస్తాయి.

వీటికి దూరంగా : జీర్ణశక్తి మందగించే ఆహారానికి దూరంగా ఉండాలి. ముఖ్యంగా జంక్ ఫుడ్స్, ప్రాసెస్డ్ ఫుడ్, ఇన్‌స్టంట్ ఫుడ్స్ జోలికి వెళ్లకండి. జంక్ ఫుడ్స్‌కు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. ఇలాంటి ఆహారం వల్ల శరీరంలో ఫ్రీ ర్యాడికల్స్ పెరిగి మెటబాలిజం కుంటుపడుతుంది. కాబట్టి తేలికగా అరుగుతూ, స్వల్ప పరిమాణాల్లో గ్లూకోజ్‌ను రక్తంలోకి విడుదల చేసే ఆహారానికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వాలి. కాబట్టి వీలైనంత వరకు ఇంట్లో వండిన ఆహారాన్నే తీసుకుంటే బాడీ మెటబాలిజాన్ని బాగా పెంచుకునే అవకాశం ఉంటుంది.

హైదరాబాద్‌కు విచ్చేసిన రాష్ట్రపతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ విచ్చేశారు. సోమవారం ఢిల్లీ నుంచి ఆమె ప్రత్యేక విమానం ద్వారా బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ రాష్ట్రపతికి రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి దనసరి అనసూయ(సీతక్క), రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ రవిగుప్తా, ఇతర ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఆమె ఐదు రోజుల పాటు బస చేయనున్నారు. ఈ నెల 23న తిరిగి ఢిల్లీకి తిరిగి వెళ్లనున్నారు. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము వచ్చిన నేపథ్యంలో బొల్లారంలో భద్రతను కట్టుదిట్టం చేశారు.

వ్యూహ ప్రతివ్యూహాలు

(మొదటిపేజీ తరువాయి)

రఘురాం రాజన్‌తోనూ ఇతర నిపుణులతోనూ భేటీ అయిన సంగతి విదితమే. శ్వేతపత్రాలపైన్నే ప్రధాన చర్చ ఉంటుంది కాబట్టి బుధవారం నాటి అసెంబ్లీ సమావేశానికి మరింత పకడ్బందీగా, పక్కా లెక్కలతో రావాలని ఆయన భావిస్తున్నారు. అదే తరహాలో సన్నద్ధమై రావాలంటూ సీఎం ఇప్పటికే మంత్రులందర్నీ ఆదేశించారు. తాజాగా సోమవారం నిర్వహించిన కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో సైతం ఇదే అంశం చర్చకొచ్చినట్టు సమాచారం. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పుల్ని ఎత్తి చూపాలి. ఇందుకోసం అసెంబ్లీని వేదికగా ఉపయోగించుకోవాలి. అయితే సాధారణ విమర్శలు, ప్రతి విమర్శలకే పరిమితం కాకుండా ప్రతి శాఖకు సంబంధించిన బడ్జెట్, నిధుల విడుదలపై అంకెలు, సంఖ్యలు, గణాంకాలను తెలుసుకుని మరీ రావాలి. ముఖ్యంగా ఆర్థిక దుబారా, సాగునీటి ప్రాజెక్టుల్లో అవినీతి, అక్రమాలు, రేషన్ షాపులు, బియ్యం పంపిణీలోని లోపాలు, లొసుగులపై అధ్యయనం చేయండి...' అంటూ ఆయన సూచించినట్టు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి మంచి ఊపు మీదున్న పార్టీ కార్యకర్తలు, నాయకుల్లో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపటం ద్వారా పార్లమెంటు ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలంటూ పీసీసీ చీఫ్ హోదాలో రేవంత్...క్యాడర్‌కు దిశా నిర్దేశం చేశారు. ఈ విషయంలో నూటికి నూరు పాళ్లు విజయం సాధించే లక్ష్యంతో పని చేయాలంటూ ఆయన సూచించినట్టు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.

ఇక అధికార పార్టీకి ధీటుగా... ప్రతిపక్ష బీఆర్ఎస్ కూడా 'రెఢీ' అవుతోంది. ఆ పార్టీ శాసనసభాపక్ష నేతగా ఉన్న మాజీ సీఎం కేసీఆర్... మరో నెలన్నర వరకూ బయటకు రాలేని సంగతి విదితమే. అందువల్ల శాసనసభలో తాను లేని లోటును (ఎదురుదాడితో కూడిన ప్రసంగాల ద్వారా) భర్తీ చేయాలంటూ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ట్రబుల్ షూటర్ హరీశ్‌రావును ఆయన ఆదేశించారు. బీఆర్ఎస్ మొదటి ప్రభుత్వం (2014 నుంచి 2018 వరకు)లో హరీశ్, సాగునీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్న సంగతి విదితమే. ఆ తర్వాత రెండో దఫాలో (2018 నుంచి మొన్నటి వరకు) అదే హరీశ్... ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. అందువల్ల ఆర్థిక, సాగునీటి రంగాలపై అధికార పక్షం వేసే ప్రశ్నలకు, లేవనెత్తే అంశాలకు ఆయనే ఎక్కువగా సమాధానాలు చెప్పాల్సి ఉంటుంది. ఆయా అంశాలపై ఎక్కువ పట్టున్న మంత్రి కాబట్టి... ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాల్సిన బాధ్యతను ఆయన మోయాలి. ఈ నేపథ్యంలో గత రెండు రోజుల నుంచి హరీశ్ పూర్తిగా అధ్యయనానికే పరిమితమయ్యారు. తాను ఆయా శాఖలను చూసినప్పటి పరిస్థితులతోపాటు ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఇతర హామీలకు ఎంత ఖర్చవుతుందనే దానిపై ఆయన పక్కాగా లెక్కలు తీస్తున్నారు. వాటిని శాసనసభలో ఏకరువు పెట్టేందుకు వీలుగా సమాచారాన్ని సేకరించి పెట్టుకున్నట్టు తెలిసింది. మరోవైపు ఐటీ, పరిశ్రమలు, పట్టణాభివృద్ధితోపాటు ఇతర అనేకాంశాలు తెలిసిన మాజీ మంత్రి కేటీఆర్ కూడా తనదైన శైలిలో అధ్యయనం చేస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం నుంచి నిర్వహించబోయే అసెంబ్లీ మరింత హీటెక్కనుంది.

78 మంది ఎంపీల సస్పెన్షన్

(మొదటిపేజీ తరువాయి)

రాజ్యసభలో 45 మంది, లోక్‌సభలో కాంగ్రెస్ సభాపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి సహా 33 మంది ప్రతిపక్ష ఎంపీలపై వేటువేశారు. కాగా, లోక్‌సభలో ప్రివిలేజెస్ కమిటీ నివేదిక వచ్చే వరకు ముగ్గురిని సస్పెండ్ చేశారు. లోక్‌సభలో ఎంపీలు కె జయకుమార్, విజయ్ వసంత్, అబ్దుల్ ఖలీక్ అనే ముగ్గురు స్పీకర్ పోడియంపైకి ఎక్కి నినాదాలు చేశారని, వారిని ప్రివిలేజ్ కమిటీ నివేదిక వచ్చేవరకు సస్పెండ్ చేశారు. రాజ్యసభలో 11 మంది ప్రివిలేజెస్ కమిటీ నివేదిక వచ్చే వరకు సస్పెన్షన్‌కు గురయ్యారు. మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని ప్రివిలేజెస్ కమిటీకి సూచించారు. ప్రివిలేజెస్ కమిటీకి నివేదించిన వారిలో జెబి మాథర్ హిషామ్, ఎల్.హనుమంతయ్య, నీరజ్ డాంగి, రాజమణి పటేల్, కుమార్ కేత్కర్, జి. సి. చంద్రశేఖర్, బినోయ్ విశ్వం, పి. సంతోష్ కుమార్, మొహమ్మద్ అబ్దుల్లా, జాన్ బ్రిట్టాస్, ఎ. ఎ. రహీమ్ లు ఉన్నారు.

లోక్‌సభ సోమవారం ప్రారంభం కాగానే పార్లమెంట్ భద్రతా వైఫల్యంపై చర్చించాలని, ప్రధాని మోడీ ప్రకటన చేయాలని ప్రతిపక్ష ఎంపీలు పట్టుపట్టారు. అందుకు ప్రభుత్వం సిద్ధపడకపోవడంతో ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలతో హోరెత్తించారు. దీంతో స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ సభ లోపల నిరసనలు, ప్రదర్శనలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. సభ సక్రమంగా పనిచేయాలని అన్నారు. 'ఈ అంశంపై రాజకీయాలు చేయడం బాధాకరం. వెల్‌లోకి ప్రవేశించి నినాదాలు చేయడం సభ గౌరవానికి విరుద్ధం. ముఖ్యమైన అంశాలపై చర్చలు జరిపేందుకు మీ (ప్రతిపక్షం) సహకారాన్ని అభ్యర్థిస్తున్నాను' అని బిర్లా అన్నారు. వెంటనే సభను వాయిదా వేశారు. ప్రభుత్వం సమాధానం చెప్పడానికి సిద్ధపడకపోవడం, ప్రతిపక్ష సభ్యులు ఆందోళనలు విరమించకపోవడంతో సభలో వరుసగా వాయిదాల పరంపర కొనసాగింది. చివరికి ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేసి సభను మంగళవారానికి వాయిదా వేశారు. ఈ ఆందోళనల మధ్యే టెలి కమ్యూనికేషన్ బిల్లు, పోస్ట్ ఆఫీస్ బిల్లు-2023ను మూజువాణి ఓటుతో ఆమోదించారు.

మరోవైపు రాజ్యసభలోనూ ఇదే అంశంపై ఆందోళన జరిగింది. సభ ప్రారంభం కాగానే ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ భద్రత వైఫల్యంపై చర్చించాలని పట్టుపట్టారు. అందుకు ప్రభుత్వం సిద్ధపడకపోవడం, ప్రతిపక్షాల ఆందోళనతో సభలో గందరగోళం నెలకొంది. దీంతో ఇక్కడ కూడా పదే పదే వాయిదాల పర్వమే కొనసాగింది. ప్రతిపక్షాల ఆందోళనల మధ్యే కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ జమ్మూ, కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ (రెండవ సవరణ) బిల్లు, 2023, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వ (సవరణ) బిల్లు 2023ని రాజ్యసభలో పరిశీలన, ఆమోదం కోసం ప్రవేశపెట్టారు. ఆ రెండు బిల్లులను మూజువాణి ఓటుతో ఆమోదించారు. 45 మంది ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేసి సభను నేటికి (మంగళవారం) వాయిదా వేశారు.

నేడు ప్రజావాణి

- పాల్గొననున్న మంత్రి పొన్నం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబాఫూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొననున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుంచి పెద్ద ఎత్తున జనం వస్తున్న సంగతి తెలిసిందే. ప్రజల ఫిర్యాదులకు సత్వర పరిష్కారం లభించేందుకు గాను ప్రభుత్వం ప్రజావాణి నోడల్ అధికారిగా ఐఏఎస్ అధికారి దాసరి హరిచందనను నియమించింది.

మేం కదలం

(మొదటిపేజీ తరువాయి)

బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ, రాష్ట్ర కమిటీ నాయకులు లెల్లెల బాలకృష్ణ, ఆశయ్య ప్రసంగించారు. నిరుపేదలు గుడిసెలు వేసుకున్న ప్రాంతాన్ని చాకలి ఐలమ్మ నగర్‌గా నామకరణం చేసుకున్నామని, అక్కడ గుడిసెలు వేసుకున్న ప్రతి పేద కుటుంబానికీ 120 గజాల స్థలం, పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 67 కేంద్రాల్లో లక్షలాది మంది గుడిసెలు వేసుకున్నారని గుర్తు చేశారు. జగిత్యాలలో గుడిసెలు వేసుకున్న భూమికి పట్టాలు ఉన్నాయని అధికారులు అబద్ధాలు ఆడుతున్నారని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ భూముల్లో గుడిసెలు తొలగించొద్దని అన్నారు. రెండు నెలలుగా నిరుపేదలు ఇంటి జాగా కోసం ఎండ, వాన, చలిని తట్టుకుని గుడిసెల్లో తల దాచుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోనెంబర్ 58 ప్రకారం ప్రతి కుటుంబానికీ 120గజాల స్థలం, దానికి పట్టాలు సాధించే వరకూ కొట్లాడుతామని తెలిపారు.

గత సర్కారు ఇండ్లు ఇవ్వకుండా, కనీసం జాగలూ ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తాము చేస్తున్న ఇండ్ల స్థలాల పోరాట యాత్రకు వెంటనే మద్దతు ప్రకటించాలని నేతలు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లులేని ప్రతి పేదవారికీ ఇంటి స్థలం సహా ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించడం అభినందనీయమని, అది వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే పేదల ఇండ్ల స్థలాలపై ప్రకటన చేయాలన్నారు. కేంద్రంలోని మోడీ కూడా ప్రజలకు ఇండ్లు కట్టిస్తామని చెప్పి పదేండ్లుగా మోసం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర సర్కారు రూ.5లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షలు కలుపుకుని ప్రతి పేద కుటుంబానికీ ఇంటి నిర్మాణం కోసం రూ.15లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీరి పోరాటానికి జగిత్యాల జిల్లాలోని విద్యావంతులు, ఉద్యమకారులు, వివిధ తరగతుల ప్రజలు, రాజకీయపార్టీల నాయకులు మద్దతుగా నిలవాలని కోరారు. టీఆర్‌నగర్ వద్ద వేసుకున్న గుడిసెవాసులకు అండగా నిలవాలన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సారంగపాణి, పార్టీ జిల్లా కన్వీనర్ గుగులోతు తిరుపతినాయక్, జగిత్యాల ఇండ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు రమేష్, ఇందూరి సులోచన, కో కన్వీనర్ వెల్గొండ పద్మ, సిరికొండ చంద్రయ్య, ఎమ్‌డి సలీం, బొడ్డు సుధారాణి, ఎం.డి. రఫీక్, వెల్మలపల్లి, వెంకటాచారి, ఎస్కె ఆఫీజా, బొర్రా శేఖర్, అంగోత్ నరేష్, రంగు హరీష్, బచ్చుల వినోద్ పాల్గొన్నారు.

కబ్జాకోరుల చేతుల్లోనే సర్కారు భూములు

జగిత్యాల జిల్లాలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను రాజకీయ పలుకుబడి ఉన్నపెద్ద పెద్ద వ్యక్తులు, కార్పొరేట్ పెద్దలు, రియల్ ఎస్టేట్ బ్రోకర్లు.. అక్రమంగా ఆక్రమించుకున్నారని, వారంతా సత్రాలు, ట్రస్టులు, ఫాంహౌజ్‌ల పేర్లతో తోటలు, కంపెనీలు, ఫంక్షన్ హాల్స్, పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు, టింబర్ డిపోలు, ఇటుకల బట్టీలు పెట్టుకున్నారని సీపీఐ(ఎం) నాయకులు విమర్శించారు. అడ్డదారిలో ట్రస్టుల పేరుతో ప్రభుత్వ భూములను కబ్జా చేసి రెగ్యులరైజ్ చేసుకున్నారని ఆరోపించారు. జగిత్యాల పట్టణంలో కొత్తగా నిర్మించిన కలెక్టరేట్ వెనుక భాగంలో కబ్జాకు గురైన విలువైన ప్రభుత్వ భూములు కండ్ల ఎదుటే కనిపిస్తున్నాయని చెప్పారు. ఎస్ఆర్ఎస్పీ క్వార్టర్స్ భూములు, వీక్లీ బజార్, మోతెచెరువు శికం భూమినీ మింగేశారన్నారు. తిమ్మాపూర్, థరూర్, నర్సింగాపూర్ శివారు ప్రాంతంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్నారని చెప్పారు. కొత్త బస్టాండ్ పెట్రోల్ బంక్, మంచాల రామేషం కాంప్లెక్స్, రాంబజార్ సర్దార్ సత్రానికి సంబంధించిన కోట్లాది రూపాయల విలువ చేసే భూములను అడ్డదారితో కాజేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

28 నుంచి గ్రామసభలు

(మొదటిపేజీ తరువాయి)

తీర్మానించిందని తెలిపారు. తెలంగాణ ఇచ్చిన తల్లిగా సోనియాకు రుణపడి ఉంటామన్నారు. ఆరు గ్యారంటీల అమలుపై సమావేశం చర్చించిందనీ, వాటి వివరాలను సీఎం అసెంబ్లీలో వెల్లడిస్తారని తెలిపారు. కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాగపూర్‌లో ఈ నెల 28న జరిగే వేడుకకు రాష్ట్రం నుంచి 50 వేల మంది తరలి వెళతారని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై డిప్యూటీ సీఎం భట్టి వివరించగా, సాగునీటి అవకతవకలపై ఉత్తమ్ వివరించారని చెప్పారు. ప్రాజెక్టులపై వేల కోట్ల రూపాయలను గత ప్రభుత్వం ఖర్చు చేసినా ఎకరానికి కూడా నీళ్లివ్వలేదని విమర్శించారు. విద్యుత్తు, ఆర్థికరంగం, సాగునీటి ప్రాజెక్టుల్లో జరిగిన అవినీతిపై అసెంబ్లీ వేదికగా ప్రజలకు వివరించనున్నట్టు తెలిపారు. పార్లమెంటు స్థానాలకు మంత్రులను ఇంఛార్జీలుగా నియమించినట్టు చెప్పారు. నామినేటెడ్ పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని సీఎం చెప్పారన్నారు. రెండు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేస్తున్నామనీ, మిగతా నాలుగు గ్యారంటీలను త్వరలోనే అమలు చేయనున్నట్టు వెల్లడించారు.

-రేవంత్ కీలక వ్యాఖ్యలు

రాబోయే నెల రోజుల్లో నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయనున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు పీఏసీలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపిక గ్రామసభల ద్వారా జరగాలన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేని చోట సంక్షేమ పథకాలను బీ.ఫామ్ అందుకున్న నాయకుని ద్వారానే వారికి చేరవేయాలనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ సీట్ల సంగతి అధిష్టానం చూసుకుంటుందని స్పష్టతనిచ్చారు. పార్లమెంటు ఎన్నికలు నెల ముందే రావచ్చన్నారు. అభ్యర్థుల ప్రకటన సంక్రాంతి తర్వాత ఉంటుందని రేవంత్ చెప్పినట్టు తెలిసింది.

కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు నియోజకవర్గాలకు ఏఐసీసీ అబ్జర్వర్లను నియమించింది

వరంగల్ - రవీంద్ర దాల్వి, జహిరాబాద్ - మేయప్పన్
నాగర్‌కర్నూలు - పీవీ మోహన్, ఖమ్మం - ఆరీఫ్ నసీంఖాన్
నల్లగొండ - రాజశేఖర్ పాటిల్, పెద్దపల్లి - మోహన్ జోషి
మల్కాజ్‌గిరి - రిజ్వాన్ అర్షద్, మెదక్ - యూబీ వెంకటేశ్
సికింద్రాబాద్ - రూబీ మనోహరన్,హైదరాబాద్ - భాయ్ జగదప్
భువనగిరి - శ్రీనివాస్,మహబూబాబాద్ - శివశంకర్‌రెడ్డి
ఆదిలాబాద్ - ప్రకాశ్ రాథోడ్,నిజామాబాద్ - అంజలీ నింబాల్కర్
మహబూబ్‌నగర్ - మోహన్ కుమార్ మంగళం
చేవెళ్ల - ఎం.కె. విష్ణుప్రసాద్,కరీంనగర్ - క్రిష్టోఫర్ తిలక్

మోడీని గద్దె దించడమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

మీడియాతో మాట్లాడుతూ కూటమి ఐక్యత, మోడీ సర్కారుపై కీలక వ్యాఖ్యలు చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు అన్ని ప్రతిపక్ష పార్టీలు కలిసి ఉంటాయనీ, సమిష్టిగా పోరాడతామని ఆయన స్పష్టం చేశారు. బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్‌తో కలిసి ఢిల్లీకి బయలుదేరే ముందు లాలూ ప్రసాద్ యాదవ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్షాల కూటమి ఏకమై ఈసారి ప్రధాని మోడీని గద్దె దించేందుకు పోరాడుతుందని చెప్పారు. ప్రతిపక్ష కూటమిని ప్రస్తుత రూపంలో పటిష్టం చేయటంలో ముఖ్య పాత్ర పోషించిన ముఖ్యనేతలలో ఒకరిగా లాలూ ఉన్నారు. బీహార్ సీఎం, జేడీయూ చీఫ్‌గా ఉన్న నితీశ్ కుమార్ కూడా 'ఇండియా' కూటమి సమావేశానికి హాజరుకానున్నారు. లాలూ, నితీశ్‌లు ఇద్దరు బీజేపీ హిందూత్వ అస్త్రాన్ని(కమండల్) ఎదుర్కోవటానికి 'మండల్' అనే కులగణన అంశాన్ని వాడాలని చూస్తున్నట్టు రాజకీయ విశ్లేషకులు తెలిపారు. బీహార్‌లోని మహాఘట్‌బంధన్ ప్రభుత్వం కుల సర్వే నివేదికను విడుదల చేయటం, రిజర్వేషన్‌లను పెంచడం వంటి రెండు డిమాండ్‌లను నెరవేర్చిందని వారు చెప్పారు. లాలూ, నితీశ్‌లు ఇద్దరు 'ఇండియా' కూటమిలో ప్రధాన మిత్రపక్షమైన కాంగ్రెస్‌ను జాతీయ స్థాయిలో ప్రధాన వాగ్దానంగా ఉపయోగించుకునేలా ఒప్పించగలిగితే ఇది గేమ్ ఛేంజర్ కావచ్చని వారు విశ్లేషిస్తున్నారు. దేశవ్యాప్తంగా కుల గణన నిర్వహించాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇప్పటికే గట్టిగా వాదన వినిపిస్తున్నారు.

బీజేపీని ఎదుర్కోవటానికి ఐక్య ప్రతిపక్షం (ఇండియా) తప్పనిసరని నితీష్ స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రతి ప్రతిపక్ష పార్టీ కలిసికట్టుగా పోరాడాలని కోరుకుంటున్నానని చెప్పారు. కూటమిలో తనకు ఎలాంటి పదవీ అక్కర్లేదని ఆయన ఇప్పటికే అనేక సార్లు స్పష్టం చేశారు.

కౌన్ బనేగా టాప్ కరోడ్‌పతి

నేడే ఐపీఎల్ -2024 మినీ వేలం

- 16ఏండ్ల చరిత్రలో తొలిసారి వేలాన్ని నిర్వహించనున్న మహిళ మల్లిక
- 77భర్తీలకు 333మంది రేసులో..

దుబాయ్: ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్-2024) మినీ వేలానికి రంగం సిద్ధమైంది. మినీ వేలం ఈసారి దుబాయ్ వేదికగా మంగళవారం జరగనుంది. ఐపీఎల్-2024 మినీ వేలానికి మొత్తం 1166మంది ఆటగాళ్లు తమ పేర్లను నమోదు చేసుకోగా.. ఐపీఎల్ నిర్వాహకులు 333మంది ప్లేయర్లను షార్ట్ లిస్ట్ చేశారు. ఇందులో 214మంది భారత ప్లేయర్స్ కాగా, 119మంది విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. 10 ఫ్రాంచైజీలు కలిపి మొత్తం గరిష్ఠంగా 77 మాత్రమే ఖాళీగా ఉండగా.. ఇందులో 30 ఓవర్ సీస్ స్లాట్స్ ఉన్నాయి. వేలంలో ఖర్చు పెట్టడానికి ఫ్రాంఛైజీల వద్ద మొత్తం రూ.262.95 కోట్లు ఉన్నాయి. గుజరాత్ టైటాన్స్ వద్ద అత్యధికంగా రూ.38.15 కోట్లు, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ వద్ద అత్యల్పంగా రూ.13.15 కోట్ల సొమ్ము ఉంది. ఇప్పటికే ఫ్రాంచైజీలు ఈ వేలానికి సంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేసుకున్నాయి. ఈసారి వేలంలో ఆక్షనీర్‌గా మల్లికా సాగర్ వ్యవహరించనున్నారు. దీంతో ఐపీఎల్ వేలంలో ఆక్షనీర్‌గా వ్యవహరించనున్న తొలి మహిళగా ఆమె చరిత్రకెక్కనుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబయి ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీలు 11మంది ఆటగాళ్లను విడుదల చేశాయి. గుజరాత్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాను ముంబయి ఇండియన్స్ ఇచ్చి పుచ్చుకొని ధోరణిలో కోల్పోగా.. రోహిత్ శర్మతో ఢిల్లీ ఫ్రాంచైజీ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

రికార్డుకెక్కనున్న మల్లిక..



48ఏండ్ల మల్లిక సాగర్ ముంబయికి చెందిన ఆర్ట్ కలెక్టర్. ఆమె తొలుత ఉండోల్ ఆర్ట్ గ్యాలరీలో వేలాన్ని నిర్వహించేది. వేలంలో దాదాపు 25 సంవత్సరాల అనుభవం మల్లిక ఉమెన్స్ ప్రీమియర్ లీగ్-2023 వేలంతో పాటు డబ్ల్యూపీఎల్ 2024 వేలానికి కూడా ఆమె ఆక్షనీర్‌గా పనిచేసింది.

ప్రొకబడ్డీ లీగ్-2021నుంచి వరుసగా పీకేఎల్ వేలాన్ని నిర్వహిస్తోంది. దీంతో ఐపీఎల్ వేలం తొలి ఆక్షనీర్‌గా ఆమె రికార్డులకెక్కనుంది.

16ఏండ్ల ఐపీఎల్ చరిత్రలో వేలాన్ని నిర్వహించనున్న తొలి మహిళ కూడా మల్లికనే. 2008 నుంచి 2018 వరకు రిచర్డ్ మాడ్లీ వేలంపాటదారుగా బాధ్య తలు నిర్వర్తించాడు . దశాబ్ద కాలం పాటు అతడే వరుసగా ఆక్షన్ నిర్వహించాడు. అయితే 2018 నుంచి ఆక్షనీర్ బాధ్యత హ్యూ ఎడ్మెడ్స్ అందుకున్నాడు . కానీ 2022 మెగా వేలంలో ఎడ్మెడ్స్ అనారో గ్యానికి గురయ్యాడు. దీంతో చారు శర్మ ఆ వేలాన్ని కొనసాగించాడు.

ఫ్రాంచైజీల వారీగా అందుబాటులో ఉన్న పర్స్ వాల్యూ

3. గుజరాత్ టైటాన్స్	:	రూ. 38.15 కోట్లు
10. సన్‌రైజర్స్ హైదరాబాద్	:	రూ. 34 కోట్లు
4. కోల్‌కతా నైట్‌రైడర్స్	:	రూ. 32.7 కోట్లు
1. చెన్నై సూపర్ కింగ్స్	:	రూ. 31.4 కోట్లు
7. పంజాబ్ కింగ్స్	:	రూ. 29.1 కోట్లు
2. ఢిల్లీ క్యాపిటల్స్	:	రూ.28.95 కోట్లు
8. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు	:	రూ.23.25 కోట్లు
6. ముంబయి ఇండియన్స్	:	రూ.17.75 కోట్లు
9. రాజస్థాన్ రాయల్స్	:	రూ. 14.5 కోట్లు
5. లక్నో సూపర్‌జెయింట్స్	:	రూ. 13.5 కోట్లు

తెలుగు రాష్ట్రాల నుంచి 13 మంది

2024 ఐపిఎల్‌కు తెలుగు రాష్ట్రాల నుంచి 13 మంది ఆటగాళ్లు బరిలో ఉన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నుంచి 9మంది, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ నుంచి నలుగురు వేలం రేసులో ఉన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నుంచి మురుగన్ అభిషేక్, రాహుల్ బుద్ధి, రోహిత్ రాయుడు, అనికేత్ రెడ్డి, రవితేజ, తనయ్ త్యాగరాజన్, అరవెల్లి అవినాష్ రావు, రక్షన్ రెడ్డి, మనీష్ రెడ్డి బరిలో ఉన్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ నుంచి హనుమా విహారి, కేఎస్ భరత్, రికీ భుయ్, పథ్వీరాజ్ ఎర్రా బరిలో ఉన్నారు వీరిలో కొందరు జాతీయ జట్టుకు ప్రాతినిథ్యం వహించారు.

హనుమ విహారి, కెఎస్ భరత్‌లాంటి ఆటగాళ్లు టీమిండియా టెస్టు జట్టులో ఆడారు. తిలక్ వర్మ, మహ్మద్ సిరాజ్ ఐపిఎల్‌లో రాణించి జాతీయ జట్టుకు ఎంపికైనవారే.

అన్ని ఫ్రాంచైజీల చూపు రచిన్ రవీంద్రవైపే..



ఐసీసీ వన్డే ప్రపంచకప్‌లో రాణించిన న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ రచిన్ రవీంద్రపైనే అన్ని ఫ్రాంచైజీలు దృష్టి సారించాయి. మినీ వేలంలో అతడు కోట్లు కొల్లగొడతాడని సమాచారం.

రచిన్ రవీంద్రతో పాటు వన్డే ప్రపంచకప్ టైటిల్ విజేత ఆస్ట్రేలియా పేసర్లు పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్, మిఛెల్ స్టార్క్‌లకు ఈసారి వేలం భారీ ధర పలకవచ్చు.

సిరీస్‌పై దృష్టి

నేడు దక్షిణాఫ్రికాతో రెండో వన్డే



జెబెర్హా(సెయింట్ జార్జెస్ పార్క్): తొలి వన్డేలో ఘన విజయం సాధించిన టీమిండియా.. ఇక సిరీస్‌పై కన్నేసింది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా జొహన్నెస్‌బర్గ్‌లో జరిగిన తొలి వన్డేలో 8వికెట్ల తేడాతో ఘన విజయం సాధించిన భారత్.. రెట్టించిన ఉత్సాహంతో నేటి మ్యాచ్‌కు సిద్ధమైంది. పేసర్లు ఆర్షదీప్, ఆవేశ్ ఖాన్ బౌలింగ్‌లో చెలరేగడంతో తొలి వన్డేలో దక్షిణాఫ్రికా జట్టు 116పరుగులకే ఆలైటైంది. ఆ లక్ష్యాన్ని టీమిండియా 2వికెట్లు కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. వన్డేల్లో అరంగేట్రం చేసిన సాయి సుదర్శన్(55), శ్రేయస్ అయ్యర్(52) అర్ధసెంచరీలతో రాణించారు. కెప్టెన్ కెఎల్ రాహుల్ సారథ్యంలోని టీమిండియా దుర్భేద్య ఫామ్‌లో ఉంది. బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో సమతూకలంలో ఉన్న టీమిండియా.. గెలుపే ధ్యేయంగా బరిలోకి దిగుతోంది. మరోవైపు దక్షిణాఫ్రికా జట్టు తొలిసారి పింక్ జెర్సీ వన్డేలో ఓటమిపాలైంది. అలాగే ఆ జట్టులో నిలకడ లేమి స్పష్టంగా కనబడుతోంది.

జట్లు (అంచనా)...

ఇండియా : కెఎల్ రాహుల్(కెప్టెన్, వికెట్ కీపర్), గైక్వాడ్, సాయి సుదర్శన్, శ్రేయస్, తిలక్ వర్మ, సంజు, అక్షర్, ఆర్షదీప్, ఆవేశ్ ఖాన్, కుల్దీప్, ముఖేశ్ కుమార్.

దక్షిణాఫ్రికా : మార్క్రమ్(కెప్టెన్) హెన్రిక్స్, జోర్జి, డుస్సెన్, క్లాసెన్(వికెట్ కీపర్), మిల్లర్, ఫెల్హులియో, కేశవ్ మహరాజ్, బర్గర్, షాంసీ

రెండేండ్లు...21 మంది

- వన్డే సీరిస్‌లో అడుగుపెట్టిన ఆటగాళ్లు

న్యూఢిల్లీ : భారత జట్టులో చోటు దక్కటమే గగనమయ్యేది ఆనాడు. కానీ ఇపుడు సత్తా ఉంటే నిలబడటం లేకపోతే..కొత్త ఆటగాళ్లకు చోటు దక్కుతోంది. తాజాగా దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌లో యువ ఆటగాడు సాయి సుదర్శన్ పరిమిత ఓవర్ల క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. ఎంట్రీ ఇవ్వగానే హాఫ్ సెంచరీ సాధించడం విశేషం. గత రెండేండ్లలో దాదాపు 21 మంది వన్డే ఫార్మాట్‌లోకి అడుగు పెట్టారు. ఈ మేరకు మాజీ క్రికెటర్, క్రికెట్ విశ్లేషకుడు ఆకాశ్ చోప్రా స్పెషల్ ట్వీట్ పెట్టాడు. దీనివల్ల బీసీసీఐ చాలా సంతోషంగా ఉంటుందని, అయితే ఇది మంచి కాదనే ఉద్దేశంలో వ్యాఖ్యలు చేయడం గమనార్హం. 2021 నుంచి మొత్తం 21 మంది భారత ఆటగాళ్లు జాతీయ జట్టులోకి వచ్చారని ఓ అభిమాని ట్వీట్ చేయగా.. దానికి ఆకాశ్ చోప్రా స్పందించాడు.

జ్వాల మహిళల క్రికెట్ అకాడమీ ప్రారంభం

హైదరాబాద్: ప్రముఖ షట్లర్ జ్వాల గుత్తా తన బ్యాడ్మింటన అకాడమీని విస్తరించింది. సోమవారం మొయినాబాద్‌లోని సుజాత స్కూల్‌లో జ్వాల గుత్తా మహిళల క్రికెట్ అకాడమీని ఆమె ప్రారంభించింది. ఈ సందర్భంగా జ్వాల మాట్లాడుతూ దేశంలో క్రికెట్‌కు మంచి ఆదరణ ఉందని, అయితే, మహిళా క్రికెటర్లకు ప్రత్యేకంగా అకాడమీలు చాలా అరుదుగా ఉన్నాయని చెప్పింది. బాలికలు, మహిళా క్రికెటర్లకు ప్రొఫెషనల్ కోచింగ్ అందించాలనే ఉద్దేశంతో ఉమెన్స క్రికెట్ అకాడమీ ప్రారంభించినట్టు తెలిపింది.

అకాడమీలో తక్కువ మందికే అడ్మిషన్ల ఇస్తున్నామని, హాస్టల్ సదుపాయం కూడా ఉందని చెప్పింది. ఈ కార్యక్రమంలో సుజాత స్కూల్ డైరెక్టర్ ఉదయ్ సింగ్, జ్వాల గుత్తా అకాడమీ ఆఫ్ ఎక్స్‌లెన్స డైరెక్టర్ క్రాంతి పాల్గొన్నారు.



జాతీయ టెన్నిస్ విజేత శ్రీధర్

- జీవీకే జాతీయ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో...
- తొమ్మిదిసార్లు ఈ టైటిల్ నెగ్గిన శ్రీనివాస్ రెడ్డిపై విజయం

హైదరాబాద్: జీవీకే జాతీయ టెన్నిస్ చాంపియనషిప్‌లో ప్రముఖ నిర్మాత లగడపాటి శ్రీధర్ విజేతగా నిలిచాడు. సోమవారం జరిగిన పురుషుల 55 ప్లస్ కేటగిరీ ఫైనల్లో శ్రీధర్ 12-10తో డిఫెండింగ్ చాంపియన, తొమ్మిదిసార్లు ఈ టైటిల్ నెగ్గిన శ్రీనివాస్ రెడ్డిపై విజయం సాధించాడు. హైదరాబాద్ ఓపెన టెన్నిస్ సంఘం శ్రీధర్‌ను అభినందించింది.



నవచిత్రం

స్నేహితుడి కోసం..



ప్రభాస్

ప్రభాస్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ యాక్షన్ థ్రిల్లర్ 'సలార్ పార్ట్ 1 సీజ్ ఫైర్'. హెూంబలే ఫిలిమ్స్ బ్యానర్‌పై ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందింది.

ఈ సినిమా ఈనెల 22న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ అవుతుంది. ఈ నేపథ్యంలో సోమవారం మేకర్స్ ఈ చిత్ర రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేశారు.

ఇద్దరు పిల్లల మధ్య స్నేహం.. వారు పెరిగి పెద్దయిన తర్వాత కాన్సార్ ప్రాంతానికి రాజు (పృథ్వీరాజ్ సుకుమారన్) కావాలనుకున్న వాడిపై శత్రువులు దాడి చేస్తే తన స్నేహితుడి కోసం ప్రాణాలు పణంగా పెట్టి పోరాటం చేసే మరో స్నేహితుడు దేవా (ప్రభాస్) కథే సలార్ సీజ్ ఫైర్ అని స్పష్టమవుతుంది. ఇప్పటికే ఆకాశాన్నంటుతున్న అంచనాలు రిలీజ్ ట్రైలర్‌తో మరింత పీక్స్‌కి చేరుకున్నాయి.

ఫస్ట్ ట్రైలర్, టీజర్, సూరీడే సాంగ్ ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్‌ని రాబట్టుకున్నాయి. ఇది కేవలం యాక్షన్ సినిమాయే కాదు..అంతకు మించి ఎమోషనల్ కంటెంట్ ఉంటుందని ఆడియెన్స్‌కి క్లియర్‌గా తెలుస్తోంది. ఈనెల 22న హెూంబలే సంస్థ ఆడియెన్స్‌కు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చేందుకు రెడీగా ఉంది. క్రిస్మస్ సీజన్‌లో ఈ సినిమాను రిలీజ్ చేయడంతో ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. పృథ్వీరాజ్ సుకుమారన్, శ్రుతి హాసన్, జగపతి బాబు ముఖ్య పాత్రల్లో అలరించనున్నారు.

దూరమే తీరమై..



కళ్యాణ్ రామ్, సంయుక్తా మీనన్

నందమూరి కళ్యాణ్ రామ్ నటిస్తున్న కొత్త మూవీ 'డెవిల్'. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శక, నిర్మాతగా ఈ సినిమా రూపొందుతోంది. ఈనెల 29న ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా విడుదలకు సన్నద్ధమవుతోంది. ఇదొక పీరియడ్ డ్రామా. బ్రిటీష్‌వారు ఇండియాను పరిపాలించిన కాలానికి సంబంధించిన కథతో తెరకెక్కిన సినిమా కావటంతో నాటి పరిస్థితులను ఆవిష్కరించేలా భారీగా సినిమాను చిత్రీకరించారు. ఈ సినిమా నుంచి విడుదలైన ట్రైలర్, పాటలు, టీజర్ సూపర్బ్ రెస్పాన్స్‌ని రాబట్టుకున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం మేకర్స్ ఈ మూవీ నుంచి 'దూరమే తీరమై..' అనే లిరికల్ వీడియో సాంగ్‌ను రిలీజ్ చేశారు. సమీర భరద్వాజ్ ఈ పాటను రాసి, పాడటం విశేషం. ఈ చిత్రాన్ని తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు.

అంతకుమించి ట్రైలర్



రవితేజ

రవితేజ నటిస్తున్న నయా యాక్షన్ థ్రిల్లర్ 'ఈగల్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై తెరకెక్కుతోంది. టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. టీజర్‌తో పాటు ఈగల్ ఊర మాస్ అంథమ్ 'ఆడు మచ్చా' పాట చార్ట్ బస్టర్ హిట్ అవ్వడంతో ఈ సినిమాపై అందరిలోనూ భారీ అంచనాలు పెరిగాయి. ఈ అంచనాల నేపథ్యంలో మేకర్స్ తాజాగా ట్రైలర్ అప్డేట్ ఇచ్చారు. ప్రేక్షకులు, అభిమానులు ఎంతగానో ఎదురుచుస్తున్న ఈ చిత్ర ట్రైలర్‌ను ఈనెల 20న విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమాలో రవితేజ మల్టిపుల్ షేడ్స్ ఉన్న పాత్రలో అలరించనున్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటిస్తుండగా, కావ్య థాపర్ మరో కథానాయిక. నవదీప్, మధుబాల ఇతర ముఖ్య తారాగణం.

ది ఫస్ట్ స్ట్రైక్ సందడి మొదలైంది..



వరుణ్ తేజ్

వాస్తవ సంఘటనల ప్రేరణతో రూపొందుతున్న ద్విభాషా చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్'. వరుణ్ తేజ్, మానుషి చిల్లర్ జంటగా నటించిన ఈ చిత్రం నుంచి మేకర్స్ సోమవారం 'ది ఫస్ట్ స్ట్రైక్' పేరుతో టీజర్‌ను విడుదల చేశారు. శక్తి ప్రతాప్ సింగ్ హడా దర్శకత్వం వహించిన ఈ చిత్ర టీజర్ ప్రేక్షకులను విశేషంగా అలరిస్తోంది. 'ది ఫస్ట్ స్ట్రైక్'లో హీరో వరుణ్ తేజ్ కొన్ని పవర్ ఫుల్ డైలాగ్స్‌తో పాటు అద్భుతమైన నటనతో ఆకట్టుకున్నారు. ఈ చిత్రాన్ని సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, రినైసన్స్ పిక్చర్స్ సందీప్ ముద్దా నిర్మించారు. నందకుమార్ అబ్బినేని, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్ (వకీల్ ఖాన్) సహ నిర్మాతలు. ఈ చిత్రం వచ్చే ఏడాది ఫిబ్రవరి 16న విడుదల కానుంది.

నవ్వించే మారుతి నగర్ సుబ్రమణ్యం



రావు రమేష్

రావు రమేష్ టైటిల్ పాత్రలో పీబీఆర్ సినిమాస్, లోకమాత్రే సినిమాటిక్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న సినిమా 'మారుతి నగర్ సుబ్రమణ్యం'. ఇంద్రజ కీలక పాత్రధారి. 'హ్యాపీ వెడ్డింగ్' ఫేమ్ లక్ష్మణ్ కార్య దర్శకుడు. పూర్తి స్థాయి ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమా చిత్రీకరణ పూర్తి అయ్యింది.

దర్శకుడు లక్ష్మణ్ కార్య మాట్లాడుతూ, 'రావు రమేష్‌ని ఇప్పటి వరకు చూసిన దాని కన్నా పదిరెట్లు ఎక్కువ ఎంటర్టైన్ క్యారెక్టర్లో కనిపిస్తారు. ప్రేక్షకులకు ఈ సినిమా మంచి వినోదాన్ని అందిస్తుంది' అని చెప్పారు.

'క్యారెక్టర్స్ సెలక్షన్ విషయంలో నిజాయతీగా ఉండే రావు రమేష్ ఈ సినిమా చేయడానికి ప్రధాన కారణం మా దర్శకుడు లక్ష్మణ్ కార్య రాసిన కథ. కథలో భాగంగా కామెడీ ఉంటుంది. ముఖ్యంగా లక్ష్మణ్ కార్య రాసిన మాటలు అందరినీ నవ్విస్తాయి. ఆ డైలాగులను రావు రమేష్ చెప్పిన తీరు థియేటర్లలో విజిల్స్ వేయిస్తూ నవ్వించడం ఖాయం. సోషల్ మీడియాలో మీమ్స్ రూపంలో కూడా హల్‌చల్ చేస్తాయి. అజీజ్ నగర్, బీహెచ్‌ఈఎల్, కనకమామిడి, వనస్థలిపురం... హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో సినిమా షూటింగ్ చేశాం' అని నిర్మాతలు తెలిపారు. అంకిత్ కొయ్య, రమ్య పసుపులేటి, అజయ్, హర్షవర్ధన్, ప్రవీణ్ ఇతర ప్రధాన తారాగణం. కళ్యాణ్ నాయక్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. 'బేబీ' ఫేమ్ బాల్ రెడ్డి సినిమాటోగ్రఫీ అందించారు.

పిండం.. మరోసారి రుజువు చేసింది



యశ్వంత్, శ్రీరామ్, సాయికిరణ్ దైదా

శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన చిత్రం 'పిండం'. 'ది స్కేరియస్ట్ ఫిల్మ్' అనేది ఉప శీర్షిక. ఈ సినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అయ్యారు. కళాహి మీడియా బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమాటి నిర్మించారు. ఈసినిమా ఈనెల 15వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీగా విడుదలైంది. ప్రేక్షకులు ఈ సినిమాకి బ్రహ్మరథం పడుతున్నారు. రోజురోజుకి షోలు పెంచుకుంటూ విజయవంతంగా ప్రదర్శితమవుతోందీ ఈ చిత్రం. ఈ నేపథ్యంలో చిత్ర బృందం సోమవారం ప్రసాద్ ల్యాబ్స్ లో విజయోత్సవ సభను నిర్వహించింది. కథానాయకుడు శ్రీరామ్ మాట్లాడుతూ, 'నిజాయితీగా సినిమా చేస్తే, దానిని గెలిపిస్తామనే నమ్మకాన్ని ప్రేక్షకులు మరోసారి ఇచ్చారు' అని తెలిపారు.

సినిమా బాగుంటే ప్రేక్షకులు థియేటర్లకు వస్తారని మా చిత్రం మరోసారి రుజువు చేసింది. దర్శకుడు సాయికిరణ్ ఈ కథను అద్భుతంగా తెరకెక్కించారు. దాని ఫలితమే 170 స్క్రీన్‌లతో మొదలైన ఈ సినిమా, 400 లకు పైగా స్క్రీన్‌ల వరకు వెళ్ళింది. ఈ సినిమా విజయవంతమైన సందర్భంగా మా బ్యానర్‌లో రెండో సినిమాని సాయికిరణ్ దైదా దర్శకత్వంలో పొలిటికల్ డ్రామా చేస్తున్నాము' అని నిర్మాత యశ్వంత్ దగ్గుమాటి చెప్పారు.

దర్శకుడు సాయికిరణ్ దైదా మాట్లాడుతూ, 'నేను పిండం కథ మొదలు పెట్టినప్పుడు.. ఈ సినిమా థియేటర్లలో ఇంత భారీగా విడుదలవుతుంది అని ఊహించలేదు. యూఎస్ 120కి పైగా స్క్రీన్‌లు, ఇండియాలో 400కి పైగా స్క్రీన్‌లలో విడుదల కావడం నిజంగా గొప్ప విషయం. దీనికి కారణమైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు' అని తెలిపారు.

అరాచక రాచరికం



అప్సరా రాణి, విజయ్ శంకర్

చిల్ బ్రోస్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ ఈశ్వర్ నిర్మిస్తున్న చిత్రం 'రాచరికం'. విజయ్ శంకర్ హీరోగా, అప్సరా రాణి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి సురేష్ లంకలపల్లి కథ, కథనం అందిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు.

సోమవారం ఈ చిత్ర పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత రాజ్ కందుకూరి క్లాప్ కొట్టగా, నిర్మాత డీఎస్ రావు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. నిర్మాత ఈశ్వర్ స్క్రిప్ట్‌ను అందజేశారు.

ఈ సందర్భంగా దర్శకుడు సురేష్ లంకలపల్లి మాట్లాడుతూ, 'ఈ చిత్ర గ్లింప్స్ మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. గ్లింప్స్‌లో వెంగి ఇచ్చిన మ్యూజిక్ బాగుంది. ప్రతీ పాత్రకు ఇంపార్టెన్స్ ఉంది' అని తెలిపారు. 'దర్శకుడు సురేష్ కథని అద్భుతంగా రాశారు. సినిమా కూడా అద్భుతంగా వస్తుంది అనే నమ్మకం ఉంది. గ్లింప్స్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ మూవీకి పనిచేసిన ప్రతీ ఒక్కరికీ మంచి పేరు వస్తుంది' అని నిర్మాత ఈశ్వర్ చెప్పారు.

హీరో విజయ్ శంకర్ మాట్లాడుతూ, 'టైటిల్ రివీల్ చేసినప్పటి నుంచీ పాజిటివ్ వైబ్స్ వచ్చాయి. మా టైటిల్ చూసి దర్శకుడు బోయపాటి శ్రీను పర్సనల్‌గా మెసెజ్ పెట్టారు. రిలీజ్ అయ్యాక రెండు తెలుగు రాష్ట్రాల్లో అందరూ దీని గురించే మాట్లాడుకుంటారు. ఈ సినిమా తప్పకుండా మంచి విజయం సాధిస్తుంది' అని అన్నారు. 'కథ విన్నప్పుడే ఈ చిత్రం పెద్ద హిట్ అవుతుందని నమ్మాను. ఇలాంటి చిత్రంలో నాకు అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థ్యాంక్స్. రాచరికంతో అరాచకం సృష్టించబోతున్నాం' అని అప్సరా రాణి అన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2014/59462.




తమిళనాడులో భారీ వర్షాలు

వరదలతో అతలాకుతలం

- పలు ప్రాంతాలు జలమయం
- విరిగిన కొండచరియలు
- 4 జిల్లాల్లో స్కూళ్లు, కాలేజీలు బంద్
- రాబోయే ఏడు రోజులూ భారీ వర్షాలు : ఐఎండీ

చెన్నై : తమిళనాడును భారీ వర్షాలు ముంచెస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వరదలు అనేక ప్రాంతాలను అతలాకుతలం చేస్తున్నాయి. పలు చోట్ల కొండచరియాలు విరిగిపడ్డాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం తిరునెల్వేలి, తూత్తుకుడి, కన్యాకుమారి, తెన్‌కాశి అనే నాలుగు జిల్లాల్లోని అన్ని పాఠశాలలు, కళాశాలలు, బ్యాంకులకు సెలవు ప్రకటించింది. సోమవారం ఉదయం కూడా తమిళనాడులోని దక్షిణ ప్రాంతాలలో భారీ వర్షం కురిసింది. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) రాబోయే ఏడు రోజుల పాటు రాష్ట్రానికి 'భారీ వర్షాల హెచ్చరిక'ను జారీ చేసింది.

తూత్తుకుడి జిల్లాలోని తిరుచెందూర్, సత్తంకుళం స్టేషన్లలో గత 24 గంటల్లో 606 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, తిరునెల్వేలిలోని పాలయంకోట్టై స్టేషన్‌లో 260 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. సోమవారం ఉదయం 10 గంటల వరకు మధురై, విరుదునగర్, తేని జిల్లాల్లోని కొన్ని చోట్ల ఐఎండీ రెడ్ అలర్ట్ ప్రకటించింది. తూత్తుకుడి, దిండిగల్, కోయంబత్తూర్, తిరుప్పూర్ జిల్లాల్లోని పలు ప్రదేశాలపై వాతావరణ సంస్థ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.కోవిల్‌పట్టి ప్రాంతంలోని 40 సరస్సులు నిండు కుండలా ఉన్నాయి. కోవిల్‌పట్టి పంచాయతీలోని 40 చెరువులు నిండాయి.

రెండు సరస్సులు దెబ్బతిన్నాయి. మేము ఇతర సరస్సులను కూడా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తూత్తుకుడి జిల్లా జిల్లా అభివృద్ధి అధికారి రాజేష్ తెలిపారు. తిరునెల్వేలి జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా కుర్తాళం, మణిముత్తారు జలపాతాలు పొంగిపొర్లుతున్నాయి. నీలగిరి జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఊటీలో కొండచరియలు విరిగిపడిన సంఘటనలు నమోదయ్యాయి. తూత్తుకుడిలో పలుచోట్ల వరదలు పొంగిపొర్లుతున్నాయి.

దీంతో ఇక్కడ జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. "ముందుజాగ్రత్త చర్యగా, కన్యాకుమారి, తిరునల్వేలి, టుటికోరిన్, తెన్కాసి జిల్లాల్లో 250 రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళాలు (ఎస్డీఆర్ఎఫ్), జాతీయ విపత్తు ప్రతిస్పందన దళాన్ని (ఎన్డీఆర్ఎఫ్) మోహరించారు. రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్‌కు చెందిన మరికొంత మంది సభ్యులు నేడు తెన్‌కాసి జిల్లాకు రానున్నారు. నేను కూడా వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శిస్తాను" అని తమిళనాడు రెవెన్యూ మరియు విపత్తు నిర్వహణ మంత్రి కెకెఎస్ఎస్ఆర్ రామచంద్రన్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మాకు (మంత్రి, ఐఎఎస్ అధికారులు) అక్కడికక్కడే ఉండి ప్రజల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారని ఆయన చెప్పారు. తిరునల్వేలిలో 19, కన్యాకుమారిలో 4, తూత్తుకుడిలో 2, తెన్కాసి జిల్లాలో ఒక శిబిరంతో సహా వర్షాల వల్ల నష్టపోయిన ప్రజలను ఆదుకోవడానికి వివిధ జిల్లాల్లో సహాయ శిబిరాలను ఏర్పాటు చేశారు.

ప్రజావాణి నోడల్ అధికారిగా హరిచందన

- జీఏడీ కార్యదర్శిగా కె నిర్మల



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఐఏఎస్ అధికారుల బదిలీల ప్రక్రియ కొనసాగుతూనే ఉన్నది. సోమవారం మరో ఇద్దరు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఆయూష్ శాఖ డైరెక్టర్‌గా ఉన్న హరిచందన దాసరిని పురపాలక శాఖ డైరెక్టర్‌గా, ప్రజావాణి నోడల్ అధికారిగా బదిలీ చేశారు. పీఈ శాఖ కార్యదర్శిగా ఉన్న కె నిర్మలను సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) కార్యదర్శిగా బదిలీ అయ్యారు.

ఆసిఫాబాద్ జెడ్పీ చైర్ పర్సన్ పదవికి ఎన్నికలు నిర్వహించాలి

- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పదవికి తక్షణమే ఎన్నికలు నిర్వహించి, ఎస్టీ మహిళను ఎన్నుకునేలా చట్టప్రకారం చర్యలు చేపట్టాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం హైదారాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారి సి.పార్థసారథికి ఆయన పిర్యాదు చేశారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018 ప్రకారం ఏజెన్సీ ఏరియాలోని ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ చైర్ మెన్ పదవికి ఎస్టీ (మహిళ) కు రిజర్వ్ చేయబడ్డ స్థానంలో జనరల్ కేటగిరీకి చెందిన ప్రస్తుత జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావును తాత్కాలికంగా చైర్మెన్ గా ఎంపిక చేయటం రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని తెలిపారు.రాజ్యాంగం ప్రకారం ఆదివాసీ, గిరిజన మహిళలకు కేటాయించిన స్థానంలో దక్కిన హక్కులను ఆధిపత్య వర్గాలు తమ చేతుల్లోకి తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు.

ప్రముఖ ఇటాలియన్ తత్వవేత్త ఆంటోనియో నెగ్రీ మృతి



పారిస్ : ప్రముఖ ఇటాలియన్ తత్వవేత్త ఆంటోనియో నెగ్రి (టోనీ, 60) మరణించారు. శనివారం పారిస్‌లోని నివాసంలో మరణించినట్లు ఆయన భార్య మరియు తత్వవేత్త జుడిత్ రెవెల్ సోమవారం ప్రకటించారు. సైద్ధాంతిక రచనలతో పాటు కార్మిక ఉద్యమాలలో చురుగ్గా పాల్గొనేవారు. కార్మికుల కోసం Potere Operaio (వర్కర్స్ పవర్) సంస్థను స్థాపించారు. నెగ్రీ రచించిన పుస్తకం ఎంపైర్ (ఎంపైర్) పలు విమర్శలను ఎదుర్కొంది.

నెగ్రి ఆగష్టు 1, 1933న ఇటలీలోని పాడువాలో జన్మించాడు. అతను పాడువా , పారిస్ విశ్వవిద్యాలయాలలో ప్రొఫెసర్. నెగ్రీ 1956లో ఇటాలియన్ సోషలిస్ట్ పార్టీలో సభ్యుడయ్యాడు. 1969లో 'పొటెరే ఒపెరాయో' అనే రాజకీయ సమూహంలో చేరాడు. స్థాపించబడింది 1973లో స్థాపించిన ఈ సంస్థ అనంతరం రద్దు చేయబడింది. తీవ్రవాద సంస్థ రెడ్ బ్రిగేడ్‌తో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలపై నెగ్రీని అరెస్టయ్యాడు. 1978లో క్రిస్టియన్ డెమోక్రటిక్ పార్టీ నాయకుడు ఆల్డో మోరోను కిడ్నాప్ చేసి హత్య చేయడంతో సహా అనేక ఆరోపణలపై 13 సంవత్సరాలకు పైగా జైలు శిక్ష అనుభవించారు.

భారత్‌లో ఇజ్రాయిల్ రాయబారిగా రూవెన్ అజార్



జెరూలేసం : భారత్‌లో ఇజ్రాయిల్ నూతన రాయబారిగా రూవెన్ అజార్‌ను నియమించారు. ఈ నియామానికి ఇజ్రాయిల్ ప్రభుత్వం ఆదివారం ఆమోదం తెలిపింది. అలాగే శ్రీలంక, భూటాన్‌లకు కూడా రూవెన్ అజార్ ప్రవాస రాయబారిగా వ్యవహరిస్తారని ఇజ్రాయిల్ ప్రభుత్వం తెలిపింది. అజార్ ప్రస్తుతం రొమేనియాలో ఇజ్రాయిల్ రాయబారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. న్యూఢిల్లీలో ఆయన ఎప్పుడు బాధ్యతలు స్వీకరిస్తారో ఇంకా వెల్లడికాలేదు. అజార్ 2014 నుంచి 2018 వరకూ అమెరికాలోని ఇజ్రాయిల్ రాయబార కార్యాలయంలో ఉప రాయబారిగా పనిచేశారు. అజార్ అర్జెంటీనాలో జన్మించారు. 13 ఏళ్ల వయస్సులో కుటుంబంతో కలిసి ఇజ్రాయిల్‌కు వలస వచ్చారు. హిబ్రూ విశ్వ విద్యాలయంలో అంతర్జాతీయ సంబంధాల అంశంలో గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ చేశారు.

ఏ నెట్‌వర్క్‌నైనా కేంద్రం స్వాధీనం చేసుకోవచ్చు

ముసాయిదా బిల్లు



న్యూఢిల్లీ : ప్రజల భద్రతా ప్రయోజనాల కోసం, అత్యవసర పరిస్థితుల్లో ఏ టెలికమ్యూనికేషన్ నెట్‌వర్క్‌నైనా కేంద్రం తాత్కాలికంగా స్వాధీనం చేసుకోవచ్చు. ఈమేరకు కేంద్రం సోమవారం లోక్‌సభలో టెలికమ్యూనికేషన్ బిల్లు 2023 ముసాయిదాను ప్రవేశపెట్టింది. గతవారం పార్లమెంట్ భద్రతా వైఫల్యంపై ప్రతిపక్షాల నిరసనల మధ్య కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ బిల్లుని ప్రవేశపెట్టారు.

విపత్తు నిర్వహణతో పాటు ఏదైనా అత్యవసర ప రిస్థితి తలెత్తినపుడు ప్రజల భద్రత దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేక అధికారి నోటిఫికేషన్ ద్వారా అధీకృత సంస్థ నుండి ఏదైనా టెలీకమ్యూనికేషన్ నెట్‌వర్క్‌ని తాత్కాలికంగా స్వాధీనం చేసుకోవచ్చని ముసాయిదా పేర్కొం టోంది. ప్రజల భద్రత పేరుతో ఇంటర్నెట్‌ను నిలిపివేయవచ్చని తెలిపింది. చట్టవిరుద్ధంగా మెసేజ్‌లను అడ్డుకుంటే మూడేండ్ల వరకు జైలుశిక్ష, రూ. 2 కోట్ల వరకు జరిమానా విధించవచ్చు లేదా ఏకకాలంలో రెండూ విధించే అవకాశం ఉందని వెల్లడించింది. అలాగే టెలికాం వివాదాల పరిష్కారం మరియు అప్పిలేట్ ట్రిబ్యునల్స్ రూపొందించేందుకు అవకాశం కల్పిస్తోంది.

ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ 1885, ఇండియన్ వైర్‌లెస్ టెలిగ్రఫీ యాక్ట్ 1933 మరియు టెలిగ్రాఫ్ వైర్స్ (చట్టవిరుద్ధమైన స్వాధీనం) స్థానంలో గతవారం ఈ ముసాయిదా బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ చట్టాలలో కొన్ని 138 ఏండ్ల నాటివని, కమ్యూనికేషన్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల నేపథ్యంలో కొత్త చట్టం అవసరమని ప్రభుత్వం వాదిస్తోంది.

ఎస్సీ, ఎస్టీ కేసును కొట్టేయాలి

- హైకోర్టులో మాజీ మంత్రి మల్లారెడ్డి పిటిషన్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గిరిజనుల భూముల్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారంటూ తనపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయడం అన్యాయమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిని ప్రజాప్రతినిధులపై కేసులు విచారణ చేసే కోర్టు విచారణ చేయాలని జస్టిస్ కె సురేందర్ చెప్పారు. దీంతో సోమవారం విచారణకు నోచుకోలేదు. ఎమ్మెల్యేలు, ఎంపీలపై కేసు ఉంటే వాటిని జస్టిస్ లక్ష్మణ్ విచారణ చేస్తారు. ఆయన ముందుకు త్వరలోనే విచారణకు రానుంది. కేశవాపురం గ్రామంలో గిరిజనుల భూములు కబ్జా చేశారన్న ఫిర్యాదు మేరకు మేడ్చల్ జిల్లా శామీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో తనపై పోలీసులు పెట్టిన ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలంటూ మల్లారెడ్డి పిటిషన్‌లో పేర్కొన్నారు.

సింగరేణి ఎన్నికలను వాయిదా వేయండి : హైకోర్టులో పిటిషన్ దాఖలు

సింగరేణి కార్మిక సంఘ ఎన్నికలు వాయిదా కోరుతూ దాఖలైన పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలంటూ గుర్తింపు యూనియన్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌కు హైకోర్టు సోమవారం నోటీసులు జారీ చేసింది. కేంద్ర కార్మిక శాఖ ఇప్పటికే ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించింది. ఎన్నికల షెడ్యూల్ కూడా ప్రకటించింది. చీఫ్ జస్టిస్ అలోక్ అరధే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ విచారణను ఈనెల 21కి వాయిదా వేసింది. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల ప్రక్రియను ప్రారంభించి, నవంబర్ 30లోపు ఓటర్ల జాబితా సిద్ధం చేసి, ఈనెల 27న ఎన్నికలు నిర్వహించాలని ఇటీవల హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఎన్నికలు వాయిదా వేయాలని మేనేజ్‌మెంట్ పిటిషన్ వేసింది.

హాస్టళ్లలో వసతులపై సమగ్ర నివేదిక ఇవ్వండి

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ హాస్టళ్లలో ప్రస్తుతం ఉన్న వసతులపై సమగ్ర నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. మూడు వారాల్లోగా వివరాలు ఇవ్వాలని కోరింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ అలోక్ అరధే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ సోమవారం ఆదేశించింది. నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్-2018 ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టళ్లలో వసతులు కల్పించడం లేదనీ, బాత్రూంలు, టాయిలెట్లు వంటి కనీస వసతుల్లేవంటూ హైదరాబాద్‌కు చెందిన కీతినీడి అఖిల్ శ్రీగురుతేజ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. వసతుల ఏర్పాటుపై నివేదిక అందజేయాలని ఆదేశించిన హైకోర్టు విచారణను వాయిదా వేసింది.

న్యాయవాది శ్రీనివాస్‌పై కేసు వివరాలు కోరిన హైకోర్టు

ఇబ్రహీంపట్నం కోర్టు మేజిస్ట్రేట్, ఆ తర్వాత అక్కడి లాయర్లపై అనుచితంగా వ్యాఖ్యలు చేశారనే కేసులో లాయర్ శ్రీనివాస్‌పై విచారణ చేపట్టి స్థాయీ నివేదిక ఇవ్వాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. విచారణను నాలుగు వారాలకు వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ అలోక్ అరధే ఆధ్వర్యంలో డివిజన్ బెంచ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. విచారణను నెల రోజులకు వాయిదా వేసింది. కోర్టు హాల్‌లో, తర్వాత తన పట్ల న్యాయవాది శ్రీనివాస్ అనుచిత ప్రవర్తనపై ఇబ్రహీంపట్నం 16వ అడిషనల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ 2022, డిసెంబర్ 19న పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిని హైకోర్టు సుమోటో పిటిషన్‌గా పరిగణించి విచారించింది. శ్రీనివాస్ మెంబర్‌షిప్ రద్దు చేస్తున్నట్టు బార్ కౌన్సిల్ లాయర్ చెప్పారు. అయితే, పోలీసులు నమోదు చేసిన క్రిమినల్ కేసు పరిస్థితి ఏంటో చెప్పాలని హైకోర్టు ఆదేశించింది. విచారణను వాయిదా వేసింది.

సంప్రదాయవాద రాజ్యాంగాన్ని తిరస్కరించిన చిలీ ఓటర్లు



శాంటియాగో : సంప్రదాయవాదంతో రచించిన రాజ్యాంగాన్ని చిలీ ఓటర్లు తిరస్కరించారు. ఈ మేరకు ఆదివారం నిర్వహించిన ఓటింగ్‌లో ప్రతిపాదిత సంప్రదాయవాద రాజ్యాంగానికి వ్యతిరేకంగా సుమారు 55.8 శాతం మంది ఓటు వేశారు. అనుకూలంగా 44.2 శాతం మంది మాత్రమే ఓటు వేశారు. లెఫ్ట్ లైనింగ్ కన్వెన్షన్ రచించిన కొత్త రాజ్యాంగాన్ని ఏడాది క్రితం తిరస్కరించిన ఓటర్లు తాజాగా సంప్రదాయవాద రాజ్యాంగాన్ని తిరస్కరించారు. లెఫ్ట్ లైనింగ్ కన్వెన్షన్ రచించిన కొత్త రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత ప్రగతిశీల చార్టర్‌ల్లో ఒకటిగా పేర్కొనబడింది. మరోవైపు ఈ ప్రతిపాదిత సంప్రదాయ రాజ్యాంగంపై తొలి నుంచి అనేక అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఈ రాజ్యాంగం స్వేచ్ఛా మార్కెట్‌కు అనుకూలంగా ఉందని, ప్రజా సంక్షేమ కార్యక్రమంలో ప్రభుత్వ జోక్యాన్ని తగ్గిస్తుందని, మహిళా హక్కులను పరిమితం చేసేవిధంగా ఉందని విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా గర్భస్రావం పూర్తిగా చట్టవిరుద్ధం అవుతుందని కొంత మంది హెచ్చరించారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న, సమాజానికి పెద్ద ప్రమాదంగా భావించని ఖైదీలను గృహ నిర్బంధానికి పరిమితం చేయడానికి ఈ రాజ్యాంగం అవకాశం కల్పిస్తుంది. ప్రతిపాదిత రాజ్యాంగాన్ని ప్రజలు తిరస్కరించిన నేపథ్యంలో ఈ అంశాన్ని మళ్లీ లేవనెత్తవద్దని ప్రభుత్వానికి కన్జర్వేటివ్ ఇండిపెండెంట్ డెమోక్రటిక్ యూనియన్ పార్టీ నాయకులు జేవియర్ మకాయా విజ్ఞప్తి చేశారు. చిలీలో 2019 నుంచి కొత్త రాజ్యాంగాన్ని రచించే ప్రక్రియ ప్రారంభమయింది. 2022లో జరిగిన ఓటింగ్‌లో లెఫ్ట్ లైనింగ్ కన్వెన్షన్ రచించిన కొత్త రాజ్యాంగానికి వ్యతిరేకంగా 62 శాతం మంది ఓటు వేశారు.

27 నుంచి నిటి అయోగ్ సమావేశాలు

- బోసిపోయిన రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు లేఖలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఈనెల 27 నుంచి 29 వరకు ఢిల్లీ పూసా ఇనిస్టిట్యూట్‌లో నిటి అయోగ్ ఉన్నత స్థాయి సమావేశాలు జరగనున్నాయి. మూడు రోజుల పాటు అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల (సిఎస్‌ల)తో నిటి అయోగ్ సమావేశాలు నిర్వహించనుంది. ప్రధానంగా రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలు, అమలు తీరుతెన్నులపై ఈ సమావేశాల్లో చర్చించనున్నారు. అన్ని రాష్ట్రాల సీఎస్‌లు తప్పని సరిగా హాజరు కావాలని నిటి అయోగ్ సీఈఓ బివిఆర్ సుబ్రహ్మణ్యం ప్రత్యేకంగా లేఖలు పంపారు. ఈ కాన్ఫరెన్స్‌కు వచ్చే ముందు అన్ని రాష్ట్రాలు నిటి అయోగ్ కోరిన అంశాలపై నివేదికలు పంపాలని కోరింది. కాన్ఫరెన్స్‌కు హాజరయ్యే కనీసం వారం రోజుల ముందుగానైనా ఈ నివేదికలు పంపాలని నిటి అయోగ్ సూచించింది.

జ్ఞానవాపీ మసీదులో సర్వే నివేదిక సమర్పణ

వారణాసి : జ్ఞానవాపీ మసీదు ప్రాంగణంలో నిర్వహించిన శాస్త్రీయ సర్వే నివేదికను సోమవారం వారణాసి జిల్లా కోర్టులో భారత పురావస్తు శాఖ (ఎఎస్ఐ) సమర్పించింది. 1000కు పైగా పేజీలతో ఉన్న ఈ నివేదికను సీల్డ్ కవర్‌లో కోర్టుకు అందజేసింది. హిందూ పిటీషనర్ల తరుపు న్యాయవాది మదన్ మోహన్ యాదవ్ ఈ విషయాన్ని వెల్లడించారు. సీల్డ్ కవర్‌లో నివేదికను ఎఎస్ఐ స్టాండింగ్ కౌన్సెల్ అమిత్ శ్రీవాస్తవ కోర్టు ముందు ఉంచారు' అని తెలిపారు. అలాగే ఎఎస్ఐకు చెందిన నలుగురు సీనియర్ అధికారులు కూడా కోర్టుకు హాజరైనట్లు చెప్పారు. కాగా, ఈ నివేదికను బహిరంగపరచవద్దని మసీదు తరుపు న్యాయవాది కోర్టును కోరారు. అయితే నివేదికను బహిరంగ పర్చాలని కోర్టును హిందూ తరుపు న్యాయవాది కోరారు. ఈ నివేదికపై కోర్టు ఈ నెల 21న విచారణ చేపట్టనుంది.వారణాసిలో కాశీ విశ్వనాథ ఆలయం పక్కన ఉన్న జ్ఞానవాపీ మసీదు ప్రాంగణంపై వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. వారణాసి కోర్టు ఆదేశాలతో ఎఎస్ఐ ఈ శాస్త్రీయ సర్వేను నిర్వహించింది.

కేజ్రీవాల్‌కు ఈడీ తాజా సమన్లు

న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఈడీ సోమవారం మరోసారి సమన్లు జారీ చేసింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో ఈ నెల 21న విచారణకు రావాలని తాజా సమన్లలో కోరింది. ఈ ఏడాది నవంబర్ 2న కేజ్రీవాల్‌కు ఈడీ మొదటిసారి సమన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే విచారణకు కేజ్రీవాల్ హాజరు కాలేదు. సమన్లు అస్పష్టంగా ఉన్నాయని, రాజకీయ ప్రేరణతోనూ, చట్ట వ్యతిరేకంగానూ ఉన్నాయని కేజ్రీవాల్ ఆరోపించారు. కాగా, తాజా సమన్లుకు కూడా కేజ్రీవాల్ స్పందించే అవకాశం కనిపించడం లేదు. 10 రోజుల ధ్యాన కోర్సు కోసం గుర్తు తెలియని ప్రదేశానికి ఈ నెల 19న ముఖ్యమంత్రి కేజ్రీవాల్ బయలుదేరి వెళతారని అధికారులు శనివారమే ప్రకటించారు.

లడఖ్‌లోని కార్గిల్‌లో భూకంపం

న్యూఢిల్లీ : లడఖ్‌లోని కార్గిల్‌లో సోమవారం మధ్యాహ్నం భూకంపం సంభవించింది. భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.5 గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ (ఎన్‌సీఎస్) తెలిపింది. దీంతో ఉత్తర భారత్‌తో పాటు పాకిస్థాన్‌లో కూడా ప్రకంపనలు వచ్చాయి. లడఖ్‌లోని కార్గిల్ కేంద్రంగా భూమికి 10 కిలోమీటర్ల లోతులో ఈ భూకంప కేంద్రం ఉన్నట్లు తెలిపారు. ఉత్తర భారత్‌లోని పలు ప్రాంతాల్లో భూ ప్రకంపనలు వచ్చాయని తెలిపింది. అలాగే పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ సహా ఆ దేశంలోని పలు ప్రాంతాల్లో ప్రకంపనలు కనిపించినట్లు పేర్కొంది. సోమవారం తెల్లవారుజామున పాకిస్థాన్‌లో 4.0 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు వెల్లడించింది.

ఐసీస్ విధ్వంస కుట్ర

- దేశంలో పేలుళ్లకు ఉగ్రసంస్థ వ్యూహం
- భగ్నం చేసిన ఎన్ఐఏ
- దక్షిణాది రాష్ట్రాల్లో దర్యాప్తు సంస్థ దాడులు
- 8 మంది ఉగ్రవాదుల అరెస్ట్
- భారీ ఎత్తున పేలుడు పదార్థాలు స్వాధీనం

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

దేశంలోని వివిధ ప్రాంతాల్లో బాంబుదాడులతో విధ్వంసానికి కుట్రపన్నిన ఐసిస్ ఉగ్రవాదుల వ్యూహాన్ని ఎన్ఐఏ భగ్నం చేసింది. ఈ సందర్భంగా దక్షిణాది రాష్ట్రాల్లో దాడులు జరిపిన ఎన్ఐఏ మొత్తం 8 మంది ఉగ్రవాదులను అరెస్టు చేసింది. వారి నుంచి పేలుడు పదార్థాలతో పాటు వాటిని ప్రయోగించే ఎలక్ట్రానిక్ వస్తువులను పెద్ద మొత్తంలో స్వాధీనం చేసుకున్నది.

ఎన్ఐఏ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఐసిస్ భావజాలానికి లోనైన కొందరు దేశంలోని వివిధ ప్రాంతాల్లో బాంబు పేలుళ్లను జరిపి భారీ ఎత్తున విధ్వంస వ్యూహ రచన చేసినట్టు ఎన్ఐఏకు సమాచారమందింది. దాంతో మహారాష్ట్ర, కర్నాటక, కేరళ రాష్ట్రాల్లోని 19 అనుమానిత ప్రాంతాలపై ఎన్ఐఏ దాడులు నిర్వహించింది. ముఖ్యంగా, పూణే, నాగ్‌పూర్, బళ్లారి, హుబ్లీ, కేరళలోని తిరుచ్చి, త్రివేంద్రం తదితర ప్రాంతాల్లో దాడులు సాగాయి. ఈ దాడుల సందర్భంగా విధ్వంస రచనకు ప్రధాన సూత్రధారి అయిన మినాజ్‌తో సహా మొత్తం 8 మంది ఉగ్రవాదులను ఎన్ఐఏ అధికారులు అరెస్టు చేశారు. అలాగే, దాడుల సందర్భంగా వీరి దగ్గర నుంచి భారీ ఎత్తున పేలుడు పదార్థాలను, ఎలక్ట్రానిక్ వస్తువులను స్వాధీనపర్చుకున్నారు.

త్వరలోనే పేలుళ్లకు కుట్రపన్నిన వీరి వ్యూహాన్ని.. ఈ ఉగ్రవాదులను పట్టుకోవటంతో భగ్నం చేయగలిగామని ఎన్ఐఏ అధికారులు తెలిపారు. కాగా, తెలంగాణ, ఏపీలలోని కొన్ని ప్రాంతాల్లో ఐసిస్ సానుభూతిపరుల కదలికలు సాగుతున్నట్టు తమకు అనుమానాలున్నాయని అధికారులు తెలిపారు. మొత్తమ్మీద దక్షిణాదిలో ఉగ్రవాదుల కార్యకలాపాలపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ఇంటెలిజెన్స్ విభాగాలతో కలిపి గట్టి నిఘా వేసి ఉంచినట్టు ఎన్ఐఏ అధికారులు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వైద్య విద్యార్థులు మృతి

ఎదులాపురం (మహారాష్ట్ర) : రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వైద్య విద్యార్థులు మృతి చెందిన ఘటన సోమవారం తెల్లవారుజామున మహారాష్ట్రలో జరిగింది. మహారాష్ట్రలోని పాండ్రకవాడ వద్ద రోడ్డుపై ఆగి ఉన్న వాహనాన్ని వైద్య విద్యార్థులు వెళుతున్న బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న ఇద్దరు యువకులు మృతి చెందారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. మృతులు ఆదిలాబాద్ రిమ్స్‌లో వైద్య విద్య ఫైనల్ ఇయర్ చదువుతున్న బాలసాయి, డేవిడ్‌లుగా గుర్తించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అటవీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ షాలినికి ఎన్ఈఎస్ఏ సైంటిస్ట్-2023 అవార్డు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ములుగు అటవీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ షాలినికి నెసా (నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అకాడమీ) సైంటిస్ట్ అవార్డు-2023ను అందుకున్నది. సీ ఎన్ ఐ ఆర్ - ఎ న్ బీ ఆర్ ఐ ఆధ్వర్యంలో లక్నోలో జరుగుతున్న జీపీసీసీ కాన్ఫరెన్స్-2023లో ఉత్తరప్రదేశ్ అర్బన్ డైవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ముఖ్య కార్యదర్శి అమ్రిత్ అభిజత్ చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును అందుకున్నారు. ఆ కాన్ఫరెన్స్‌లో ఉత్తమ ప్రజెంటేషన్ విభాగంలో కూడా ఆమె ద్వితీయ బహుమతిని పొందారు. ఆమె ములుగు ఎఫ్‌సీఆర్ఐ(ఫారెస్ట్ కాలేజ్ ఆఫ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్) యాజమాన్యం ఆమెకు అభినందనలు తెలిపింది.